# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

గురువారము, ఫిబ్రవరి 27, 2003

11వ శా. స. X స. వాల్యూం -- II నంబరు -- 3

శక సంవత్సరము - 1924, ఫాల్గుణం - 8

**THURSDAY, THE 27th FEBRUARY, 2003**

**11 L.A. X S. VOL-- II No. - 3**

8 - PHALGUN , 1924 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
500 004.


ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు<br>శ్రీమతి బి. శోభానాగిరెడ్డి<br>శ్రీ కె. జయరాం<br>శ్రీ ఆర్. ప్రకాష్ రెడ్డి<br>శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్<br>డా. కె. హరిబాబు |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి<br>శ్రీ పి.కాశిరాజు<br>శ్రీ కె. హరినారాయణ రావు<br>శ్రీ పి. వెంకటరామారావు<br>శ్రీ ఎం .ఎ.సిద్దిఖి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి<br>శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ<br>శ్రీ జి . నారాయణరెడ్డి<br>కుమారి బి.కె.ఆర్.లక్ష్మి<br>శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

----

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

### ( పదవ సమావేశము )
### గురువారము, ఫిబ్రవరి 27, 2003
### సభ ఉ. గం. 8.30 ని.లకు సమావేశమైనది
### ( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

----------

**27.2.03**

విషయ సూచిక


1. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
2. స్వల్ప వ్యవధి ప్రశ్నలు
3. జీరో అవర్
4. అర్జీల సమర్పణ
5. సంతాప ప్రతిపాదన

మాజీ సభ్యుడు శ్రీ బండారు ప్రసాదరావు మృతి పట్ల

6. ప్రకటన

2000, క్రిమినల్ ప్రక్రియా నియమావళి (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు విషయమై భారత రాష్ట్రపతి నుండి అందిన సందేశము గురించి

7. స్పెషల్ మెన్షన్

8. 2003-2004 సం . వార్షిక ఆదాయ వ్యయ పట్టిక

(సాధారణ చర్చ)

---------

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## వరంగల్ జిల్లా శాయంపేట నియోజకవర్గంలోని రోడ్డు పనులలో అవకతవకలు

ప్రశ్న నెం. 81(6008)

డా. ఎం .వి. మైసూరారెడ్డి (కమలాపురం)- గౌ. పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

(అ) వరంగల్ జిల్లా శాయంపేట నియోజకవర్గం ఆత్మకూరు మండలంలో కోగిలవాయి మీదుగా లాడెల్లా నుండి అరవపల్లి వరకు, దామెర క్రాస్ రోడ్ నుండి దామెర వరకు, పెల్లంపల్లి మీదుగా పోచారం నుండి రాజుపేట వరకు గల రోడ్లను ప్రపంచ బ్యాంక్ నిధులతో అభివృద్ధి పరచిన విషయం వాస్తవమేనా?

(ఆ) ఆ పనులలో అవకతవకలు జరిగాయన్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?

(ఇ) అయితే ఈ విషయంలో బాధ్యులైన వ్యక్తులపై తీసుకున్న చర్య ఏమిటి?

**పంచాయితీరాజ్ , గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి (డా. ఎస్. జనార్ధనరెడ్డి ) :**

(అ) అవునండీ.
(ఆ) రెండు పనుల విషయంలో అవకతవకలు జరిగినట్లుగా కనుగొనడమయింది.
(ఇ) కనుగొన్న లోపాల మేరకు పైకాన్ని నాణ్యత నియంత్రణా కార్యవిధానాల ప్రకారం కాంట్రాక్టర్ల బిల్లుల నుండి ఇప్పటికే తిరిగి రాబట్టడమయింది.

డా. ఎం .వి.మైసూరా రెడ్డి : మేడమ్ స్పీకర్, మంత్రిగారు నా పనిని చాల సులువు చేశారు. ఎందుకంటే, జరిగిన పనుల్లో తప్పులు జరిగాయని, కాబట్టి విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్టుమెంట్‌కు పంపించాం, కంట్రాక్టరు నుండి రికవరీ చేశామని అన్నారు. సంతోషం . కాని ఎంత వసూలు చేశారు? కంట్రాక్టరు మీద వేసిన 10 లక్షల రూపాయాల పెనాల్టీని 5 లక్షల రూ.లకు తగ్గించారు. ఎందుకంటే ఆ కంట్రాక్టరు మాధవరావు పూర్వాశ్రమంలో తెలుగుదేశంలో ఉండి, ఇప్పుడ టి.ఆర్.ఎస్.లో చేరాడంట. అందువల్ల 5 లక్షల రూ.లు తగ్గించిన మాట వాస్తవమేనా? వాస్తవమే అంటున్నారు అధ్యక్షా అయితే సూపర్‌వైజరీ అధికారుల మీద ఏమి చర్య తీసుకొన్నారు ? ప్రస్తుతం ఈ పనులు ఏ దశలో ఉన్నాయి. వరల్డ్ బ్యాంక్ నిధుల సహాయంతో కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్ జిల్లాల్లో 100 కోట్ల రూ.లు విలువైన పనులు జరుగుతున్నాయి. ఈ వరల్డ్ బ్యాంక్ పనులు సకాలంలో పూర్తి కానందు వల్ల ఎక్స్‌టెన్షన్ కోసం ఎన్ని వర్క్స్ ఎదురుచూస్తున్నాయి ? ఎక్స్‌టెన్షన్ కొరకు కంట్రాక్టర్లు అధికారుల దగ్గరకు వచ్చినపుడు మంత్రిగారి పేరు చెప్పి, ఫండ్స్ వసూలు చేస్తున్నట్లుగా వదంతులు వచ్చాయి. అవి మీ దృష్టికి వచ్చాయా? వచ్చినట్లయితే ఏమి చర్యలు తీసుకున్నారు?

డా.ఎన్. జనార్ధన రెడ్డి : అధ్యక్షా, ఇది 1998 కు సంబంధించిన వర్క్. వర్క్ కంప్లీట్ అయింది. అయితే మైసూరారెడ్డిగారు ఇప్పుడు ఏదో కథలు అల్లి బురద చల్లే కార్యక్రమం చేస్తున్నారు. అది మంచిది కాదు. ఈ పనుల్లో డిలే అయినందువల్ల రూ. 4.84 లక్షలు వసూలు చేయడమయింది. అదే విధంగా ఈ రెండు రోడ్ల నాణ్యతకు సంబంధించి, ఒక దాంట్లో రూ. 13,900 లు, రెండో దానికి రూ. 14,600 పెనాల్టీ కూడ వసూలు చేయడం అయింది. 0.9 కి..మీ రోడ్డుకు సంబంధించి అది ప్రయివేట్ ల్యాండ్స్‌లో ఉన్నందున కొంత మంది కోర్టుకు వెళ్లినందున ఆ పని చేపట్టలేదు.

డా. ఎం .వి. మైసూరా రెడ్డి : మేడమ్ స్పీకర్, 1998 వర్క్స్. కాదనడం లేదు. నేను అనేది, ప్రశ్న చూడండి. వరల్డ్ బ్యాంక్ క్రింద తీసుకొన్నారా అని అడిగాను. వరల్డ్ బ్యాంక్ ప్రాజెక్టు క్రింద 100 కోట్ల రూ.లుతో ఆదిలాబాద్, కరీంనగర్ వరంగల్ జిల్లాల్లో పనులు జరుగుతున్నాయి. ఈ పనులను సకాలంలో పూర్తి చేయనందువల్ల ఎక్స్‌టెన్షన్ కావాలని కంట్రాక్టర్లు దరఖాస్తులు ఇవ్వడానికి అధికారుల దగ్గరకు వచ్చినపుడు అధికారులు మీ పేరు చెప్పి డబ్బులు వసూలు చేస్తున్నట్లుగా వదంతులు వచ్చాయని చెప్పాను . అది వాస్తవమేనా? కోర్టులో పెండింగ్‌లో ఉన్నందు వల్ల ఒక పని పెండింగ్‌లో ఉంది. అది నిజమే. కాని నేను అడుగుతున్నాను మొత్తం ప్రాజెక్టు మూడు జిల్లాల్లో జరుగుతున్నది. ఈ మూడు జిల్లాల్లో చేపట్టిన పనులన్నీ పూర్తి అయ్యాయా లేదా? లేకపోతే ఎక్స్‌టెన్షన్ కోసం వచ్చిన అధికారులు డబ్బులు వసూలు చేస్తున్నట్లుగా వదంతులు వదంతులు అని నేను ముందే చెప్పాను అది వాస్తవమేనా?

డా. ఎన్. జనార్ధన రెడ్డి : అధ్యక్ష, వారు చెప్పినట్లుగా వదంతులు వదంతులే. అవి సత్యదూరం . లాడెల్లా నుండి అరవపల్లి వరకు, వయా కోగిలవాయి రోడ్డు నిర్మాణం కొరకు 65 లక్షల రూపాయాలతో అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇవ్వగా, 60 లక్షల

రూ.లతో పూర్తి చేయడమయింది. అలాగే దామెర నుండి పరకాల వయా లాడెల్లా, పోచారం మీదుగా వేసిన రోడ్డుకు 50 లక్షల రూ.ల శాంక్షన్ అయితే, రూ. 49.09 లక్షలతో పూర్తి చేయడమయింది. పేపర్లో ఒక ఐటెమ్ వచ్చింది. ''ప్రపంచ బ్యాంక్ నిధులు అరకోటి స్వాహా, పాత రోడ్లకు కొత్త బిల్లులు '' అని వార్త వ్రాస్తే, దానిని విచారించమని ఎ.సి.బి.కి రిఫెర్ చేయడం జరిగింది. ఏసిబి వారు దానిని తిరిగి విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వారితో ఎంక్వయిరీ చేయించమని చెప్పారు. కాబట్టి వారికి దానిని ఎన్‌ట్రస్ట్ చేయడమయింది. ఇందులో ఎవరు అవకతవకలకు పాల్పడినా , పనుల్లో నాణ్యత లేకపోయినా, బాధ్యులైన వారి మీద ఖచ్చితంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఎవరిని విడిచిపెట్టడం జరగదని కూడ మీ ద్వారా సభ్యులకు మనవి చేస్తున్నాను.

డా. ఎం .వి. మైసూరా రెడ్డి : నాణ్యత సరిగ్గా లేదని మంత్రిగారు చెప్పారు. ఛీఫ్ మినిస్టర్‌కు స్పెషల్ అడ్వయిజర్ అయిన సుబ్బరామిరెడ్డిగారు కూడ ఒక చోట ఎంక్వయిరీ చేసి మీకు రిపోర్టు ఇచ్చారు. నేను అడిగేది, పంచాయితీ సర్పంచ్ కూడ మీకు ఫిర్యాదు చేశారు ఈ రోడ్ల విషయంలో . చేసిన పనుల్లో నాణ్యత లోపించిందని. ఇర్రెగ్యులారిటీస్ జరిగాయని మీరు కూడ ఒప్పుకున్నారు. కాబట్టి సూపర్‌వైజరీ స్టాఫ్ మీద మీరు ఏమి చర్య తీసుకొన్నారని అడిగాను.

డా. ఎన్. జనార్దన రెడ్డి : అధ్యక్షా, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు అప్పజెప్పడమయింది. రిపోర్టు వచ్చిన తరువాత బాధ్యులైన అధికారుల మీద ఖచ్చితంగా చర్యతీసుకోవడం అవుతుంది.

డా. ఎం .వి. మైసూరా రెడ్డి : మీరు కంట్రాక్టర్ల దగ్గర నుండి ఎందుకు డబ్బు వసూలు చేశారు? ఇర్రెగ్యులారిటిస్ జరిగాయని మీరే ఒప్పుకొన్నారు కాబట్టి డైరక్టుగా మీరే అధికారుల మీద చర్య తీసుకోండి. మళ్లీ విజిలెన్స్ డిపార్టుమెంట్‌కు ఎందుకు? అవినీతి అధికారుల వల్లే పనుల్లో నాణ్యత లోపించింది, ఇర్రెగ్యులారిటిస్ జరిగాయి. వారి మీద ఎందుకు చర్య తీసుకోరు?

డా. ఎన్. జనార్దన రెడ్డి : అధ్యక్షా, కంకర ఓవర్ సైజ్ ఉందని ముందుగా ఆరోపణలు వచ్చాయి, అయితే తరువాత అవి పర్మిజబుల్ సైజులోనే ఉన్నాయని రిపోర్టు వచ్చింది. కాని తరువాత పేపర్లో మరొక ఐటెమ్ వచ్చింది. దానిని ఎసిబి కి ఎంట్రస్ట్ చేస్తే, వారు దానిని విజిలెన్స్ ద్వారా చేయించమని చెప్పారు. కాబట్టి విజిలెన్స్ రిపోర్టు వచ్చిన తరువాత ముందు ఇచ్చిన రిపోర్టు తప్పు అని తెలిసినా, ఎవరైనా తప్పు చేసినట్లు తెలిసినా, అట్టి అధికారుల మీద తప్పకుండా చర్యతీసుకోవడం జరుగుతుంది.
ఉ. 8.40

MADAM SPEAKER: Q. No.82(7022) is postponed at the request of the Member.

## రాష్ట్రంలో పారిశ్రామికీకరణ

ప్రశ్న నెం. 83(7095)

శ్రీమతి జి. ఉమ (తెనాలి)– గౌ. భారీ పరిశ్రమల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

(అ)దేశంలో అగ్రస్థానంలో ఉన్న 10 పారిశ్రామిక రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ 5వ స్థానంలో ఉన్న విషయం వాస్తవమేనా?
(ఆ) అయితే, ఇంకనూ అభివృద్ధి పరచడానికి తీసుకున్న చర్యలేమిటి?

**భారీ పరిశ్రమల శాఖ మంత్రి (శ్రీ కె. విద్యాధరరావు ):**

(అ) కేంద్ర ప్రభుత్వ పారిశ్రామిక ఆమోదాల సచివాలయ గణాంకాల ప్రకారం 1991 ఆగస్టు నుండి 2002 అక్టోబరు వరకు గల కాలంలో రూ. 1,29,139 కోట్ల విలువ గల పెట్టుబడి ప్రతిపాదనలతో అందిన పారిశ్రామిక పెట్టుబడుల విషయంలో, అగ్ర స్థానంలో ఉన్న 10 రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 3వ స్థానంలో ఉంది.
(ఆ) మరిన్ని పెట్టుబడులను ఆకర్షించడానికి స్నేహపూరితమైన పెట్టుబడి పరిస్థితులను కల్పించడానికి అన్ని విధాల కృషి చేస్తున్నది. వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది. (అనుబంధము-1)

డా. జి. ఉమ : అధ్యక్షా, దేశంలో ఇండస్ట్రియల్ ఇన్వెస్ట్మెంట్ అన్నది అయిదింతలు తగ్గినప్పటికీ, ఈనాడు ఆంధ్ర రాష్ట్రంలో ఇన్వెస్ట్మెంట్ గ్రోత్ రేట్ 10 శాతం కంటె ఎక్కువుగా ఉన్న మాట వాస్తవమేనా? మరి ఈనాడు ఇన్వెస్ట్మెంట్ క్లైమేట్ ఉన్న మహరాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలతో సమానంగా ఆంధ్ర రాష్ట్రం దేశంలో ఉన్నది అంటే దానికి కారణం మన రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలేమిటి? అలాగే ఈనాడు లెవల్ ఆఫ్ ఇండస్ట్రలైజేషన్కు కొలమానం, గ్రాస్ వాల్యూ ఆఫ్ అవుట్ పుట్ కాబట్టి, మరి ఈనాడు అటు ప్రయివేట్ సెక్టార్లో కాని, ఇటు పబ్లిక్ సెక్టార్లో కాని వస్తున్నటువంటి మార్పుల వల్ల ఎంత మంది కార్మికులకు ఉపాధి కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నాము ? అలాగే మంచి ఇన్వెస్ట్మెంట్ క్లైమేట్ ఉంటే ఈ రోజు హయ్యస్ట్ ప్రొడక్టివిటీ గాని, హయ్యస్ట్ వాల్యు యాడెడ్ పర్ వర్కర్ కావలసిన అవసరం ఉంది. కాబట్టి ఆ దిశగా మన రాష్ట్రంలో ఎటువంటి చర్యలు తీసుకొంటున్నారు ? ముఖ్యంగా సెకండ్ జనరేషన్ స్ట్రక్చరల్ రిఫామ్స్ అవసరం ఎంతో ఉంది. అలాగే ఈనాడు మెకానికల్ సెక్టారుకు ఎంతో ప్రాధాన్యత ఇవ్వాలి. అలాగే లేబర్ రిఫామ్స్ కూడ తీసుకొని రావలసిన అవసరం ఉంది. కాబట్టి ప్రభుత్వ పరంగా తీసుకొనేటటువంటి చర్యలేమిటి? ఎక్స్పోర్ట్ ఓరియంటెడ్ ఇండస్ట్రీస్ స్థాపనకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి కృషి ఏమిటి? అలాగే ఈనాడు విశాఖపట్టణం, కాకినాడ దగ్గర ప్రారంభించబోతున్నటువంటి ఎకనామిక్ జోన్ అండ్ ఫ్రీ ట్రేడ్ జోన్ పనుల వల్ల రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి జరిగే మేలు ఏమిటో తెలియచేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు డా . ఉమ గారు మొత్తం మన ఇండస్ట్రీయల్ ప్రాజెక్ట్సు గురించి, ఇండస్ట్రీయల్ డిపార్టుమెంట్ చేస్తున్న కార్యక్రమం గురించి, రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి గురించి వారు అడగటం జరిగింది. చాల సంతోషం . ఎందుకంటే ప్రతి ఒక్కరికి అనుమానం ఉంది. గవర్నర్ ప్రసంగంలో టి.ఆర్.ఎస్. సభ్యులు చంద్రశేఖర్రావుగారు, ఇంకా కొంత మంది సభ్యులు అడిగారు .......

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలక్పేట): మి డిమాండ్లో చెప్పండి.

శ్రీ కె. విద్యాధరరావు : వారు అడిగిన దానికి జవాబు చెప్పకపోతే ఎట్లా ? ప్రశ్న అడుగుతారు, సమాధానం చెపుతుంటే వినే ఓపిక లేకపోతే ఎట్లా ?

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : అధ్యక్షా, ఇండస్ట్రీస్ డిపార్టుమెంట్కు సంబంధించి చాల తక్కువ ప్రశ్నలు వస్తాయి. అందుకుని మ్యాచ్ ఫిక్సింగ్లాగా క్వశ్చన్ ఫిక్సింగ్ చేసుకొని, మొత్తం డిపార్టుమెంట్కు సంబంధించిన విషయాలన్నీ చెప్పడానికి వీలుగా మంత్రిగారే క్వశ్చన్ వేయించుకున్నట్లుగా కనపడుతున్నది. అందుకే వారు డిటేల్డ్ ఆన్సర్ చెప్పడానికి రెడీగా ఉన్నారు. డిమాండ్స్లో చెప్పమనండి.

శ్రీ కె. విద్యాధరరావు : అధ్యక్షా, దురదృష్టం ఏమిటంటే, ఆంధ్ర రాష్ట్రం వ్యవసాయక రాష్ట్రం అయినప్పటికీ పారిశ్రామిక రాష్ట్రంగా గుర్తింపు పొందలేదు. అందుకనే ఈనాడు పత్రికలు గాని, లేకపోతే గౌరవ సభ్యులు కాని ఎన్నికోట్ల రూపాయాల

పెట్టుబడి వచ్చింది  అని చర్చించే పరిస్థితి వచ్చింది.  అంటే గత పది సంవత్సరాల్లో గుర్తింపు లేని పరిస్థితి నుండి ఈనాడు రాష్ట్రాన్ని పారిశ్రామిక రాష్ట్రంగా గుర్తింపును తీసుకొని రావడం జరిగింది.   అంటే రాష్ట్రంలో పరిస్థితుల్లో మార్పులు  రావడం వల్ల మన రాష్ట్రం కూడ పారిశ్రామిక రాష్ట్రంగా గుర్తింపు పొందాలంటే పారిశ్రామికాభివృద్ధి అవసరం అని ప్రతి ఒక్కరు గుర్తించి, ఈనాడు వివరణ అడగటం జరుగుతున్నది.   ఈనాడు మీరు చూసినట్లయితే, సెకండ్ స్టేజ్ రిఫామ్స్  కింద 1991 లో ఎకనామిక్ లిబరలైజేషన్ అయ్యాక కూడ  ఈ రోజున ఆశించిన ఫలితాలు భారతదేశంలో రాలేదు. దానికి కారణం,  అనేక మౌలిక సదుపాయాలు కల్పించి, మానవ వనరులను అభివృద్ధి చేసేందుకు తగిన చర్యలు తీసుకోకపోవడం వల్ల, పరిస్థితులు అనుకూలించకపోవడం వల్ల ఈనాడు పెట్టుబడులు మన దేశానికి రాకుండా, ఇతర దేశాలకు తరలిన పరిస్థితిని మనం చూశాం .    కాని మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారి నేతృత్వంలో   పారిశ్రామిక రంగాన్ని ప్రోత్సహించే కార్యక్రమం చేపట్టాక పారిశ్రామిక వేత్తలను ఆకర్షించడం జరుగుతున్నది.   ఈ రోజు  ఆర్థిక వనరులు అభివృద్ధి చెందాలంటే,  పారిశ్రామిక రాష్ట్రంగా తీర్చిదిద్దినపుడే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపడగలదని, ఆ రోజే సంక్షేమ కార్యక్రమాలను సమతూకంగా చేపట్టగలమనే ఉద్దేశ్యంతో  ఈ రోజున కొన్ని నిర్ణయాలు తీసుకోవడం జరిగింది.  సెకండ్ ఫేజ్ రిఫామ్స్‌ను రాష్ట్రంలో అమలు చేయడం జరిగింది.

ముఖ్యంగా పరిశ్రమల స్థాపనకు మౌలిక సదుపాయాల కల్పన ఎంతైనా అవసరం ఉంది.  మౌలిక సదుపాయాలతోపాటు, మానవవనరుల అవసరం కూడ ఎంతైనా ఉంది. మానవ వనరులతోబాటు   ఈనాడు  అనుకూలమైన పెట్టుబడులు ఆకర్షించే విధంగా ఈ రోజున ఉన్న పోటీతత్త్వం రాష్ట్రంలో  నెలకొని ఉంది. లైసెన్స్‌రాజ్‌తోపాటు, ఈనాడు కాంపిటిటివ్ మూడ్ కూడ వచ్చింది.  ఎక్కడైతే అనుకూల వాతావరణం ఉంటుందో అక్కడ పరిశ్రమలు నెలకొల్పుకునే పరిస్థితి వచ్చింది. ఈనాడు అవి ప్రభుత్వాలను డిక్టేట్ చేసే పరిస్థితిలో లేవు.  ఈనాడు పారిశ్రామిక వేత్తలను విశ్వాసంలోకి తీసుకొని, వారితో సంప్రదింపులు జరిపి, ప్రోగ్రెసివ్ ఇండస్ట్రీయల్ పాలసీని ఏర్పాటు చేసుకోవలసిన అవసరం ఉంది. దానితోపాటు,   రాష్ట్రంలో జరుగుతున్నటువంటి అభివృద్ధి గురించి, మార్పుల గురించి బయట ప్రపంచానికి తెలియచేయడం కోసం మార్కెటింగ్ ఎంతో అవసరం .  ఈనాడు ఆ ఒక్క దానిని మనం గుర్తించాలి.   ఈనాడు పారిశ్రామికంగా సక్సెస్ రేటు పొందాలంటే,  రా-మెటీరియల్ తోబాటు, ప్రొడక్టివిటీతోపాటు, మార్కెటింగ్  అనేది కూడ చాల అవసరం .  అందుకే ఈనాడు అడ్వర్టైజ్‌మెంట్ కోసం కోట్లాది రూపాయాలు పెడుతున్నారు. ........

(శ్రీ కన్నా లక్ష్మీనారాయణచే అంతరాయం )

మీకు ఓపిక  లేకపోతే ఎట్లా ?  గౌరవ సభ్యురాలు అడిగారు రాష్ట్ర ప్రభుత్వం ఏ కార్యక్రమాలు చేస్తున్నది అని.  ఈనాడు మౌలిక సదుపాయాల  కోసం .....

శ్రీ  కన్నా లక్ష్మీ నారాయణ (పెదకూరపాడు): క్వశ్చన్ వరకు ఆన్సర్ చెప్పండి.

శ్రీ కె. విద్యాధరరావు : అధ్యక్షా, మా ప్రతిపక్షసభ్యులతో వచ్చిన  ఇబ్బంది ఏమిటంటే, వారికి తోచింది మాట్లాడటం తప్ప, సమాధానం చెప్పితే వినే ఓపిక ఉండదు.    రికార్డులోకి ఏమి పోతున్నదో తెలియదు.    వారు అడిగిన అనుబంధ ప్రశ్నలు చూసినట్లయితే,    దానికి సంబంధించి మాట్లాడుతున్నానే తప్ప, ప్రశ్నకు సంబంధం లేనిది ఏది మాట్లాడటంలేదు . అలా వేరే ఉంటేచెప్పండి. I am prepared to   withdraw and I am prepared to apologise.

అధ్యక్షా,  మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం ఈ రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకొంటున్నది.   ఈనాడు ప్రపంచలో జరుగుతున్న విషయాలను, అభివృద్ధిని తెలుసుకోవాలంటే, అందుకు తగిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మనకు ఉండాలంటే,

కనెక్టివిటీ ఉండాలి. బయటి దేశాల నుండి మేధా సంపత్తి మన దేశానికి రావాలన్నా ఈ రోజు కమ్యూనికేషన్ సిస్టమ్ ఎంతో అవసరం . దాని కోసమే ఈనాడు ఏయిర్ కనెక్టివిటీ, టెలికమ్యూనికేషన్స్, ఆప్టిక్ ఫైబర్ లైన్ వంటి ఆధునిక కమ్యూనికేషన్స్ సిస్టమ్స్‌ను మనం డెవలప్ చేసుకొని, ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో శ్రమించి, దానిని ఇంప్రూవ్ చేయడం జరిగింది. అదే విధంగా ఈనాడు రాష్ట్రంలో రహదార్లను, ఓడరేవులను అభివృద్ధి చేయడం జరిగింది. స్పెషలైజ్డ్ పార్క్స్, ఇండస్ట్రియల్ పార్క్స్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. పారిశ్రామికవేత్తలకు ఇబ్బందులు కలుగకుండా ఉండటం కోసం , క్లియరెన్స్ విషయంలో ఇబ్బందులు లేకుండా ఉండటం కోసం మౌలిక సదుపాయాల కల్పనతోపాటు, స్పెషలైజ్డ్ పార్క్స్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే మానవ వనరుల విషయంలో కూడ మనం చూస్తున్నాం . గతంలో మన రాష్ట్రంలో యాన్సిలరీ యూనిట్స్ లేకపోవడం మూలంగా మదర్ యూనిట్స్ రాలేదు. కాబట్టి ఈనాడు మనం మానవ వనరులను అభివృద్ధి చేసుకొన్నట్లయితే, భారీఎత్తున రాష్ట్రానికి పరిశ్రమలను ఆకర్షించవచ్చుననే ఉద్దేశ్యంతో మానవ వనరులను అభివృద్ధి చేయడం జరిగింది. అదే విధంగా ఈనాడు ఇండస్ట్రియల్ పాలసీ గురించి ఇప్పుడే వారు అడిగారు మీరు ఏమి చర్యలు తీసుకొన్నారని. గతంలో సెంటర్ ఫర్ డాక్యుమెంటేషన్ అండ్ క్లియరెన్స్ సెంటర్ అని విండో సిస్టమ్ ఉండేది. కాని దురదృష్టం ఏమిటంటే, ఈ సింగిల్ విండో ద్వారా బయట ప్రపంచంలోకి చూస్తే, ఎన్నో ఇతర కిటికీలు కనపడేవి. గతంలో ప్రతి దానికి ఒక ఆఫీసు నుండి మరొక ఆఫీసుకు ఎక్కే గుమ్మం, దిగే గుమ్మంగా పరిస్థితులుండేవి. ఆ పరిస్థితి లేకుండా ఉండటం కోసం ఈ శాసనసభలోనే మనమంతా సింగిల్ విండో లెజిస్లేషన్ పాస్ చేసుకొన్నాం . అది గత ఆగస్టు నుండి అమల్లోకి వచ్చింది. సింగిల్ విండో ద్వారా ఏ పారిశ్రామిక వేత్త అయినా పరిశ్రమ ఏర్పాటు చేసుకోవాలంటే If it is above one crore rupees...కోటి రూపాయాల వరకు కూడ జిల్లా స్థాయిలోనే రిజిస్టర్ చేస్తారు ఈ సింగిల్ విండో సిస్టమ్ ద్వారా.

ఉ. .8.50

ఒకసారి రిజిస్ట్రేషన్ అయ్యాక టైమ్ బౌండ్ పెట్టుకుని క్లియరెన్స్ ఇవ్వడం జరుగుతుంది. If the Committee does not clear.. టైమ్ బౌండ్ ప్రకారం రిజిస్టర్ చేయకపోతే, మనం డీమ్డ్ అప్రూవల్ క్లాజ్ పెట్టి డీమ్డ్ అప్రూవల్ ఇవ్వడం జరుగుతున్నది. The concerned Departments have been given the facility to seek clarifications only once. దానితోపాటు ఎస్కార్ట్ ఆఫీసర్స్‌ను కూడ ఏర్పాటు చేయడం జరిగింది. These Escort officers admit them till the unit goes into commercial production. ఆ రకంగా ఈ సింగిల్ విండో సిస్టమ్‌ను తీసుకొని వచ్చి , ప్రొసీజర్స్‌ను సింప్లిఫికేషన్ చేయడం అయింది. గతంలో చూశాం లైసెన్స్ రాజ్‌తోపాటు, ఇన్‌స్పెక్షన్ రాజ్‌తోపాటు, వేధింపులు కూడ ఉండేవి . ప్రతి స్థాయిలోనూ అధికారులు పరిశ్రమలు దగ్గరకు వెళ్లి వేధించి కలెక్షన్ చేసే సిద్ధాంతం కొనసాగుతున్నది అనే ఆరోపణలు కూడ ఉన్నాయి. వీటికి అవకాశం ఇవ్వకుండా ఉండటం కోసం సెల్ఫ్ సర్టిఫికేషన్ ......

(శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి నుండి అంతరాయం )

వాస్తవాలు చెప్పుకోవడానికి మాకేమిటి భయం ? ఇంద్రసేనారెడ్డిగారు ఒకటి గుర్తుపెట్టుకోవాలి . This Government is prepared to take criticism in a constructive way and set right the things. We have found our loopholes and rectified them. ఈనాడు సెల్ఫ్ సర్టిఫికేషన్ అని చెప్పి సెల్ఫ్ డిక్లరేషన్ ద్వారా బాధ్యత అంతా పారిశ్రామిక వేత్తలకే అప్పజెప్పి ఈనాడు రాష్ట్ర చట్టం ప్రకారం కాని, భారతదేశ రాజ్యాంగం ప్రకారం కట్టుబడి ఉంటామని చెప్పి సెల్ఫ్ సర్టిఫికేషన్ ఇచ్చి,తద్వారా వేధింపులకు అవకాశం లేకుండా కలుగచేశాం . అదే విధంగా మేజర్ ఇండస్ట్రీస్ విషయానికి వస్తే, సంవత్సరానికి ఒకసారి మాత్రమే ఒక టైమ్ షెడ్యూల్ పెట్టుకుని లేబర్ డిపార్టుమెంట్, ఫ్యాక్టరీస్ అండ్ బాయిలర్స్ డిపార్టుమెంట్ వారు అందరూ కలిసి ఒకేసారి ఇన్‌స్పెక్షన్ చేయాలని ఆదేశాలు జారీచేయడమయింది. అదే విధంగా మేయిన్‌టేయిన్ చేసే బుక్స్‌ను కంప్రెస్

చేసి, సింప్లిఫై చేయడం జరిగింది. అదే విధంగా లేబర్ యాక్ట్‌లో మార్పులు తీసుకొని వచ్చి, కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించడం జరిగింది. దానితోపాటు ఈనాడు.........

SRI K.R.SURESH REDDY(Balakonda): You have tabled it already. It is not necessary to repeat.

SRI K.VIDYADHAR RAO: She has asked for it. It is my duty to answer. It is not that I should answer Mr.Suresh Reddy alone. I have to answer all the members. అదే విధంగా మార్కెటింగ్ కోసం అనేక పర్యాయాలు చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రిగారు విదేశాలకు వెళ్లి ఏమి తీసుకొని వచ్చారు, ఎన్ని పరిశ్రమలు వచ్చాయో చెప్పమని అడిగారు. రాష్ట్రంలో మీరు రోడ్ షోస్, భాగస్వామ్య సదస్సులు పెట్టారు ఏమి తీసుకొని వచ్చారని కూడ అడిగారు.......

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : ఎవరు అడిగారండీ ఈ హౌజ్‌లో ముఖ్యమంత్రి ఏమి తెచ్చారని ?

శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి : అన్నీ మంత్రిగారే ఊహించుకొంటున్నారు, వారే సమాధానం చెప్పుకొంటున్నారు.

శ్రీ కె. విద్యాధరరావు : అధ్యక్షా, వారు అడిగిన దానికి సమాధానం వస్తే, ఎక్కడ వాళ్లు చిన్నబుచ్చుకోవలసి వస్తుందో అనే భయంతో ఈ రోజున వారు కంగారు పడుతున్నారు. అందుకే వాస్తవాలు వినడానికి వాళ్లు సిద్ధంగా లేరు. అధ్యక్షా, రోడ్ షోల ద్వారా ఈ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని ఇతర దేశాల పారిశ్రామిక వేత్తలకు తెలియచేసి, తద్వారా ఈ రాష్ట్రంలో పరిశ్రమలను తీసుకొని వచ్చేందుకే ఈనాడు రోడ్ షోలు కాని, పార్టనర్‌షిప్ సమ్మిట్‌లు కాని నిర్వహించడం జరుగుతున్నది. అటువంటి ప్రయత్నాల వల్లనే ఈనాడు మల్టీ నేషనల్ కంపెనీలు నేరుగా హైదరాబాద్‌లో పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు ముందుకు వస్తున్నాయి... I have got a list. I am prepared to circulate it to all the Hon'ble Members. It is on the number of industries that have come to our State.

మేడమ్ స్పీకర్ : మినిస్టర్‌గారూ, ఇంకా కొంత మంది సప్లిమెంటరీలు అడుగుతారు. అప్పుడు చెప్పండి. ....

SRI K.VIDYADHAR RAO: Secretariat for Industrial approvals-- రిజిస్టర్ అయిన దాంట్లో percentage of industries which have been grounded, which have been under implementation చూసినట్లయితే, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా యొక్క ఇండస్ట్రీస్ డిపార్టుమెంట్ ఇచ్చిన గణాంకాల ప్రకారం 'We are in the top ten.' అని చెపుతున్నాను. ఉత్తరప్రదేశ్ ఫస్ట్ స్టేట్ అయితే మనది సెకండ్ స్టేట్ అని చెప్పి కూడ మీకు మనవి చేస్తున్నాను......

(శ్రీ ఆనం వివేకానందరెడ్డి నుండి అంతరాయం )

వివేకానందరెడ్డిగారు అడిగే దానికి కూడ చెపుతాను. దయచేసి కూర్చోండి. అంచేత ఈ రకంగా ప్రభుత్వం అనేక చర్యలు తీసుకొంటున్నది. దక్షిణ భారతదేశంలో భాగస్వామ్య సదస్సులు ఇంతవరకు నాలుగు పర్యాయాలు జరిగితే, అందులో రెండు పర్యాయాలు హైదరాబాద్ నగరంలోనే జరిగాయి. మూడవ పర్యాయం కూడ వచ్చే సంవత్సరం మన రాష్ట్రంలో పెట్టాలని కూడ భారతదేశ పారిశ్రామిక సమాఖ్యే నిర్ణయం తీసుకోవడం జరిగింది. అంటే ఇక్కడ పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయనే ఉద్దేశ్యంతో, అనేక ఇతర రాష్ట్రాలు ప్రయత్నం చేసినప్పటికీ, హైదరాబాద్ నగరంలోనే ఈ పారిశ్రామిక భాగస్వామ్య సదస్సు నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. అటువంటి అనుకూల పరిస్థితులను ఇక్కడ నెలకొల్పడం వల్లనే ఇవన్నీ

జరుగుతున్నాయి. రేపు అయిదవ తేదీన జర్మన్ ప్రెసిడెంట్ వస్తున్నాడు. ఎందుకు? ట్రేడ్ ఫేయిర్ నిర్వహించేందుకు . అదే విధంగా ఢిల్లీలో ఉన్న దాని కంటే అత్యాధునిక సౌకర్యాలతో మనం హైదరాబాద్‌లో హై టెక్ సిటీ ఏర్పాటు చేసుకోవడం వల్ల ఇక్కడి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని చెప్పి పెద్ద ఎత్తున మన రాష్ట్రానికి పరిశ్రమలు వస్తున్నాయి. ఆ విధంగా రాష్ట్రంలో పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధిపరిచేందుకు, ప్రోత్సహించేందుకు అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని మీకు తెలియచేసుకొంటున్నాను.

శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి : గౌరవ మినిస్టర్‌గారు చాల డిటేల్డ్‌గా రిప్లయ్ ఇచ్చారు. రేపు ఎవరైనా ఇన్‌వెస్టర్ వచ్చి ఈ రాష్ట్రంలో మీరు ఏమి చేస్తున్నారు అని అడిగితే, మీ సమాధానాలు విని సంతోషపడతారేమో కాని, ఇన్‌వెస్ట్‌మెంట్ మాత్రం రాదు. The question itself is contradictory. గౌరవ సభ్యురాలు అడిగిన మొదటి ప్రశ్న చూసినట్లయితే, Whether it is a fact that Andhra Pradesh is ranked 5th in the top ten industrialised States in the Country?

మేడమ్ స్పీకర్ : మీరు క్వశ్చన్ అడగండి...

శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి : వారుచెప్పిన సమాధానంలో ఫ్యాక్ట్స్ రాలేదు మేడమ్. 'Whether it is a fact that Andhra Pradesh is ranked 5th in the top ten industrialised States in the Country' అని వారు అడిగితే, వారు చెప్పింది ఏమిటంటే, రిసీవ్డ్ ప్రపోజల్ గురించి చెప్పారు. ....

మేడమ్ స్పీకర్ : మీరు ప్రశ్న అడగండి. డా. ఉమగారు ఏమి అడిగారు, దానికి మంత్రిగారు ఏమి చెప్పారు అని తిరిగి మీరు చెప్పడం ఎందుకు ? ఉమగారు అడిగిన దానికి మంత్రిగారు జవాబు చెపుతారు..... రాజ్యలక్ష్మిగారు మీరు అడగండి...

SRI K.R.SURESH REDDY: What is the question that has been tabled Madam? He is misleading the House. మేడమ్ టేబుల్ మీద పెట్టిన క్వశ్చన్‌ను ఒకసారి చూడండి మేడమ్. దానికి జవాబు చెప్పలేదు. అధ్యక్షా, మంత్రిగారు రూ. 1,29,139 కోట్ల రూ.ల విలువైన ప్రపోజల్స్‌ను గత 10 సంవత్సరాల నుండి రిసీవ్ చేసుకొన్నామన్నారు. ఈ రిసీవ్డ్ ప్రపోజల్స్ వల్ల వారి రేటింగ్ ప్రకారం దేశంలో మన రాష్ట్రం మూడవ స్థానంలో ఉందని చెప్పారు. ఈ రిసీవ్డ్ ప్రపోజల్స్‌లో గ్రౌండ్ అయినవి ఎన్ని ? ఇందులో ఎఫ్.డి.ఐ.. కాంపొనెంట్ ఎంత ? రెండవది, 10 సంవత్సరాల క్రిందట ఈ రాష్ట్రం ఏ పొజిషన్‌లో ఉంది ? ఈ పొజిషన్స్‌ను అంటే టాప్ వన్, టూ, త్రీ అని మీరు క్లాసిఫై చేసేటప్పుడు ఇన్‌వెస్ట్‌మెంట్స్‌ను దృష్టిలో పెట్టుకుని చేస్తారా, లేకుంటే ఇన్‌వెస్ట్‌మెంట్స్ ప్లస్ మూతపడిన ఇండస్ట్రీస్‌ను కూడ కలిపి కంపేర్ చేస్తారా? ఒకవేళ ఆ విధంగా కంపేర్ చేస్తే, ఈ రాష్ట్రంలో గత 5 సంవత్సరాల నుండి మూత పడిన ఇండస్ట్రీస్ ఎన్ని ?

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి (వెంకటగిరి): అధ్యక్షా, మంత్రిగారి సుదీర్ఘ సమాధానం విన్న తరువాత కూడ నాకు ఇంకా కొన్ని సమస్యలు సమస్యలుగానే మిగిలిపోయాయి. బి.ఎఫ్.ఐ.ఆర్. రిపోర్టు ప్రకారం 1 లక్షా 40 వేల పరిశ్రమలు మూతపడినట్లు తెలిసింది . అందులో యధార్థం ఎంత? రాష్ట్రంలో పారిశ్రామికంగా మనం ఏ పరిస్థితుల్లో ఉన్నాం ? పారిశ్రామికాభివృద్ధికి కావలసిన మౌలిక సదుపాయాల కల్పన గురించి మంత్రిగారు చెప్పారు. కాని విద్యుచ్ఛక్తి, వగైరా ముడి వనరుల సదుపాయాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా కృషి చేస్తున్నది? రాష్ట్రంలో ఏదైన కొత్తగా పరిశ్రమలు నెలకొల్పితే వాణిజ్య పన్నుల విషయంలో ఏదైన రాయితీలు ఇస్తున్నారా?

ఉ.9.00

అలాగే ఇప్పటికే సంస్థ ఉంటే పరిశ్రమ విస్తరణకు కూడా రాయితీలు ఇస్తున్నారా? అనంతపురం జిల్లా తాడిపత్రిలో పెన్నా సిమెంట్ కర్మాగారానికి ఏ ప్రాతిపదిక మీద వాణిజ్య పన్నుల రాయితీలు కల్పించారు? ప్రస్తుతం ఆ రాయితీలు కొనసాగుతున్నాయా? దీని మీద మంత్రుల మధ్య అభిప్రాయభేదాలు వచ్చిన మాట వాస్తవమా?

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి (నర్సపూర్):- అధ్యక్షా, రామెటీరియల్ ఇతర ప్రాంతాల నుంచి తక్కువ ధరకు దిగుమతి చేయడం వల్ల ఇక్కడ ఉన్న ఫ్యాక్టరీలలో డిమాండు తగ్గిపోతూ, పెరిగిపోతున్న కాంపిటీషనుకు తట్టుకోలేక చాలా ఫ్యాక్టరీలు సిక్ కావడమో లేక లాకవుట్ కావడమో జరుగుతున్న విషయం మీ దృష్టికి వచ్చిందా? దీని వల్ల ఎన్ని ఫ్యాక్టరీల మూతపడ్డాయి? వాటిని తిరిగి ప్రారంభించడానికి ఏం చర్యలు తీసుకుంటున్నారు? దీని వల్ల వేలాది మంది ఉపాధి కోల్పోతున్నారు. ఆ ఫ్యాక్టరీలను వీలైనంత త్వరలో ప్రారంభించడానికి ఎటువంటి చర్యలు చేపడుతున్నారో మంత్రి గారు వివరించాలని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రెకల్):- అధ్యక్షా, 2001 సంవత్సరం వరకూ 10 సంవత్సరాలలో 156 పరిశ్రమలు రావడానికి మనకు వాగ్దానాలు అయ్యాయి. వీటిలో 81 పరిశ్రమలు ఉపసంహరించుకున్న మాట వాస్తవమా? అట్లాగే మలేషియా ప్రాటోగన్ కార్ల కంపెనీ వారు, జపాన్ టయోటా కంపెనీ వారు వచ్చినట్టే వచ్చి వెళ్లిపోయిన మాట వాస్తవమా? రూ.1, 30, 445 వేల కోట్లు వస్తాయని చెప్పి, రూ.3,700 కోట్లు మాత్రమే పెట్టుబడులు వచ్చిన మాట వాస్తవమా?

శ్రీ ఆనం వివేకానందరెడ్డి (నెల్లూరు):- నమస్కారం అమ్మా. సంస్కరణల పేరుతో ప్రజలను భయపెట్టే పరిస్థితి ఏర్పడుతోంది. సంస్కరణలు అంటే ఆహ్వానించే పరిస్థితి కల్పించాల్సిన అవసరం ఉంది. సంస్కరణలు అనగానే ఎక్కడ మూసివేస్తారో, ఎక్కడ ప్రైవేటీకరిస్తారో అనే భయం, బెంగ ప్రజలలో ఏర్పడింది. మీ ద్వారా మంత్రి గారిని కోరేది, ఫస్టు ఫేజ్‌లో మీరు క్లోజ్ చేసిన పరిశ్రమలు ఎన్ని? అలాగే కోఆపరేటివ్‌లో 11సి కింద కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్సు గాని, షుగర్ మిల్సు గాని ఎన్నింటిని మూత వేయడానికి ఇచ్చారు? ఎన్నింటిని ప్రైవేటీకరించడానికి చేశారు? దీని వల్ల దాదాపు 7 సంవత్సరాల నుంచి ఎన్ని లక్షల మంది ఉద్యోగాలు కోల్పోయారో ఒకసారి ఆలోచించవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను. ఆ సంఖ్య కూడా కావాలి. ఎంతమంది నిరుద్యోగులై రోడ్డున పడ్డారో ఆ సంఖ్య కూడా మంత్రి గారు సవివరంగా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి (మడకశిర):- మేడమ్ స్పీకర్. పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన మంత్రులు ముగ్గురు దేవాదాయ శాఖామంత్రి, పవర్ మినిస్టరు, ఇండస్ట్రీస్ మినిస్టరు చాలా ఎక్కువ మాట్లాడుతున్నారమ్మా.

మీకు సజెస్టు చేద్దామంటే మీరు అనుమతించడం లేదు. ఆ ముగ్గురూ ఎక్కువ మాట్లాడుతున్నారు. హిందూపురంను హోసూరుగా చేస్తామని రెండు మూడు సందర్భాలలో చెప్పారు. హిందూపూరులో నీళ్లు లేకుండా అన్ని పరిశ్రమలూ మూతపడిన మాట వాస్తవమా? ఇదే హౌసులో పరిశ్రమల శాఖా మంత్రి పిఎబిఆర్ నుంచి ఎంత డబ్బు ఖర్చు అయినా సరే నీళ్లు తెస్తామని ప్రామిస్ చేశారు. మరి దాని పరిస్థితి ఏమిటి? రివైవ్ చేస్తారా? హోసూరుగా వద్దు దీనిని హిందూపూరుగానే ఉంచి, పరిశ్రమలను పునరుద్ధరిస్తారా?

శ్రీమతి పి. వరలక్ష్మి (విశాఖపట్నం):- అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టడానికి భారతీయ సంతతికి చెన ఇతర దేశాలలో ఉన్నవారు, ప్రవాస భారతీయులు ఉత్సాహపడుతున్నారు. కాని రాష్ట్రంలో ఉన్న కొన్ని నిబంధనల వల్ల, అధికారుల యాటిట్యూడ్ వల్ల వారు నిరుత్సాహ పడుతున్నారు. ఈ నిబంధనలను సరళీకృతం చేయడానికి ప్రయత్నాలు చేస్తారా? అంతేకాకుండా విశాఖపట్నంను ఇండస్ట్రియల్ హబ్‌గా చేయడానికి మంచి స్కోప్ ఉందని మంత్రి గారు గతంలో చెప్పారు. అక్కడ ఏవైనా అగ్రోప్రాసెసింగ్ యూనిట్సు గాని, ఫాం ఇండస్ట్రీస్ గాని, బయో ఇండస్ట్రీస్ గాని వచ్చే అవకాశం ఉందా?

శ్రీ కె. విద్యాధరరావు :- అధ్యక్షా, నేను సమావేశం ప్రారంభమైనపుడే సభ్యులు సురేష్‌రెడ్డి గారి దృష్టికి నిన్న జరిగిన సంఘటనని తెచ్చాను. మీరు మేము చెప్పేది వినండి, మేము చెప్పేది మీరు వినినట్లయితే మిస్‌కోట్ చేసుకుని, దానిని వక్రీకరించే అవకాశం రాదని చెప్పాను. నా దురదృష్టం వల్ల మళ్ళీ ఈరోజు వారి ప్రశ్నకు సమాధానం రాలేదని ఆరోపణ చేశారు. My answer is very explicitly clear. నేను స్పష్టంగా చెప్పాను. (ఎ) ప్రశ్నలో 3వ స్థానంలో ఉందని చెప్పాను. రూ. 1,29,139 కోట్లు సెక్రటేరియట్ ఫర్ ఇండస్ట్రియల్ అప్రూవల్స్‌లో లో రిజిష్టరు అయిందని చెప్పాను. 'That is the statistics given by the Department of Industries, Government of India.' అని చెప్పాను. ప్రొడక్షను విషయంలో కూడా చూస్తే, ఎస్ఐఎ ప్రకారం టాప్ 5 ఇండస్ట్రియల్ స్టేట్స్‌లో మనం ఒకరం. యుపి అయితే తక్కువ ఎమౌంటు రిజిష్టరు అయిందని, 'but they are ahead of us. I am not mincing words' అని స్పష్టంగా చెప్పాను. లిస్ట్ ఆఫ్ ఇండస్ట్రీస్ కావాలంటే కూడా సర్క్యులేట్ చేస్తానని చెప్పాను. డీటెయిల్డ్ ఆన్సర్ ఇస్తే ఎందుకంటారు. వివరాలివ్వకపోతే ఎందుకివ్వ లేదంటారు. Now they asked me.. ఎన్ని ప్రొడక్షనులోకి వచ్చాయని అడిగారు. అధ్యక్షా, 1991 తర్వాత ప్రైవెటైజేషను అయినాక ఇప్పటి వరకూ బ్రేకప్ కావాలంటే ఇస్తాను. 1991 నుంచి 94 వరకూ, 1995 నుంచి 2002 వరకూ ఇస్తాను. But to save the time of the House, the total number of industries that have gone into production are 1894. Large and medium industries with Rs.20579 crores have gone into production. Another 452 industries with Rs.40102 crores are under execution in the final stage. Where land has been acquired and financial transaction has been tied up, Rs.17579 crores worth of industries are in the initial stages. This is as per the latest S.I.A. report. This is what I hope I have answered the question. గత 10 సంవత్సరాల నుంచి ఈవేళ పొజిషను ఏమిటని అడిగేరు. 22వ స్థానం నుంచి 3వ స్థానంలోకి వచ్చామని చాలాసార్లు చెప్పడం జరిగింది. 3 వ స్థానంలో ఉన్నామని స్పష్టంగా చెప్పాను. 10 సంవత్సరాల క్రితం చెబితే ఎందుకంటారు.

రాజ్యలక్ష్మి గారు బిఐఎఫ్ఆర్ గురించి వివరాలు అడిగేరు. లక్ష పైన ఉన్నాయన్నారు. ఎన్ని ఉన్నాయో ఆ వివరాలు ప్రస్తుతం నా వద్ద లేవు గాని, బిఐఎఫ్ఆర్‌లో ఇండస్ట్రీస్ ఉన్న మాట వాస్తవం. 28 శాతం స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ మూతపడిన మాట కూడా వాస్తవం. ఈ మూత పడిన ఇండస్ట్రీస్ విషయం ఇతర రాష్ట్రాలతో పోల్చుకుంటే we are better than other States in the five industrially top States. కాని మన రాష్ట్రంలో ఈ మూత పడ్డ ఇండస్ట్రీస్‌ను రివైవ్ చేయడం కోసం వివిధ కేంద్రాలలో పరిశ్రమల అభివృద్ధి కోసం మేధావులతో సంప్రదించి, we have brought in an enactment. G.O.No.359 was issued. Revival of Sick Industries Board was set up.

ఉ 9 . 10

with the result, the quality of power to the industries has improved by leaps and bounds. కొన్ని ప్రపోజల్స్ వచ్చాయి . కొన్ని రివైవ్ చేయడం జరిగింది . ఆ వివరాలు కావాలంటే ఇస్తాను . ఇన్సెంటివ్స్ గురించి, పవర్ గురించి శ్రీమతి రాజ్యలక్ష్మిగారు అడిగారు . ఇండస్ట్రియల్ పవర్ హెచ్‌పి లైన్స్ 11 కెవి, 33 కెవి నేరుగా సబ్‌స్టేషన్ల ద్వారా ఇండస్ట్రీలను పారిశ్రామిక వాడలుగా గుర్తించిన వాటికి ప్రభుత్వఖర్చుతో ఇవ్వడం జరుగుతుంది . ప్రయివేటు ప్రాంతాలలో పరిశ్రమలు పెట్టుకుంటే చెరిసగం ప్రభుత్వం, యాజమాన్యాలు భరించుకుంటూ, కొంత లిమిట్ వరకు వాటికి ఇవ్వడం జరుగుతున్నది . వారికి నాన్ స్టాప్ సప్లయి చేస్తున్నామని మనవిచేస్తున్నాను . అని చెప్పి తమరిద్వారా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను . ఇన్సెంటివ్స్ గురించి అడిగారు . స్పష్టంగా టార్గెట్ 2000 స్కీము పైప్‌లైన్ కాన్సెప్ట్‌లో 2002 మార్చి 31 వరకు అయింది గానీ స్టేట్ ఇండస్ట్రియల్ ప్రమోషన్ బోర్డుతో చర్చించి వారికి ఎక్స్‌టెండ్ చేయడం జరుగుతుంది అని తమరిద్వారా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను . పెన్నా కన్జంప్షన్ గురించిన విషయం అడిగారు . There is a State Level Committee on that. ఈ ఆరోపణలు పబ్లిక్‌లో వచ్చినపుడు అన్ని పత్రికల వారిని పిలిపించి సంబంధిత ఫైల్ మొత్తం ప్రెస్ ముందు పెట్టి సంబంధిత మంత్రిగారికి ఫైల్ రాలేదని చెప్పిన మీదట పెన్నా ఎక్స్‌ప్యాన్షన్‌కు అప్లికేషన్ వస్తే ఆ ఇన్వెస్ట్‌మెంట్ మీద జివో ఇష్యూ చేశాము .

దాని కండిషన్స్ ప్రకారం ఒరిజినల్ ఇన్వెస్ట్‌మెంట్ రాష్ట్రప్రభుత్వానికి వచ్చి ఆదాయం ప్రొటెక్ట్ చేస్తూ, ఎడిషనల్‌గా వచ్చేదాని మీద ట్యాక్స్ ఇన్సెంటివ్ ఇవ్వాలని స్పష్టంగా ఉంది . దీనివలన లాభం లేదు . దయచేసి దీనిని న్యూ యూనిట్‌గా పరిగణించి కమిట్ అయినదాని ప్రకారం ఇవ్వాలని అర్జీ పెడితే ... I just reported to the Industries Department and reported to the press also. జివో నెం . 108 క్రింద ఇచ్చారు . స్టేట్ లెవెల్ కమిటీలో 13 మంది అధికారులు ఉంటారు . Commissioner of Commercial Taxes is also a Member of that Committee. సబ్ కమిటీ ఫ్యాక్టరీ విజిట్ చేసి సెపరేట్ లైన్ అని వారు డెసిషన్ ఇచ్చిన తరువాత రెవిన్యూ డిపార్ట్‌మెంట్ కు హెడ్ ఆఫ్‌ది డిపార్ట్‌మెంట్‌కు ఉన్న విభేదాల వలన ఇది చెల్లదు అని ఇస్తే దానిపై ప్రైవేటు మేనేజ్‌మెంట్ కోర్టుకు వెళ్లారు . ఈ విషయం స్పష్టంగా చెప్పాను . This issue has been discussed in the Revenue Department . We have no intention of separating some of the industries going out of the way. క్లారిటీ ప్రకారం మనదగ్గర స్పష్టమయిన రూల్స్ ప్రకారం పాటించామనీ ఉద్దేశ్యంతో చెప్పడం జరిగింది . మంత్రుల మధ్య విభేదాలు వచ్చాయని గౌరవసభ్యులు మరొక పత్రికలో వచ్చిన వార్తలు తీసుకుని చేస్తున్నారు . ప్రజాస్వామ్యంలో పత్రికలలో వార్తలు పట్టుకుని చర్చించితే సభాసమయం ఎంత వృధా అవుతుందో గమనించాలని కోరుతున్నాను . ఈ రోజు రాసినవారి సమక్షంలో ఫైల్ పెడితే మంత్రుల మధ్య ఫీలింగ్స్ ఉన్నాయని అన్నారు . మంత్రుల మధ్య భిన్నాభిప్రాయం ఎప్పుడూ రాదు . The Council of Ministers have a collective responsibility. We are answerable to the House. So, the question of differences in between the Ministers does not arise.

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి : మంత్రిగారు జవాబు ఇస్తూ డిపార్ట్‌మెంటులో అధికారుల మధ్య తేడాలుండడం వలన సమస్య వచ్చింది అన్నారు . మంత్రుల మధ్య లేదని అంటున్నారు . చాలా సంతోషం . డిపార్ట్‌మెంట్‌లో ఉన్నప్పుడు దానిని బయటకు రాకుండా సరిచేయరాల్సిన మోరల్ రెస్పాన్సిబిలిటీ మంత్రులుగా మీకు ఉందా లేదా అని అడుగుతున్నాను . డిపార్ట్‌మెంట్స్ మధ్యలో గొడవ ఉందని పేపర్లో వచ్చింది, దానిని బట్టే మాకు తెలుస్తుంది , అడుగుతాము . డిపార్ట్‌మెంట్స్ మధ్య ఎందుకు వచ్చిందో చెప్పండి .

శ్రీ కె విద్యాధర రావు : మంత్రుల బాధ్యత ఉంది, దానిని సమన్వయం చేసి, సర్దుబాటు చేసుకోవలసిన అవసరం ఉంది . It is a common thing. ఇద్దరు మనుషులు ఉంటే భిన్నాభిప్రాయం వస్తుంది . అది చర్చించే విషయం కాదు . అక్కడ తేడాలు రాబట్టే పేపర్లో వచ్చింది . కోర్టుకు వెళ్లడం జరిగింది . It is the responsibility of the Government and the Government would resolve it. సునీతా రెడ్డి గారు రా మెటీరియల్ గురించి అడిగారు . అది కేంద్రప్రభుత్వానికి సంబంధించిన విషయం . ఈ రామెటీరియల్, ఎంట్రీ ట్యాక్స్ వంటి విషయాలను ముఖ్యమంత్రిగారు స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ప్రమోషన్ బోర్డుతో , వివిధ అసోసియేషన్లతో చర్చించడం జరిగింది . దీనివలన లోకల్ ఇండస్ట్రీస్ దెబ్బతినకుండా, ఇటువంటి విషయాలను రేషనలైజ్ చేయడం జరిగింది . నర్సింహయ్య గారు టయోటా గురించి చెప్పారు . నేను వచ్చిన తరువాత ఆ సంగతి జరగలేదు . నేను ఇప్పుడు ఎనౌన్స్ చేస్తే సముచితంగా ఉండదని భావిస్తున్నాను . ఆటోమొబైల్ కంపెనీలు, టు వీలర్ మేజర్ కంపెనీలు రాష్ట్రానికి రావడానికి ఉత్సాహపడుతున్నారు . వారు వచ్చే పరిస్థితులు గమనిస్తున్నారని, వారు నిర్ణయం వెలిబుచ్చిన తరువాత సభకు తెలియజేస్తాను . ప్రైవేటైజేషన్ గురించి వివేకానంద రెడ్డిగారు అడిగారు . The Department is under the control of Finance Minister. ఫైనాన్స్ మినిస్టరుగారి ఆధీనంలో ఉంది కాబట్టి, he has to answer that question. రఘువీరా రెడ్డిగారు హిందూపూర్ గురించి అడిగారు . This Government is for that. మడకసిర ద్వారా హిందూపూర్‌కు డ్రింకింగ్ వాటర్ సరఫరా చేయవలసి ఉంది కాబట్టి దానితో పాటు బెంగుళూరు ప్రధానకేంద్రంగా అక్కడ వున్న పరిశ్రమలకు వాటర్ ఇచ్చే విషయంలో కూడా బోర్డు నిర్ణయం తీసుకోవలసి ఉంది . లేబర్, ప్రొడక్షన్ యాటిట్యూడ్ బాగుంది కాబట్టి అనేకమంది పారిశ్రామికవేత్తలు మమ్ములను కలుస్తున్నారు దీనిపై సీరియస్‌గా చర్చ జరుగుతున్నది . గౌరవ ముఖ్యమంత్రిగారు దీనిగురించి ఆలోచన చేస్తున్నారు .

శ్రీ ఎన్ రఘువీరా రెడ్డి : పిఏబిఆర్ నుండి డబ్బు ఇస్తాము . నీరు ఇవ్వమని వారు అంటున్నారు .

శ్రీ కె విద్యాధర రావు : రఘువీరా రెడ్డిగారు నేను చెప్పేది ఓపికగా వింటే .... I hope you will ask better questions. Irrigation Department says that there is no water in PABR.... అని స్పష్టంగా చెప్పారు . దివాకర రెడ్డిగారికి తెలుసు . అవకాశం వస్తే ప్రైవేటైజేషన్‌లో ప్రాజెక్టుకు ఇన్వెస్ట్ చేయడానికి సిద్ధంగా ఉన్నారు . Here, the question is....పిఏబిఆర్‌లో వాటర్ ఉందని అంటున్నారు . దానిని సప్లిమెంట్ చేయడానికి ముఖ్యమంత్రిగారు అన్ని రాజకీయ పార్టీల పెద్దలతో సంప్రదించి ఈ ప్రాజెక్టు ఇంప్లిమెంట్ చేయడానికి సిద్ధంగా ఉన్నారు . నర్సింహయ్యగారు 156 ఇండస్ట్రీస్ అన్నారు . దానికి వివరాలు ఇస్తే చెబుతాను . I do not want to hide anything from this House.

ఉ.9.20

## మునేరు ఉపనదిలో చట్టవిరుద్ధంగా ఇసుక తవ్వకాలు

ప్రశ్న నెం.84( 5906-జి )

సర్వశ్రీ సామినేని ఉదయభాను(జగ్గయ్యపేట), మండలి బుద్ధప్రసాద్ (అవనిగడ్డ)- గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

(అ) కృష్ణా జిల్లా వత్సవాయి మండలంలోని కన్నెవీడు గ్రామ సరిహద్దుల క్రింద మున్నేరు ఉపనదిలో ఇసుకను త్రవ్వడం వలన, భూగర్భ జలాలు ఇంకిపోయాయా, ఫలితంగా బోరుబావులు ఎండిపోయి, సాగునీటి పథకాలు, త్రాగునీటి పథకాలు నిరుపయోగం అయిన విషయం వాస్తవమేనా ?

(ఆ) భూగర్భ జల శాఖ ఇసుక త్రవ్వకాలకు అభ్యంతర పరచిన విషయం వాస్తమేనా?

(ఇ) అక్రమ ఇసుక త్రవ్వకాలను అరికట్టడానికి చర్యలు తీసుకోవడమవుతుందా ?

**డా. ఎస్.జనార్ధన రెడ్డి :**

(అ) భూగర్భ జలాలు ఇంకిపోయినట్లు లేదా బోరు బావులు ఎండిపోయినట్లు నివేదించబడలేదు.

(ఆ) భూగర్భ జలశాఖ, నీటిమట్టాలను కాపాడేందుకు ప్రస్తుతం వున్న ఫిల్టర్ పాయింట్లకు దగ్గరలో వున్న ఇసుక త్రవ్వకాలను అక్కడ నుండి 500 మీటర్ల దూరంగా ఈశాన్యం నుండి నైరుతి దిశకు మార్చవలసిందని సూచించింది.

(ఇ) అవునండి.

అక్రమ త్రవ్వకాలను, రవాణాను అరికట్టేందుకు ఈ క్రింది చర్యలు తీసుకోవడమైంది.

1. విజయవాడ డివిజనల్ పంచాయతీ అధికారి, కృష్ణా జిల్లా వత్సవాయి మండలం మండల రెవిన్యూ అధికారి, మండల పరిషత్తు అభివృద్ధి అధికారితో ఒక బృందాన్ని ఏర్పాటు చేయడమైంది.
2. ఇసుక రీచ్ హద్దులను సర్వే చేయడానికి సర్వేయర్లను డెప్యూట్ చేయడమైంది.
3. పథకాల నుండి అతి దగ్గర ఫిల్టర్ పాయింట్ల నుండి 500 మీటర్ల దూరంలో కన్నెవీడు ఇసుక రీచ్ సరిహద్దు వద్ద శాశ్వత గుర్తులను ఏర్పాటు చేయడమైంది.

4. నిషిద్ధ ప్రాంతం నుండి ఇసుకను త్రవ్వి, లారీలలోనికి నింపుకుంటున్న ఆరు లారీలను 6-11-2002 న బుక్ చేయడం జరిగింది. ఒక్కొక్క లారీకి రు.5000/- జరిమానా విధించడమైంది. తదనంతరం, 6-1-2003న 2 లారీలను పట్టుకుని జరిమానా విధించడమైంది. క్రిమినల్ కేసును దాఖలు చేయడమైంది.

5. తదుపరి ఉత్తరువులు జారీ అయ్యేంతవరకు ఇసుక త్రవ్వకాలను నిలిపివేయవలసిందిగా కౌలుదార్లను ఆదేశించడమైంది. నిరంతరం నిఘాను కొనసాగించడం జరుగుతున్నది.

శ్రీ ఎస్.ఉదయభాను : అధ్యక్షా, ఆంధ్ర ప్రదేశ్‌లో భూమి, నీరు చెట్టు అనే చట్టాన్ని 2002లో రాష్ట్ర ప్రభుత్వం తెచ్చింది. అయితే దురదృష్టవశాత్తు చట్టాన్ని చేసిన ప్రభుత్వమే దానిని అమలు చేయడంలో ఘోరంగా విఫలమైంది. కృష్ణా జిల్లా వత్సవాయి మండలంలో మున్నేరు పరివాహక ప్రాంతం 50 కిలోమీటర్ల పరిధిలో వుంది. అక్కడ మండలాలన్నిటిని కరువు మండలాలుగా ప్రభుత్వం ప్రకటించింది.

మంత్రిగారి సమాధానంలో స్పష్టంగా చెప్పకుండా దాటవేసారు. కన్నెవీడు ఇసుక క్వారీ విషయంలో పూర్తిగా ఇల్లీగల్ మైనింగ్ జరుగుతున్న విషయాన్ని డి.డి.ఆర్.సి. మీటింగ్‌లోనూ, జిల్లా పరిషత్ మీటింగ్‌లోనూ ప్రస్తావించడం జరిగింది. సుమారు 200 ఫిల్టర్ పాయింట్స్ వున్నాయి, రైతాంగం బోర్లు ఎండిపోతున్నాయి కాబట్టి ఇల్లీగల్ మైనింగ్‌ను ఆపమని కోరుతున్నాము. కాంట్రాక్టర్లు, వారికి ఏ పంచాయతీ పరిధిలో మైనింగ్ లీజు వుందో, ఆ పంచాయతీ పరిధిలో మాత్రమే త్రవ్వుకోవాలి. కాని వారు తమకున్న లీజింగ్ మైన్‌తో చుట్టు ప్రక్కల 10 గ్రామాలలో తమకు పర్మిట్ వున్నట్లు చెప్పుకుంటూ సుమారు రు.3 కోట్ల మేరకు ప్రభుత్వాదాయానికి గండి కొట్టారు.

ఈ మధ్య ఆ ప్రశ్న వేసిన తరువాత లీజుని రద్దు చేసినట్లుగా తెలిసింది. మున్నేరు పరివాహక ప్రాంతం గురించి మంత్రిగారు సరియైన నిర్ణయం తీసుకోవాలి. అదే విధంగా కృష్ణా జిల్లాలోనే ప్రసిద్ధి గాంచిన ఒక దేవాలయం మున్నేరు పరివాహక ప్రాంతంలో వుండగా, ఆ దేవాలయం ప్రక్కనే ఇసుక క్వారీయింగ్ చేస్తూ, 4 సంవత్సరాల క్రితం కాంట్రాక్టర్ లీజుకు తీసుకుని, ఇంకా తనకు 6 నెలల టైమ్ వుందని చెప్పి, ఉపనదులలో ఇసుక క్వారీయింగ్ చేయకూడదని చట్టంలో వున్నప్పటికీ, ఆయన ఇంకా క్వారీయింగ్ చేస్తున్నాడు.

గ్రామ పంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్, శాండ్ కమిటీ కూడా లీజుకు ఇవ్వకూడదు. అతనికి రావలసిన 6 నెలల లీజు పాటను వడ్డీతోసహా ఇవ్వడానికి కమిటీ ఒక నిర్ణయం తీసుకుంది. ఆ నిర్ణయాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందా లేదా అనేది మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. బుద్ధ ప్రసాద్ : అధ్యక్షా, తమరి ద్వారా మంత్రిగారిని ఒకటి అడగదలచుకున్నాను. ఉపనదులలో ఇసుక త్రవ్వకాన్ని నిషేధించారా లేదా ? దానికి సంబంధించిన వివరాలను చెప్పాలని కోరుతున్నాను. మున్నేరు పరివాహక ప్రాంతంలోని కన్నెవీడు ఇసుక క్వారీ గురించి డి.డి.ఆర్.సి.లో పెద్దఎత్తున మిత్రుడు ఉదయభాను చెప్పినట్లుగా, అసెంబ్లీలో ప్రశ్న వేసిన తరువాతనే వారు చర్య తీసుకున్నారు. ఇప్పటి వరకూ చర్య తీసుకోకపోవడం వల్ల కోట్లాది రూపాయల అక్రమార్జన జరిగింది.

ఇసుక క్వారీలు ఇసుకను పరిమితిని మించి లారీలలో రవాణా చేస్తున్న కారణంగా అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. నాకు తెలిసిన ప్రభుత్వ నిబంధనల ప్రకారం 10 టన్నుల బరువు వరకు రవాణాకు అనుమతినివ్వాలి కాని 15 నుంచి 20 టన్నుల లోడ్ వేయడం వల్ల గత నెల 9వ తారీఖు నుంచి ఈనెల 15వ తారీఖు వరకూ కంకిచర్ల మండలంలో లారీ ప్రమాదాలలో 6 మంది మరణించారు. పరిమితిని మించి రవాణా చేస్తూ వుండడం వల్ల జాతీయ రహదారి మీద కూడా అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రభుత్వం ఎటువంటి చర్యా తీసుకోకపోవడం వల్ల అనేక మంది ప్రాణాలను కోల్పోవడం జరుగుతోంది.

శ్రీ డి.వి.బాలవర్ధన రావు (గన్నవరం): అధ్యక్షా, కన్నెవీడు మున్నేరు పరివాహక ప్రాంతంలో వున్న మున్నేరు ఉపనది మీద ఇసుక క్వారీ ఆక్షన్‌ను సబ్ కలెక్టర్ కార్యాలయంలో చట్టబద్ధంగా వేసిన మాట వాస్తవమనా ? దానికి రేపు మార్చి 8వ తారీఖు వరకూ అనుమతి వున్న మాట వాస్తవమేనా ? అక్కడ భూగర్భ జలాలు కాని, రక్షిత మంచి నీటి పథకాలు కాని లేని మాట వాస్తవమేనా అనేది కూడా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి : అధ్యక్షా, హౌజ్ కన్‌స్ట్రక్షన్‌కు ఇసుక చాలా అవసరం. ఇసుక ఎక్కడ నుంచీ త్రవ్వవద్దనడం వల్ల ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. హైదరాబాదు సిటీలో కన్‌స్ట్రక్షన్ చాలా కాస్ట్లీ అయిపోయింది. రు.2000 వుండే లారీడు ఇసుక రు.7000, 8000 అయిపోయింది. కృష్ణా నది నుంచి ఇసుక తీసుకు రావడానికి అవకాశం వుందని చెబుతున్నారు. ఈ రాష్ట్రంలో ఎక్కడ ఇసుక వుందనేది మీరు డిక్లేర్ చేయండి. అక్కడ నుంచి అప్పుడు తీసుకురావచ్చు. మీరు డిక్లేర్ చేయకుండా తెచ్చే వారిని ఇబ్బంది పెట్టడం వల్ల హైదరాబాదులో కన్‌స్ట్రక్షన్ యాక్టివిటీస్‌కు చాలా ఇబ్బందికరంగా వుంది.

అందువల్ల అధికారులు లాభపడుతున్నారు. ప్రభుత్వం స్పెసిఫిక్ ఏరియాలను డిక్లేర్ చేసి కన్‌స్ట్రక్షన్ యాక్టివిటీస్‌కు ఇబ్బంది లేకుండా చేస్తారా అనేది ఒకటి. రెండో విషయం, కృష్ణా బ్యారేజ్ క్రింద నుంచి ఇసుక తీసుకువస్తే నష్టం లేదని అంటున్నారు. అక్కడ నుంచి హైదరాబాదు సిటీకి ఇసుకను తీసుకురావడానికి అనుమతినిస్తారా ? అందుకు గాను పేపర్ అడ్వర్‌టైజ్‌మెంట్ ఇచ్చి టెండర్లను పిలిచే ఆలోచన వుందా ?

శ్రీ ఎన్. వరద రాజుల రెడ్డి (ప్రొద్దుటూరు): అధ్యక్షా, రాష్ట్రంలో అన్ని చోట్ల కూడా మంచినీరు వున్నటువంటి ఏరియాలలో ఇసుక క్వారీయింగ్‌ను బ్యాన్ చేయడం జరిగిందా ? ఇసుక కూడా మనకు చాలా అవసరం కాబట్టి మంచి నీటి ప్రాంతాలలో బ్యాన్ చేసి దూర ప్రాంతాలలో ఇసుక క్వారీస్ ఏర్పాటు చేసే అవకాశం వుందా? కొన్ని చోట్ల బ్యాన్ చేసినప్పటికీ అక్రమంగా క్వారీయింగ్, ట్రాన్స్‌పోర్ట్ చేస్తున్నారు. పోలీసులు కాంట్రాక్టర్ల నుంచి రు.1000 చొప్పున తీసుకుంటున్నారు. అందువల్ల విజిలెన్స్ బాగా పెట్టాలి. దొంగతనంగా నిషేధిత ప్రాంతాలకు ఇసుకను తరలిస్తున్నారు. ఏదో బ్యాన్ చేసామంటే సరిపోదు. ఆ ప్రాంతాలలో ఇసుకను త్రవ్వకుండా సరియైన శ్రద్ధ తీసుకోవాలని ప్రభుత్వానికి మీ ద్వారా సూచిస్తున్నాను.

శ్రీ డి.నరేంద్ర కుమార్ (పొన్నూర్): అధ్యక్షా, కృష్ణా జిల్లా ముత్యాల గ్రామం, నల్గొండ జిల్లా వదినేపల్లి గ్రామం నుంచి గుంటూరు జిల్లాలోని మాదిపాడు గ్రామానికి అక్రమంగా రహదారిని నిర్మించిన మాట వాస్తవమేనా ? అలాగే ఈ రహదారి నిర్మాణానికి, కృష్ణా నదికి రక్షణగా వుండవలసిన కరకట్టలను, ధ్వంసం చేసిన మాట వాస్తవమేనా ? ఆ రహదారి నిర్మాణానికి ఎటువంటి అనుమతులు లేవని, దానిపైన ఏమైనా ఫిర్యాదులు వస్తే, సంబంధిత వ్యక్తులమీద యాక్షన్ తీసుకున్నారా అని అడుగుతున్నాను.

శ్రీ జె.సి.దివాకర రెడ్డి (తాడిపత్రి): అధ్యక్షా, నిజానికి నదులలోంచి ఇసుకను తీయడాన్ని బ్యాన్ చేయడం మంచిదే అయినా కన్‌స్ట్రక్షన్ యాక్టివిటీస్‌కు చాలా ఇబ్బంది పడుతున్నారు. చాలా చోట్ల సిమెంట్ రోడ్స్ వేస్తున్నారు. నా కాన్‌స్టిట్యుఎన్సీలో

గత వారం కలెక్టర్ గారు స్వయంగా 20 ట్రాక్టర్లను పట్టుకున్నారు. ఆ ట్రాక్టర్ల ఓనర్లు చాలా చిన్నవారు. వారికి రు.100, 150 కంటే ఎక్కువ ఆదాయం వచ్చే వారు కాదు. వారు రు.2000 చొప్పున ఫైన్ కట్టారు, 6 రోజులు వెహికిల్స్ పోలీసు స్టేషన్‌లో వున్నాయి. తాడిపత్రిలో యాక్టివిటీస్ అన్నీ నిలిచిపోయాయి. దీనివల్ల వేలాది మంది కార్మికులు బాధ పడుతున్నారు. ఇంటి పనులు చేసే వారికి, రోడ్డు పనులు చేసే వారికి చాలా ఇబ్బందికరమైన పరిస్థితులు వున్నాయి.
ఉ. 9.30

అందువల్ల నేను మనవిచేసేదేమంటే, ప్రతి చోట ఈ ప్రాంతాలను గుర్తించి, గుర్తించిన ప్రాంతాల నుండే ఇసుకను తీసుకోవాలనే పద్ధతిని పెట్టకపోతే కష్టమౌతుంది. నేడు కన్‌స్ట్రక్షన్ యాక్టివిటీ నిలిచిపోయే పరిస్థితి ఉంది. అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోయే ప్రమదం ఉంది. త్రాగు నీటికి ప్రాధాన్యతను ఇవ్వాల్సిందే. మంచినీటికి అవకాశం ఉన్న చోట కాకుండా, వేరే చోట ఈ ఇసుక క్వారీ చేసే ప్రాంతాలను గుర్తించాలి. ఇప్పటికిప్పుడు మంత్రిగారు సమాధానం చెప్పలేకపోవచ్చు. శాసనసభ సమావేశాలు ముగిసే లోపు ఈ ప్రాంతాలను గుర్తించి చెపితే బాగుంటుంది.

డా.ఎమ్.ఎస్.పార్థసారధి (కదిరి):-అధ్యక్షా, భూగర్భ జలాలు పడలేదని అటువంటి రిపోర్టు రాలేదని మంత్రి గారు చెప్పారు. ప్రాక్టికల్‌గా చాలా చోట్ల జరుగుతోంది. దీనిని పూర్తిగా నివారించలేము. సబ్ సర్ఫేస్ డ్యామ్స్‌ని నిర్మించే సపరేట్ ప్రాజక్టుని ఇచ్చే అవకశాం ఉందా.

శ్రీ కాగిత వెంకటరావు (మల్లేశ్వరం):-అధ్యక్షా, కృష్ణా జిల్లాలో ఇసుకక్వారీ వేలం పాటని నిర్వహించి అలకేట్ చేసిన చోట్ల నుండే క్వారీ చేస్తున్నారా, లేదా? ఇర్రెగ్యులర్‌గా వేలంపాట పెట్టని చోట క్వారీ రన్ చేస్తున్న మాట వాస్తవం కాదా. దీని పైన సమగ్ర మైన రిపోర్టు ఉంది. లేకపోతే విచారించి, రిపోర్టు తెప్పించుకొని వాటిపై యాక్షన్ తీసుకొంటారా? జగ్గయ్య పేట నియోజకవర్గంలో జన్మభూమి పనుల నిమిత్తం వెళ్లినప్పుడు అక్కడ ఇసుక క్వారీయింగ్ విషయంలో జరుగుతున్న ఇర్రెగ్యులారిటీలపై రిప్రజంటేషన్ రావడం జరిగింది. ఆ గ్రామంలో త్రాగునీటి సమస్య ఉంది. ఆర్.డబ్ల్యు.ఎస్. కూడా అక్కడ లేదు. కన్నెవేడు గ్రామానికి న్యాయం చేయాలని కోరుతున్నాను. ఇర్రెగ్యులర్‌గా ఉన్న క్వారియింగ్‌లపై వెంటనే యాక్షన్ తీసుకోవాలని కోరుతున్నాను.

డా. ఎన్. జనార్ధనరెడ్డి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు ఉదయభాను గారు A.P.W.A.L.T.A. తీసుకువచ్చిన తరువాత అమలు చేయడం లేదని చెప్పారు. ఇప్పుడు రూల్స్ ఫ్రేమ్ చేశారు. జిల్లా కలక్టర్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈనాడు రాష్ట్ర వ్యాప్తముగా భూ గర్భ జలాలు పూర్తిగా ఇంకిపోయాయి. రైతులు అందోళనలో ఉన్నారు. A.P.W.A.L.T.A. అమలు చేయడంలో ప్రజలందరూ, ముఖ్యంగా గౌరవ సభ్యులందరూ సహకరిస్తే , ఖచ్చితంగా త్రాగునీటిని కానీ, ఇతరత్రాగా గానీ ఇబ్బందులు ఉండవని మనవి చేస్తున్నాను. ఈనాడు హై కోర్టు కూడా ఈ ఇసుక క్వారీయింగ్‌ని సీరియస్‌గా తీసుకొని -- "This court feels that time has come when serious rethinking is to be given to the desirability of stopping sand quarries except in perennial and large rivers atleast till the situation improves. Pending further orders, it is directed that no sand quarry lease shall be put to auction or assigned over in any area except in areas of Krishna, Godavari and Penna. Grant of auction in the state shall not be proceeded with". అని ఆర్డర్ ఇవ్వడం జరిగిందిదాని తరువాత ఫరథర్‌గా మరో జడ్జిమెంట్ ఇస్తూ, జిల్లా కలక్టర్లకు, ఎస్.పి.లకు ఆదేశాలు ఇచ్చారు. ఎమ్.ఆర్.ఓ., సబ్‌ఇన్స్‌పెక్టర్లు పూర్తిగా పర్యవేక్షించి, ఇల్లీగల్ ట్రాన్స్‌పోర్టేషన్ ఆఫ్ స్యాండ్‌ని క్రమబద్ధీకరించాలని, ఎక్కడా ఇలీగల్ క్వారీయింగ్ జరగకుండా చూడాల్సిన బాధ్యత జిల్లా కలక్టర్స్‌పై ఉంచడం జరిగిందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

మున్నేరు విషయానికి వస్తే, మొట్టమొదట 9.3.02న లీజ్‌కి ఇవ్వడం జరిగింది. కోర్టు ఆర్డరు కంటే ముందే ఇవ్వడం జరిగింది. అది 8.3.03కి పూర్తి అవుతుంది. A.P.W.A.L.T.A. ప్రకారంగా మూడు వందల మీటర్స్ అని ఆనాడు అగ్రిమెంట్

చేసుకొన్నారు. ఆనాడు అగ్రిమెంట్ అయిన తరువాత ఈ చట్టం వచ్చింది. కాబట్టి, దాన్ని 5వందలమీటర్స్‌కి తదుపరి మాడిఫై చేయడం జరిగింది.

బుద్ధ ప్రసాద్ గారు మున్నేరు మీద కన్నెవీడు దగ్గర పరిమితిని మించి ఇసుక క్వారీయింగ్ చేస్తున్నారని చెప్పారు. పది మెట్రిక్ టన్నులకంటే ఎక్కువగా ఇసుకని లారీల్లో తీసుకువెళుతున్నారని అన్నారు. పరిమితిని మించి ఇసుకను లారీల్లో, తసుకుపోకుండా చూడాల్సినదిగా సంబంధిత అధికార్లను ఆదేశిస్తున్నాను. ప్రభుత్వం తగు చర్యలు తీసుకొంటొంది. ఇసుక లారీల వల్ల నేషనల్ హై వే లపై ఎక్కువగా యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి. ఈ విషయమై మొన్ననే హోం శాఖ మంత్రి గారితో కూడా చర్చించాము. ఈ వాహనాల స్పీడ్‌ని అరికట్టేందకు అనేక చర్యలను తీసుకోమని చెప్పాము.

బాలవర్ధనరావు గారు కొన్ని విషయాలు చెప్పారు. 8.3.03న పూర్తి చేయడం జరుగుతుంది. ఈ లోపు ఆపివేయడం జరిగిందని తెలియజేస్తున్నాను.

ఇంద్రసేనారెడ్డి గారు మాట్లాడుతూ, ఇసుక దొరక్కపోవడం వల్ల కన్‌స్ట్రక్షన్ చాలా సఫరౌతోందని, లారీ ఇసుక ఖరీదు, రెండు వేల నుండి ఏడు వేలకు పెరిగిందని తెలిపారు. రంగారెడ్డి, నల్గొండ, మెదక్ జిల్లాలో ఫిల్టర్ స్యాండ్‌ని తయారు చేసి క్వాలిటీ లేని స్యాండ్‌ని వినియోగిస్తున్నారు. పది, పదిహేను అంతస్థుల భవనాలను కడుతున్నందున అవి ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. ఫిల్టర్డ్ స్యాండ్ విషయమై నేను మంత్రి గా పదవీ బాధ్యతలు స్వీకరించిన వెంటనే రెవ్యూ చేసి అరికట్టడం జరిగింది. ఇంకా ఎక్కడైనా వినియోగిస్తున్నట్లు దృష్టికి వస్తే, అధికారులకు ఆదేశాలు వెంటనే ఇచ్చి ఫిల్టర్ స్యాండ్‌ని అరికట్టడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. ఈనాడు క్రొత్త టెక్నిక్స్ వచ్చాయి. క్రష్డ్ శ్యాండ్ వచ్చింది. రాయి నుండి కూడా ఇసుక తయారు చేసే విధానాన్ని ఏర్పాటుచేసుకోవాల్సి ఉంది. ఈనాడు రెండు మీటర్ల పై బడిన ఇసుకనే తీయాలి. చిన్న చిన్న వాగుల్లో పూర్తిగా ఇసుక తీసివేయడం వల్ల త్రాగునీటికి, వ్యవసాయానికి ఇబ్బంది అవుతోంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :– మంత్రి గారు నేను అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా ఏదో చెపుతున్నారు.

డా. ఎన్. జనార్ధనరెడ్డి :–కృష్ణా బ్యారేజీ క్రింద ఉన్న ఇసుకను ట్రాన్స్‌పోర్టు చేయడమనే విషయం చెప్పారు. రైల్వే వారితో మాట్లాడి ఖచ్చితంగా వీలు ఉంటే పరిశీలించి తగన చరగలు తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. వరదరాజులరెడ్డి గారు మంచినీటిని ఏ విధంగానైనా అందించాలని చెప్పారు. సాగు నీటి గురించి బోర్ వెల్స్ ఉన్నాయి. ఉప నదుల నుండి ఇసుకను తీయడం వల్ల భూగర్భ జలాలు ఎండిపోయి వ్యవసాయం దెబ్బతింటుంది. జిల్లాల్లో, జిల్లా పరిషత్ అధ్యక్షుడు ఛైర్మన్‌గా ఉన్న కమిటి ఉంది. అది టైమ్ టు టైమ్ రెవ్యూ చేసుకొని ఇల్లీగల్ క్వారీయింగ్ జరగకుండా చూడవలసిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను.

ఉ. 9.40

సభ్యులు నరేందర్ గారు ముక్త్యాల గ్రామం లో అక్కడ వాళ్లు ఇసుక క్వారీల కోసం కరకట్టలను ధ్వంసం చేశారని చెప్పారు. వెంటనే దానిని విచారించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను . దివాకర రెడ్డి గారు ఇంద్రసేనా రెడ్డి గారు చెప్పినట్లే చెప్పారు. ఈ కన్‌స్ట్రక్షన్ యాక్టీవిటీస్ అన్నీ దెబ్బతిన్నాయన్నారు. ట్రాక్టర్స్‌ను పట్టుకుని ఫైన్ వేస్తున్నారని చెప్పారు. ఆ విధంగా చేయక తప్పదు. ఎందుకంటే కోర్ట్ ఆర్డర్స్ ఉన్నాయి. అవి పరిశీలనలో వున్నాయి. కోర్టు ఆర్డర్స్‌ను పరిశీలించి తగు చర్యలు తీసుకో వడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. క్రష్డ్ శాండ్ కాన్సెప్ట్ బాగుంటుందని ఈ నాడు ప్రపంచ వ్యాప్తంగా ఈ విధానాన్ని కొన్ని దేశాలలో ఫాలో అవుతున్నారని తెలియజేస్తున్నాను. ఇవి ఎక్కడెక్కడ వున్నాయో

చూసి హైకోర్ట్ జడ్జిమెంట్ వచ్చిన తర్వాత , వారి డైరెక్షన్ ప్రకారం ఏరియాలను గుర్తించి అక్కడ భూగర్భ జలాలకు ఎఫెక్ట్ కాకుండా వున్నట్లైతే వాటిని గుర్తించడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

సభ్యులు పార్థసారధి గారు సబ్‌సర్ఫేస్ డ్యామ్స్ గురించి చెప్పారు. అవి ' నీరు– మీరు' కార్యక్రమాలలోపు చేపట్టడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. వెంకట రావు గారు కృష్ణా జిల్లాలో కన్నెవీడు దగ్గర , ఇతర ప్రాంతాలలో శాండ్ ఇల్లీగల్ క్వారీలు జరుగుతున్నాయని, దానిపై ఎంక్వైరీ చేయిస్తారా అని అడిగారు. ఎంక్వయిరీ చేయమని ఆర్డరు చేస్తాము. అక్కడి జిల్లా కమిటీలకు కొంత ఆదాయం వచ్చే అవకాశం ఉంది కాబట్టి ఇల్లీగల్ క్వారీలు జరగకుండా జిల్లా కమిటీలకు ఆదేశాలిచ్చి, తగు విధమైన చర్యలు ప్రభుత్వం చేపడుతుందని మీ ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి :– అధ్యక్షా, మంత్రి గారు సమాధాన మిస్తూ, కోర్టు ఆర్డర్సు అని, మేమేం చేయలేమని అంటున్నారు. కోర్టు ఉత్తర్వులు అన్ని చోట్లా లేవు. కొన్ని చోట్లే ఉన్నాయి. ప్రతి చోట ఇసుక లారీలు నిర్బంధంగా తోలకూడదని ఆదేశాలున్నాయి. దీని వల్ల వేలాది మంది కార్మికులకు పని లేకుండా పోతోంది. కోర్టు ఆదేశాలు లేని ప్రాంతాలను గుర్తించి, అక్కడ నుంచి ట్రాన్స్‌పోర్టు చేయడానికి అవకాశం ఇవ్వండి. మీరు కొంత పన్ను వేస్తే వేయండి.

డా. ఎన్. జనార్ధనరెడ్డి :– అధ్యక్షా, కోర్టు ఆర్డరు జడ్జిమెంటును నేను క్లియర్‌గా చదివి వినిపించాను. దీనిలో " pending further orders, it is directed that no sand quarry shall be put to auction or assigned over in any area except in rivers of Krishna, Godavari and Penna. That means **...** చిన్న రివర్సు వస్తాయి. ఈనాడు ఒక మీటింగుకు పిలవడం జరిగింది. సెక్రటరీ ఆధ్వర్యంలో మీటింగుకు పిలిచాము. జడ్జిమెంటును పరిశీలించి, గవర్నమెంటు స్టాండును తెలియజేసి, ఏం చేయాలో వాటిని కోర్టు దృష్టికి తెస్తాము. కోర్టు ఆర్డరును పరిశీలించిన తర్వాత తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

MADAM SPEAKER: Question No.85(7278 ) is postponed at the request of the Member. Now, onwards I will allow only single supplementaries.

## సాగునీటి వినియోగదారుల సంఘాలలో లొసుగులు

ప్రశ్న నెం.86(6359)

శ్రీ కె. లక్ష్మణ్ (ముషీరాబాద్)– గౌరవనీయులైన భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) సాగునీటి వినియోగదారుల సంఘాల ఏర్పాటుకు చేసిన చట్టంలో కొన్ని లోపాలు ఉన్న మాట నిజమేనా?
ఆ) దీని వల్ల, ఆ సంఘాల నాయకులు, సభ్యులు కాంట్రాక్టరు లవుతున్న మాట కూడా నిజమేనా?
ఇ) అయితే, సదరు చట్టంలో అవసరమైన సవరణలు చేసే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉన్నదా?

**భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి ( శ్రీ కడియం శ్రీహరి ) :–**

అ మరియు ఆ) లేదండీ.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

డా కె. లక్ష్మణ్ :- మేడమ్ స్పీకర్, మంత్రి గారు లోపాలు సరిదిద్ద డానికి కాకపోయినా కనీసం సాగు నీటి సంఘాలను పటిష్టం చేయడానికి , చట్టాలలో సవరణలు తీసుకు రావడం జరుగుతుంది అన్నారు. సంతోషం . అయితే ఈ చట్టాల సవరణలు తీసుకు వచ్చి ఎప్పటిలోగా సాగు నీటి సంఘాలకు ఎన్నికలను నిర్వహిస్తారో సమాధానం చెప్పాలి. ఆ విధంగా ఈ రాష్ట్రంలో సాగునీటి సంఘాల వ్యవస్థ ఏర్పాటైన తర్వాత రైతులకు ఏ మేరకు ప్రయోజనం చేకూరిందో మంత్రి గారు వివరించాలి. చట్టాలను సవరించి, దానిలో కొన్ని అంశాలను పరిగణన లోకి తీసుకుని సాగునీటి సంఘాల నాయకులు స్వయంగా కాంట్రాక్టులు చేపట్టారు. ఆ పనులలో జాప్యం జరుగుతోందని, అవినీతి చోటు చేసుకుందని అపవాదు ఉంది. దానిని సరిదిద్దడానికి, చట్టాన్ని పటిష్టం చేయడానికి ఏ కాల పరిమితితో సాగునీటి సంఘాలు ఆ పనులు చేపడతారో, ఆ కాల పరిమితిలో పనులు పూర్తి అయ్యే విధంగా చట్టంలో సవరణలు చేస్తూ, ఆ విధంగా సంఘాలను పటిష్టం చేయడానికి ప్రత్యేకంగా ఆర్థికపరమైన వనరులను సమకూర్చడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా అని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి :- అధ్యక్షా, ఇరిగేషన్ సెక్టారులో తీసుకవచ్చిన రిఫారమ్సు ప్రకారం Andhra Pradesh Farmers Management of Irrigation System Act ను 1997లో తీసుకురావడం జరిగింది. దాని ప్రకారం సాగు నీటి సంఘాలకు 1997లో ఎన్నికలు నిర్వహించడం జరిగింది. 5 సంవత్సరాల కాల పరిమితి ముగిసింది. ఈ సంఘాల స్థానంలో కొత్త సంఘాలను ఎన్నుకోవలసిన అవసరం వచ్చింది. అయితే నీటి పని తీరును ఒకసారి సమీక్షించుకుని, ప్రస్తుతం ఉన్న చట్టంలో సవరణలు తీసుకురావడానికి జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో రాష్ట్రవ్యాప్తంగా ఒక సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఆ సదస్సులో వచ్చిన సూచనలను క్యాబినెట్‌లో రెండు సార్లు చర్చించి, ఆ సూచనలను పరిగణన లోకి తీసుకుని, ఇప్పుడున్న చట్టానికి ఒక సవరణ చేద్దామని ఒక ఎమెండుమెంటు తీసుకురావడం జరిగింది. దాని కొరకు ఒక ఆర్డినెన్సును జారీ చేశాము. దానిని రిప్లేస్ చేయడానికి ప్రస్తుత అసెంబ్లీలో బిల్ కూడా అసెంబ్లీలో ఇంట్రడ్యూస్ చేయడం జరిగింది. అది ఆమోదం పొందగానే ప్రభుత్వం ఈ సంవత్సరం ఏప్రిల్ మాసంలో సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించడానికి ఆలోచిస్తున్నదని తెలియజేస్తున్నాను. ఆ విధంగా ఈ సాగునీటి సంఘాల వ్యవస్థ రావడం ద్వారా ఇరిగేషను సిస్టంను మోడర్నయిజు చేయడానికి, మినిమం రిపేర్సు టేకప్ చేయడానికి అవకాశం ఏర్పడింది. దాని వలన మేజర్, మైనర్, మీడియం ఇరిగేషను సిస్టమ్సులో దాదాపు 10 లక్షల ఎకరాల గ్యాప్ ఆయకట్టును బ్రీడ్ చేసుకునే అవకాశం వచ్చింది. వీటికి ఆర్థికపరమైన వనరులు కల్పించడం జరిగింది. ఏపిఆర్‌పి ఇరిగేషన్ కాంపొనెంట్ కింద ప్రపంచ బ్యాంకు నుంచి దాదాపుగా ఇప్పుడు రివైజ్డ్ ఎస్టిమేట్సు ప్రకారం రూ.1,481 కోట్లు ఖర్చు పెడుతున్నది. అందులో ఇప్పటివరకు రూ.569 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. దాదాపు 10 లక్షల గ్యాప్ ఆయకట్టు కూడా స్థిరీకరించడం జరిగింది. మైనర్ ఇరిగేషను కింద మినిమం రిపేర్సు కింద దాదాపు 4,948 మైనర్ ఇరిగేషను ట్యాంక్సును రిపేరు చేయడానికి నిర్ణయం తీసుకున్నాము. ఆ పనులు దాదాపు పూర్తి కావచ్చాయని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## ప్రజల నుండి ఫిర్యాదులను అందుకొనుటకు కాల్ సెంటర్ ఏర్పాటు

ప్రశ్న నెం .87(7369)

సర్వశ్రీ జె. బాబాజీరావు(గోపాలపురం), కె. హరిబాబు(విశాఖపట్నం), ఎం.ఎ. వేము (నగరం)- గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) హైదరాబాదులో కాల్‌సెంటర్ ఏర్పాటు చేసి టెలిఫోన్ ద్వారా ఉచితంగా ఫిర్యాదులు స్వీకరించే ఉద్దేశం ఉందా?

ఆ) ఉంటే, సదరు వివరాలు ఏమిటి?

**ముఖ్యమంత్రి తరపున ఉపాధి కల్పన శాఖామంత్రి ( శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి ) :-**

అ) అవునండీ.

ఆ) పైలెట్ ప్రాతిపదికన పది సీట్లతో కాల్ సెంటరును ఎలక్ట్రానిక్ సేవా పథకానికి అనుబంధంగా ప్రతిపాదించడమైనది. ఈ విషయంలో తమ కాల్ సెంటర్ల ద్వారా పై సదుపాయాలను అందించే ప్రతిపాదన చేసిన ఐసిఐసిఐ బ్యాంకుతో ప్రభుత్వం సంప్రదిస్తోంది.

శ్రీ జె. బాబాజీరావు :- అధ్యక్షా, తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నది, గతంలో ముఖ్యమంత్రి గారు హైదరాబాదులో ఒక ఫిర్యాదుల సంఘాన్ని ఏర్పాటు చేసి, పేద ప్రజల నుంచి వచ్చే టెలిఫోను కాల్సు ఫ్రీ కాల్సుగా ఏర్పాటు చేస్తామన్నారు. అది వాస్తవమా? అదే విధంగా మా నియోజకవర్గంలో కూడా మేము ప్రజా వేదిక ఏర్పాటు చేసుకున్నాము. మాతో మాట్లాడే సామాన్య ప్రజానీకం నుంచి వచ్చే టెలిఫోను కాల్సు ఫ్రీ కాల్సుగా ట్రీట్ చేస్తారా లేదా? మంత్రి గారు చెప్పాలి.

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి :- అధ్యక్షా, ఈ రోజు ఈ ప్రభుత్వం మంచి పరిపాలన అందించాలని, గుడ్ గవర్నెన్సు ఇవ్వాలని, ఈ కాల్ సెంటర్సు ద్వారా ప్రజలకు ఉపయోగకరంగా ఉండడానికి ఈ సెంటర్సును పెట్టడం జరిగింది. ముఖ్యంగా ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటులో 23 జిల్లాలలో దీనిని వారు గత 6 నెలలుగా సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. వీళ్లందరూ ఒకే నెంబరు 1912 ను డయల్ చేస్తే వారికి ట్రాన్స్‌ఫార్మర్ల రిప్లేస్‌మెంట్సు ఉన్నా, సర్వీసులలో ఎక్సెస్ డిలేస్ ఉన్నా

ఉ.9.50

వాళ్లకి సంబంధించి పోల్ ప్రాబ్లమ్, మీటర్ ఫాల్టు , ఎలక్ట్రిసిటీ ఎక్సెస్ బిల్లు, వీటి అన్నీటిపైనా కూడా సత్వర పరిష్కారించడం కోసం ఎలక్ట్రిసిటీ బోర్డు చాలా బాగా చేసింది. మెట్రో వాటర్, సివరేజి, ఎక్సెస్ బిల్లు వెరిఫికేషన్ నాన్ రిసీప్టు ఆఫ్ వాటర్ బిల్లు , క్లీనింగ్ అండ్ మెయిన్‌టెనెన్సు ఆఫ్ మీటరు, డొమిస్టిక్ మీటర్సు రిపేర్సు అండ్ రిప్లేస్ మెంటు అదర్‌ద్యాన్ డొమిస్టిక్ ఇవి అన్నీ కూడా టైమ్ బౌండ్ ప్రోగ్రాము ఇచ్చి ఎన్ని రోజుల లోపల దానిని పరిష్కరించాలి, వాళ్లకి సిటిజన్ చార్టరు ఇచ్చాము వాళ్లకి పర్మినెంటు నెం .1916 ఉన్నది. సిటిలో చాలా పనులు బాగా చేస్తున్నారు. ఇంకా ఎఫెక్టువ్‌గా తీసుకొన్ని వచ్చే దానికోసం అన్నీ డిపార్టుమెంట్సు విడివిడగా కాకుండా ఒకేచోట సర్వీస్ ఇచ్చి అందరు ఒకే నెంబరు డయిల్ చేస్తే ప్రాబ్లమ్ సాల్వుచేసే విధంగా ఇ సేవా సెంటర్సుని వీటిని లింక్ చేయాలని అనుకుంటున్నాము. హైద్రాబాదులో 28 సెంటర్సు పనిచేస్తున్నాయి, ఇవి కాకుండా 24 సెంటర్సు వచ్చే డిసెంబరు లోపల పూర్తి చేయాలని ఆ విధంగా హైద్రాబాదులోనే 50 ఇ సేవా సెంటర్సును పెడుతున్నాము. 117 మున్సిపాలిటీలలో 229 ఇ సేవా సెంటర్సు కాని వాటిని కాల్ సెంటర్సుగా కన్‌వర్టు చేసే విధంగా 2003 సంవత్సరంలో ఏర్పాటు చేయాలని చర్యలు తీసుకుంటున్నాము. టోల్ ఫ్రీకాల్సు ఏమైనా పెడతారా అని గౌరవ సభ్యులు బాబాజీరావు అడిగారు. Inter-face of people with Government has to be reduced. హైద్రాబాదులో ఇ సేవా సెంటర్సుకు చాలా మంచి పేరు వచ్చింది. దాదాపు 50 వేల మంది దీనిని ఉపయోగించుకుంటున్నారు. ప్రతి దానికి అధికారులు దగ్గరకు వెళ్లి కూర్చొని వాళ్లను డిస్ట్రబ్, కొంతమంది అధికారులు ఫలానాది ఇస్తేనే నేను చేస్తాను అనేటటువంటిది లేకుండా ఒక టెలిఫోన్ కాల్‌తో సమస్యను పరిష్కరించే విధంగా పని చేయాలని చెప్పి బాగా చేస్తున్నాము. ఈ విధంగా అన్నీ సమస్యలు పరిష్కరించబడగల్గితే అప్పుడు శాసన సభ్యుల దగ్గరకు కూడా ఎవ్వరు రావలసిన పని వుండదు. టెలిఫోను చేసి మిమ్ములను డిస్ట్రబ్ చేసే పని వుండదు అని మీకు తెలియపరుస్తున్నాను.

## ఎ.పి.ఎస్.ఆర్.టి.సి.లో లగేజి ఛార్జీలు

ప్రశ్న నెం .88 (6312)

సర్వశ్రీ ఆనం వివేకానందరెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి (రాపూర్)- గౌరవనీయులైన రవాణా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) ఎపిఎస్ఆర్టిసి బస్సులలో లగేజీకి చార్జి చేస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, దానికోసం అనుసరిస్తున్న ప్రమాణాలు ఏమిటి?

ఇ) దానివల్ల ఎంత ఆదాయం వచ్చింది?

**రవాణా శాఖ మంత్రి ( శ్రీ ఎం . దామోదరరెడ్డి):**

అ) అవునండీ

ఆ) ప్రతి ప్రయాణికుడు 3 వస్తువుల రూపంలో ప్యాకెట్లుగా 50 కే.జిల లగేజిని ఉచితంగా తీసుకెళ్లడానికి అనుమతించడం జరుగుతుంది. 3 కంటె ఎక్కువ వస్తువుల/ప్యాకెట్ల రూపంలో 50 కిలోలకు అంతకు మించి లగేజి తీసుకు వెళ్లుతున్నప్పుడు అట్టి లగేజి బరువు, స్వభావాన్ని ఆమె/అతడు ప్రయాణిస్తున్న దూరాన్ని బట్టి ప్రయాణికుల నుండి చార్జీలను వసూలు చేయడం జరుగుతుంది.

ఇ) కార్పొరేషన్కు 2001-2002 లో రూ. 5.30 కోట్ల ఆదాయం రావడం జరిగింది. 2002-2003 ఆర్థిక సంవత్సరంలో 2002 డిసెంబరు వరకు రూ. 4.24 కోట్ల ఆదాయం రావడం జరిగింది.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి: అధ్యక్షా, ఆర్టిసిలో చార్జీల భారం ప్రజలకు చాలా భారం అయిపోయింది. లగేజి చార్జీలు పెంచడంతో ఆర్టిసి ఆదాయం పడిపోయే పరిస్థితి మనకు కళ్లకు కట్టినట్లు కనబడుతుంది. చాలా నిదర్శనాలు ఉన్నాయి. చాలా చిన్నదిగా అనిపించవచ్చు కాని ఈ నిదర్శనాలు మనం చూసుకుంటే ఆర్టిసి మీద ప్రజలయొక్క అభిప్రాయం కూడా ఏమిటో తెలిసిపోతుంది. వీటికి సాక్ష్యాధారాలతో ఈ నిదర్శనాలు నా దగ్గర ఉన్నాయి. ఒక గ్రామంలో గర్భిణీ మహిళ చిన్న సూటు కేసుతో బస్సు ఎక్కగా లగేజి రాయబోయే సరికే ఏమి అయ్యా గర్బంలో ఉన్న బిడ్డ మీద కూడా రాస్తావా అనే పరిస్థితి వచ్చింది. ఒక మహిళ దబరా తీసుకొని వస్తే దబరాకు కూడా టిక్కెటు ఎందుకు అని అడిగేతే, ఇది కూడా ప్లేస్ ఆక్యుపై చేస్తుందన్నారు. మళ్లీ ఆమె అడిగింది నేను దబరాను నెత్తిన పెట్టుకొని వస్తానాయ్యా చార్జీ వేయకపోతే అని అడిగింది. ప్రతిరోజు పల్లెల నుంచి పట్టణాలకు వచ్చేటటువంటి కుల వృత్తి చేసుకొనేటటువంటి వాళ్లు , కూలీలు అందరు కూడా డోలు, సన్నాయి, హార్మోనియం పెట్టెలు ఇవి అన్నీ తీసుకొని వస్తావుంటే మూడు వరకు అని నిబంధనలు పెట్టారు. మూడువరకు చేయడంతో మూడు పైన ఉన్నటవంటి హార్మోనికి ఏమి చేయాలి. డోలు, సన్నాయికి ఎలా చేస్తాము ఇప్పుడు హార్మోనికి చార్జీ పడుతుంది. అదే విధంగా ఒక సూటు కేసులో 50 కే.జి.లకు మించితే తిరుపతి నుంచి వచ్చే ఘాట్రోడ్డులో సైతం లడ్డు పెట్టుకోవాలంటే భయంవేస్తావుంది. నా దగ్గర కటింగ్స్ ఉన్నాయి. అది కూడా కాకుండా 50 కేజిలకు ఒక యూనిట్ అన్నారు. గతంలో 25కిలో మీటర్లుకు 50 పైసలు చార్జీ చేసే వాళ్లు. ఇప్పుడు 25 కిలో మీటర్లకు రూపాయి చార్జీ చేస్తున్నారు. కూరగాయలు కనుక తీసుకొని వస్తుంటే చెడిపోయే వస్తువులని డబుల్ చార్జీ చేస్తున్నారు. రైతు బజార్లకు కూరగాయలు తీసుకొని వచ్చే వాళ్లు కొన్ని వేల మంది రైతులు ఉన్నారు. 25 కిలో మీటర్లకు ఇప్పుడు రెండు రూపాయల చార్జీ చేస్తున్నారు. వాస్తవానికి పల్లెటూర్లలో బస్సు ఎక్కేటప్పుడు సామాన్లు తూకం వేసే పద్ధతి ఎక్కడ వుంది. ఆ అవకాశం ఎక్కడన్నా కల్పించారా అని మీ ద్వారా అడుగుతున్నాను. రైతు బజార్లకు కూరగాయలు తీసుకొని వచ్చే రైతులకు ఈ చార్జీల నుంచి మినహాయింపు కల్పిస్తారా? ఈ లగేజి చార్జీ పెట్టిన దానివల్ల

ఆదాయాలు పడిపోతున్నాయి. 2001-02 సంవత్సరంలో 5 కోట్ల 30 లక్షల రూపాయలు అన్నారు. అదే విధంగా 2002-03 సంవత్సరంలో 4కోట్ల 24 లక్షల రూపాయలకు పడిపోయింది. లగేజి చార్జీ పెంచిన తరువాత ఆదాయం పడిపోవడం విచిత్రం . లగేజి చార్జీలను ఎగ్జింషన్ చేయండి లేకపోతే వాళ్లు ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకుంటారు. లగేజి క్యారియర్సు, ఆటోల్లో తీసుకొని వస్తున్నారు. ఆర్‌టిసిలో ఉండే విజిలెన్సు అధికారులు డ్రైవర్లు, కండక్టర్సు వాళ్లను పీడించి 5,6 10 కేజీ చార్జీస్‌చేసే పరిస్థితి ఏర్పడింది ఇటువంటి ఇబ్బందులన్నీటిని ప్రజలలో తొలిగిస్తారా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.
ఉ.10.00

శ్రీ ఎమ్. దామోదరరెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పినట్లు ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్‌లో ఇప్పుడు ఉన్న పరిస్థితిల్లో సామాన్య ప్రజానీకానికి ఎ.పి.ఎస్.ఆర్.టి.సి.పై ఉన్నంత అభిమానం మరెవ్వరిపైనా లేదు. మా సంస్థపైన ప్రజల్లో అభిమానం ఉన్నది. ఇంత పెద్ద ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్ భారతదేశంలోఒక్క ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే ఉన్నది. రైతు బజారులకు ఏమైనా కన్‌సెషన్స్ ఇస్తారా అని కోరుతున్నారు. రైతుబజారులకు 550 బస్సులు ప్రత్యేకంగా నడిపిస్తున్నాము. దీనివల్ల ఎ.పి.ఎస్.ఆర్.టి.సి.కి ప్రతి సంవత్సరం రూ.5 నుండి రూ.6 కోట్ల నష్టమే వస్తోంది. 3 పీసెస్ కాకపోతే 50 కిలోల వెయిట్ అంటున్నారు. 3 పాకెట్స్‌గాని, 50 కిలోల వెయిట్ ఉన్న ఏ వస్తువైనా సరే ఫ్రీగా వదిలిపెడుతున్నాము. అందులో భాగంగా టి.వి., రిఫ్రిజిరేటర్, సైకిల్, ఫిల్మ్ బాక్స్, వాషింగ్ మిషిన్, కారు టైర్‌కు లగేజ్ వసూలుచేయటంలేదు. 50 కిలోల లగేజ్‌తో రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ తిరిగినా ఛార్జ్ లేదు. 50 కిలోలు దాటిన తరువాత ఒక్కొక్క పాకెట్‌పై 25 కిలోమీటర్లకు ఒక్క రూపాయి చొప్పున వేస్తున్నాము. ప్రక్కన ఉన్న రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రంలో చాలా తక్కువగా ఉన్నది. రైతు బజార్లకు వచ్చే సామాన్య ప్రజానీకం గం పలలో కూరగాయలు తెచ్చినా మూడు గంపలవరకు ఎలౌ చేస్తున్నాము. నవంబర్‌లో ఈ ఛార్జెస్ పెంచటం జరిగింది. గత సంవత్సరం రూ.5.50 కోట్లు, ఈ సంవత్సరం రూ.4.50 కోట్లు వచ్చిందని వారు చెప్పారు. 20 సంవత్సరాల తరువాత మేము రివైజ్ చేసింది నవంబర్ నెలలోనే. 1983 తరువాత ఇప్పటివరకు ఈ లగేజ్ ఛార్జీలు రివైజ్ చేయలేదు. నవంబర్ నెలలో రివైజ్ చేశాము. లెక్కలు ఇంకా తీసుకోలేదు. నవంబర్, డిసెంబర్ వరకు రూ.4.50 కోట్లు వచ్చింది. తప్పకుండా ఆదాయంలో ఇంప్రూవ్‌మెంట్ ఉంటుందని మీద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

## చార్మినార్ పైకి వెళ్లుటకు సందర్శకులను అనుమతించుట

ప్రశ్న నెం.89 (7189)

శ్రీ డి. ఉమమహేశ్వరరావు (నందిగామ)– గౌరవనీయులైన పర్యాటక, సాంస్కృతికశాఖామంత్రిగారూ, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) చారిత్రాత్మక చార్మినార్‌ను ఎక్కేందుకు సందర్శకులను అనుమతించే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?
ఆ) అయితే, ఎప్పుడు? ఉచితంగా వారిని అనుమతించటం జరుగుతుందా?

ఇ) అధికసంఖ్యలో పర్యాటకులను ఆకర్షించేందుకు, చార్మినార్‌దగ్గర ఏవేని ప్రత్యేక సౌకర్యాలను సమకూర్చటం జరుగుతుందా?

**పర్యాటక, సాంస్కృతికశాఖామంత్రి (శ్రీ టి. శ్రీనివాసయాదవ్):**

అ) అవునండీ.

ఆ) 7-2-2003వ తేదీన మొదటి అంతస్తువరకు ఎక్కేందుకు ప్రజలను అనుమతించటం జరిగింది. దీనికోసం భారతీయ పర్యాటకులకు ఒక్కొక్కరికి రూ.5 చొప్పున, విదేశీ పర్యాటకులకు 2 డాలర్లు లేదా భారతీయ కరెన్సీ అయితే రూ.100 చొప్పున ప్రవేశ రుసుం విధించడమయినది. 15 సంవత్సరాలలోపు వయసుగల పిల్లలు ఈ కట్టడాన్ని ఉచితంగా సందర్శించవచ్చును.

ఇ) అవునండీ.

శ్రీ డి. ఉమామహేశ్వరరావు: అధ్యక్షా, చార్మినార్ సందర్శకుల తరఫున స్పీకర్‌గారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. మీరు ప్రశ్న ఎలౌ చేసిన తరువాత కేంద్ర పురావస్తు శాఖవారు చార్మినార్ సందర్శనకు అనుమతి ఇవ్వటం జరిగింది. ఈ 20 రోజులలో చార్మినార్‌ను ఎంతమంది సందర్శించటం జరిగింది? మహ్మద్ కులీకుతుబ్‌షా హయాంలో హైదరాబాద్‌లో ప్లేగువ్యాధి నివారణ కోసం ఈ చార్మినార్ మహాకట్టడం నిర్మించబడినది. ఈ మహా కట్టడాన్ని కాపాడటం కోసం రాష్ట్ర ప్రభుత్వం, టూరిజం శాఖవారు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు? పురావస్తు శాఖవారు దీనిపై చాలా నిర్లక్ష్యంగా వ్యవహరించారు. వారు దీని రిపెయిర్స్‌కోసం ఎంత డబ్బు కేటాయించారు? చార్మినార్‌ద్వారా వచ్చే డబ్బు అంతా దాని కోసమే పురావస్తుశాఖవారు ఖర్చుపెట్టేలా మీరు ఎటువంటి చర్యలు తీసుకుంటారు? అధ్వాన్నమైన కాలుష్యం వల్లకానీయండి, వాహన కాలుష్యం వల్లకానీయండి భవిష్యత్తులో చార్మినార్‌కు ఇబ్బందులు ఎదురుకాకుండా, నష్టం వాటిల్లకుండా ఎటువంటి చర్యలు తీసుకోబోతున్నారు?

శ్రీ టి. శ్రీనివాస్‌యాదవ్: అధ్యక్షా, ఇప్పటివరకు స్వదేశీ పర్యాటకులు సుమారు 89,666 మంది, విదేశీ పర్యాటకులు సుమారు 214 మంది 7వ తేదీనుండి ఇప్పటివరకు సందర్శించటం జరిగింది. ఈనాడు ప్రభుత్వం, పర్యాటకశాఖ ముందుకువచ్చి చార్మినార్‌కు ఉన్న చరిత్రను దృష్టిలో పెట్టుకుని చర్యలు తీసుకుంటోంది. చార్మినార్‌కు సుమారు 411 సంవత్సరాల చరిత్ర ఉంది. మహ్మద్ కులీకుతుబ్‌షాగారు దీనిని 1591-92లో నిర్మించటం జరిగింది. చార్మినార్ పాదచారీకరణ స్కీమ్‌క్రింద రూ.60 కోట్లతో ఈ కార్యక్రమం చేయటం జరుగుతోంది. దీని కాలపరిమితి సుమారు 3 సంవత్సరములు. చార్మినార్ చుట్టూ 7.1 కిలోమీటర్ల పరిధిలో రింగ్‌రోడ్డు ఏర్పాటుచేయటం జరుగుతుంది. అదేవిధంగా అధునాతనమైన వీధి దీపాల కోసం రూ.110 లక్షలు ఖర్చుచేయటం జరుగుతుంది. ఫేజ్-1లో భాగంగా లాడ్ బజార్‌ను సమారు రూ.6 కోట్లతో అందంగా తీర్చిదిద్దటానికి కార్యక్రమం చేపట్టబోతున్నాము. రూ.60 లక్షలతో చార్మినార్ చుట్టూ బఫర్ జోన్ ఏర్పాటుచేయటం జరుగుతోంది. నాలుగు మినార్‌లను పరిరక్షించటానికి ఫేజ్-1లో రూ.15 లక్షలు ఖర్చుచేస్తున్నాము. ఈ మధ్య కాలంలో రిమోట్ ప్రెసెన్స్ సొల్యూషన్‌లో భాగంగా టచ్ స్క్రీన్‌ను సుమారు రూ.22 లక్షలతో ఏర్పాటుచేయటం జరిగింది. రీసెంట్‌గా డైనమిక్ లైటింగ్ సిస్టమ్‌ను సుమారు రూ.33 లక్షలతో ఏర్పాటుచేయటం జరిగింది. ఇది కేంద్రప్రభుత్వంవారి ఆర్కియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియావారి అధీనంలో ఉన్న విషయం వాస్తవం. దీనికి సంబంధించి కేంద్ర ఆర్కియలాజికల్ డిపార్ట్‌మెంట్ ప్రతి సంవత్సరం సుమారు రూ.5 లక్షలు ఇవ్వటం జరుగుతోంది. రిపెయిర్స్ కొరకు రూ.7.5 లక్షలు ఇవ్వటం జరిగింది. 2003-04 సంవత్సరానికి రూ.10 లక్షల ఎస్టిమేషన్ అప్రూవ్ చేయటం జరుగుతుంది. రాష్ట్ర స్థాయిలోనే కాకుండా దేశ, ప్రపంచ స్థాయిలలో చార్మినార్‌కు ప్రత్యేక హిస్టరీ ఉన్నది. చార్మినార్ అభివృద్ధి విషయంలో, ఆ ప్రాంత అభివృద్ధి విషయంలో కేర్ తీసుకోవటమే కాకుండా హెరిటేజ్ వాక్స్ కూడా ఏర్పాటుచేయటం జరిగిందని మీద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

## జాతీయ క్రీడలపై వ్యయం

ప్రశ్న సంఖ్య.90(7183)

సర్వశ్రీ నోముల నర్సింహయ్య, సున్నం రాజయ్య (భద్రాచలం)– గౌరవనీయులైన క్రీడలు, యువజన సర్వీసులశాఖామంత్రిగారూ, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) రాష్ట్రం ఆతిథ్యమిచ్చిన జాతీయ క్రీడలకు కేటాయించిన నిధులు, ఖర్చుచేసిన మొత్తం ఎంత? వీటిపై స్పాన్సర్‌షిప్, అడ్వర్టైజ్‌మెంట్లద్వారాం చేకూరిన ఆదాయం ఎంత?

ఆ) ప్రభుత్వం హైదరాబాదులోని జాతీయ క్రీడలలో పాల్గొన్న విద్యార్థులకు, క్రీడాకారులకు ఆహారం, ఇతర ఆతిథ్యాన్ని ఇచ్చిన విషయం వాస్తవమేనా? అయితే, అందుకు సంబంధించిన వివరాలు ఏమిటి? ఖర్చుచేసిన మొత్తం ఎంత?

ఇ) ఈ కార్యం నిమిత్తం కాంట్రాక్టరును ఎంపికచేయడానికి పాటించిన విధానం, అందుకోసం ఆఫరుచేసిన రేట్లు ఏమిటి?

ఈ) ఏవేని అధిక చెల్లింపులను చేయడం జరిగిందా? అయితే, అందుకుగల కారణాలు ఏమిటి?

**క్రీడలు, యువజన సర్వీసులశాఖామంత్రి (శ్రీ పి. రాములు):**

అ) ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన 32వ జాతీయక్రీడలకు రూ.48.76 కోట్ల మొత్తాన్ని కేటాయించడమయినది. జాతీయక్రీడలపై రూ.26.69 కోట్ల తాత్కాలిక వ్యయం అయినది. స్పాన్సర్‌షిప్‌ద్వారా రూ.10.57 కోట్లు, అడ్వర్టైజ్‌మెంట్ల ద్వారా రూ.27 లక్షల ఆదాయం చేకూరింది.

ఆ) అవునండీ. ఆ వివరాలు ఈక్రిందివిధంగా ఉన్నాయి:

1) జిల్లా విద్యాశాఖాధికారులందరినీ వారికి తెలియచేసిన తేదీలలో వారివారి జిల్లాలనుండి 450 మంది పిల్లలను గుర్తించి పంపవలసినదిగా కోరడటం జరిగింది. హైదరాబాదు, రంగారెడ్డి, విశాఖపట్టణం జిల్లాలలో ప్రతి జిల్లానుండి 2002, డిసెంబర్ 14వ తేదీనుండి 21వ తేదీవరకు ప్రతిరోజు 5000 మంది పిల్లల చొప్పున పంపవలసినదిగా కోరడం జరిగింది.

2) ప్రతి బస్సులో 45 మంది పిల్లలను పంపాలి. అందుచేత 450 వంది పిల్లలను పంపడానికి ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. నుండి 10 బసస్సలను అద్దెకు తీసుకోవటం జరిగింది.

3) ప్రతి బస్సులో ప్రతి 15 మందికి ఒక టీచరు ఉన్నారు. అంటే 45 మంది పిల్లలతో ప్రతి బస్సులో ముగ్గురు టీచర్లు వెంట ఉన్నారు.

4) 10 బస్సుల సమూహంలో పిల్లల వెంబడి డెప్యూటి విద్యాశాఖాధికారి/ పాఠశాలల డెప్యూటి ఇన్‌స్పెక్టర్ / మండల విద్యాధికారులు / ప్రధానోపాధ్యాయుల కేడర్‌లో ఇద్దరు అధికారులు ఉంటారు.

5) ప్రతి జిల్లానుండి 10 బస్సుల సమూహం వెంట ఉండే ఒక అధికారి, జిల్లాలతో సమన్వయం కలిగి ఉండేందుకు సెల్‌ఫోన్‌ను కలిగి ఉంటారు.

6) జిల్లా పేరును ప్రముఖంగా ప్రదర్శిస్తూ బస్సులకు బ్యానర్లను ఏర్పాటుచేయటం జరిగింది. 32వ జాతీయక్రీడలు, 2002, హైదరాబాదు అనే విషయాన్ని వ్రాయడమయినది.

7) 450 మంది పిల్లలందరికీ, వారితోపాటు ఉన్న టీచర్లు, అధికార్లకు గుర్తింపుకార్డులను జారీచేయడమైనది.

ఈ విషయంలో విద్యార్థులకు ఆహార ఏర్పాట్ల కోసం రూ.72,48,800లకు అదనంగా రూ.4,18,288 మొత్తం ఖర్చుచేయటం జరిగింది.

ఇ) వార్తాపత్రికలలో అడ్వర్‌టైజ్‌మెంట్లద్వారా టెండర్లను కోరడం జరిగింది. అవసరమైన వస్తువులను, సర్వీసులను సేకరించటానికి ప్రత్యేక టెండరు, కమిటీలను ఏర్పాటుచేయటం జరిగింది. కాంట్రాక్టరుకు ఇచ్చిన రేట్లు ఈవిధంగా ఉన్నాయి.

1) ఆహారం --- ఒక్కొక్కరిక రోజుకు రూ.225 చొప్పున
2) మంచాలు --- ఒక్కొక్క మంచానికి రోజుకు రూ.43 చొప్పున
3) పరుపులు --- ఒక్కొక్క పరుపుకు రోజుకు రూ.17.56 చొప్పున
4) పిల్లోస్ --- పీస్ ఒక్కింటికి రోజుకు రూ.1.25 చొప్పున
5) పిల్లో కవర్ --- కవర్ ఒక్కింటికి రోజుకు రూ.1.60 చొప్పున
6) బెడ్‌షీట్ --- బెడ్‌షీట్ ఒక్కింటికి రోజుకు రూ.4.85 చొప్పున
7) బ్లాంకెట్ --- బ్లాంకెట్ ఒక్కింటికి రోజుకు రూ.6.00 చొప్పున
8) డర్రీ --- డర్రీ ఒక్కింటికి రోజుకు రూ.16 చొప్పున
9) గీజర్లు --- ఒక్కొక్కదానికి కొనుగోలుధర రూ.3,250 (స్థాపన, నిర్వహణ, తొలగించడంతోపాటు)
10) సీలింగ్‌ఫ్యాన్లు --- ఒక్కొక్క ఫ్యానుకు రూ.12.50 చొప్పున

ఈ) ఎట్టి అధికా చెల్లింపులను చేయలేదు.
ఉ.10.10

డా.ఎమ్.వి.మైసూరా రెడ్డిః మేడమ్ స్పీకర్, నేను ఈ ప్రశ్న గురించి అడగడం లేదు. కాని మంత్రి గారు ఇచ్చిన ఆన్సర్ తెలుగు ప్రతిలో ఒక అర్థం వచ్చేలా వుంది. ఇంగ్లీష్ వర్షన్‌లో ఇంకొక అర్థం వచ్చేలా వుంది. తెలుగు వర్షన్‌లోని మూడో పేజీలో విద్యార్థులకు ఆహార ఏర్పాట్ల కోసం రూ.72,48,800/-లకు అదనంగా రూ.4,18,288/-లు మొత్తం ఖర్చుచేయటం జరిగింది. అని వుంది. ఇంగ్లీష్ వర్షన్‌లో amount spent in this regard is Rs.4,32,82,288/& excluding Rs.72,48,800/& అని వుంది. ఏది కరెక్టో చెప్పమని మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ పి.రాములుః అధ్యక్షా, ఈ హాస్పిటాలిటీకమిటీకి మొత్తం రు. 4 కోట్ల66 లక్షల, 43 వేల 613/-లు ఖర్చయింది.

డా.ఎమ్.వి.మైసూరా రెడ్డిః మేడమ్, అంటే ఇంగ్లీష్ వర్షన్ తప్పు అనే కదా? ఇంగ్లీష్ వర్షన్‌లో excluded అని వుంది. తెలుగు వర్షన్‌లో అదనంగా అని వుంది. ఏ సమాధానాన్ని పరిగణనలోకి తీసుకోమంటారు?

శ్రీ పి.రాములుః అధ్యక్షా, మొత్తం నేషనల్ గేమ్స్ కాండక్ట్ చేయడానికి 13 సబ్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఒక్కొక్క సబ్ కమిటీకి మొత్తం ఖర్చు....

మేడమ్ స్పీకర్ః మినిస్టర్ గారూ, వారడిగేది which one is correct, whether English or Telugu?

శ్రీ పి.రాములుః అధ్యక్షా,  తెలుగులో ఇచ్చిందే కరెక్ట్. గౌ.సభ్యులు దయచేసి తెలుగులో ఇచ్చిన వివరాలను పరిగణనలోకి తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, మంత్రి గారి సమాధానంలోనే కాంట్రడిక్షన్ వుంది. డి. ప్రశ్నకు సమాధానంగా ఎట్టి అధిక చెల్లింపులు చేయలేదన్నారు. కాని ఎక్కువ చెల్లింపులు చేశారు. ఎలాగంటే కాలిక్యులేషన్స్ అయినా తప్పు వుండాలి, లేకపోతే ఎక్కువ చెల్లింపులయినా చేసి వుండాలి. ఎందుకంటే జిల్లా నుండి ఐదువేల మంది విద్యార్థులను ఈ క్రీడలను తిలకించడానికి తరలించామంటున్నారు.అలా తరలించిన  ఒక్కొక్క విద్యార్థికి ప్రతి రోజూ రు.225/-లు ఖర్చు పెట్టామంటున్నారు. కాబట్టి ఆ విధంగా చూసినా  ఒక్కొక్క జిల్లా నుండి ఐదువేల మంది చొప్పున మొత్తం ఒక లక్షా, 71 వేల మంది విద్యార్థులనుతరలించారనుకుందామన్నా మంటున్నా అంతమందికి  రు.3 కోట్ల, 94 లక్షలు ఖర్చవుతుంది. అలా కాకుండా రు.72 లక్షల 48 వేల 800/-లకు అదనంగా రు. 4 కోట్లా32 లక్షల 18 వేల 025/-లు అంటే సుమారుగా రు.5 కోట్లు అదనం అయింది. అంటే  మీ కాలికులేషన్ ప్రకారం ఎక్కువ చెల్లించినట్లు కనపడుతున్నది. మీరేమో చెల్లించలేదని చెబుతున్నారు. ముఖ్యమంత్రి గారు ఈ జాతీయ క్రీడలకు రు.150 కోట్లు ఖర్చు పెడుతున్నామని అనేక వార్తా పత్రికలలో అనేక రకాలుగా వార్తలొచ్చాయి. మరి ముఖ్య మంత్రి గారు చెప్పినవిధంగా ఖర్చు  రు.150 కోట్లవుతుంది. మరి మీరు ఖర్చు పెట్టిన మొత్తం చూస్తే 75 కోట్ల 45 లక్షలు వస్తుంది. అంటే ముఖ్యమంత్రి గారు ఖర్చు పెట్టింది వేరే... మీరు ఖర్చు పెట్టింది వేరేనా? ముఖ్యమంత్రి గారు చెప్పింది తప్పా లేక మీరు చెప్పింది తప్పా? ఏది కరెక్టో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పి.రాములుః అధ్యక్షా, గౌ.సభ్యులు నరసింహయ్య గారు సరిగా అర్థం చేసుకోలేదు. విద్యార్థులకు ప్రత్యేకంగా, పార్టిసిపెంట్స్‌కు ప్రత్యేకంగా ఖర్చు చేయడం జరిగింది. విద్యార్థులకు ప్రతి రోజూ ఉదయం బ్రేక్ ఫాస్ట్‌కోసం రు.20/-లు, మధ్యాహ్నం లంచ్‌కు రు.30/-లు, రాత్రి డిన్నర్‌కు రు.30/-ల చొప్పున జిల్లాల నుండి వచ్చిన 1,20,329 మంది విద్యార్థులకు ఆ విధంగా ఖర్చు చేయడం జరిగింది. దీనికి మాత్రమే రు.72,48,800/-లు  ఖర్చయింది. అదేవిధంగా పార్టిసిపెంట్స్ఎవరైతే వున్నారో వారికి మనం అదనంగా ఖర్చు చేయడం జరిగింది.  ఆ పార్టిసిపెంట్స్‌కు రు.1,78, 74,675/-లుఖర్చు పెట్టడం జరిగింది. విద్యార్థులకు, అదేవిధంగా  పార్టిసిపెంట్స్ వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన  ప్లేయర్స్‌కుఅదనంగా ఖర్చు పెట్టడం జరిగింది. ఈ విధంగా విద్యార్థులకు, ప్లేయర్స్‌కు సెపరేట్‌గా చెప్పడం జరిగింది.

శ్రీ నోముల నర్సింహయ్యః  మంత్రి గారు లెక్కలు కూడా తప్పు చెబితే ఎలా మేడమ్? మేము చెప్పినట్లు 1 లక్షా 71 వేల మంది విద్యార్థులకు లెక్కేస్తే రు.3 కోట్ల 94 లక్షలు అయింది. పోనీ వారు చెప్పినట్లు 1 లక్షా 21 వేల మంది విద్యార్థులకు లెక్కేసినా రు.3 కోట్లకు తగ్గాలి. మరి రు.5 కోట్లు ఎందుకు వచ్చింది? మీరు చెబుతున్న వాటికి మీరు ఖర్చు పెట్టారు. అందులో తప్పు లేదు. కాని ఇంకోవైపున ముఖ్యమంత్రి గారురు.150 కోట్లని చెప్పారు. మరి ఇదంతా మంత్రి గారికి తెలుసని నేననుకోను.

శ్రీ పి.రాములుః అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు చెప్పింది ఈ జాతీయక్రీడల కోసంహైదరాబాదు నగరంలో క్రీడా ప్రాంగణాల కోసం, 8 అంతర్జాతీయస్థాయి గల  స్టాండర్డ్స్‌తో నిర్మాణమయ్యే స్టేడియాల కోసం చెప్పడం జరిగింది. అయితే వారడిగిన ప్రశ్న క్రీడలలో భోజన ఖర్చుల గురించి.  ఈనాడు రాష్ట్రప్రభుత్వం క్రీడా స్ఫూర్తితో ముందుకుపోతున్నది. రాష్ట్రాన్ని క్రీడలలో ముందుకు తీసుకురావడం కోసం ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు, ఆ వివరాలు కూడా చెప్పడానికి సిద్ధంగా వున్నాము.

శ్రీ  నోముల నర్సింహయ్యః మేడమ్, నేను స్పష్టంగా అడిగాను. వారు మరోవైపుకు వెళ్లారు. మీరు చెప్పిన ప్రకారమే రు.3 కోట్ల పైచిలుకు అయ్యేబదులు రు.5 కోట్ల పైచిలుకు అయ్యింది. ఎందుకయ్యిందో చెప్పమంటే...వేరే విషయాలన్నీ చెబుతున్నారు.

శ్రీ పి.రాములుః అధ్యక్షా, నేను కరెక్టే చెప్పాను. క్రీడలను తిలకించడం కోసం జిల్లాల నుండి వచ్చిన విద్యార్థుల కోసం రు.72,48,800/-లు ఖర్చు పెట్టడం జరిగింది. అదేవిధంగా ఎవరైతే ఇతర రాష్ట్రాల నుండి ప్లేయర్స్ వచ్చారో వారు 79,443 మందికి రు.1,78,74,675/-లు ఖర్చయింది. ఆవిధంగా మొత్తం అమౌంట్‌నుహాస్పిటాలిటీ కమిటీ ఖర్చు చేయడం జరిగింది. వీటన్నిటిని టెండర్లు పిలవడం ద్వారా ఖర్చు చేయడం జరిగింది. వాటికి సంబంధించిన వివరాలన్నిటినీ చెప్పడానికి మేము సిద్ధంగా వున్నాము.

ఉ.10.20

శ్రీ నోముల నరసింహయ్యః అధ్యక్షా, తమరి ద్వారా మనవి చేసిన విషయం గురించి చెప్పకుండా కావాలంటే అన్ని వివరాలు అందజేస్తామని మంత్రిగారు అంటున్నారు. వాస్తవంగా రూ. 3కోట్లు కావలసింది రూ. 5 కోట్లు ఏవిధంగా అయిదంటే దానికి వివరాలు చెప్పడం లేదు. అన్నీ తప్పులు తడికెలే చెబుతున్నారు. అప్పులు చేసి, అరువు ఆటగాళ్లను తీసుకొచ్చి అటలు ఆడించారు. మేము స్పెసిఫిక్‌గా అడిగిన దానికి సరైన మంత్రిగారు సరైన వివరణ ఇవ్వనందుకు మా సిపిఐ(ఎం) పార్టీ తరపున ప్రొటెస్ట్ చేస్తున్నాం .

## పాలేరు రిజర్వాయరు నుండి సూర్యాపేట నియోజక వర్గం ప్రాంతానికి త్రాగునీరు

**స్వల్ప వ్యవధి ప్రశ్న నెం .90-ఎ( 7614-హెచ్)**

**శ్రీ డి . గోపాల్ (సూర్యాపేట్)**- గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) పాలేరు రిజర్వాయరు నీటితో సూర్యాపేట నియోజకవర్గానికి త్రాగునీటి పథకాన్ని మంజూరు చేయవలసిందిగా గతంలో అనేక సార్లు విజ్ఞప్తి చేసిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే జాప్యానికి గల కారణాలేమిటి?

**శ్రీ ఎన్. జనార్థన్ రెడ్డిః**

అ) సూర్యాపేట శాసనసభ్యులు శ్రీ డి. గోపాల్‌గారు పాలేరు రిజర్వాయరు వనరుగా నీటి సరఫరా పథకం కోసం విజ్ఞప్తి చేశారు.

ఆ) నల్గొండ జిల్లా, సూర్యాపేట ప్రాంతంలోని 99 జనవాసాలకు త్రాగునీటి సరఫరాను సమకూర్చేందుకు ఒక ప్రాజెక్టు ప్రతిపాదనను తయారుచేయడం జరిగింది. ఇది పరిశీలనలో వుంది.

శ్రీ డి. గోపాల్ః అధ్యక్షా, ఇది రెండు లక్షల గ్రామ ప్రజలకు సంబంధించిన సమస్య . గత ఐదు సంవత్సరాలుగా నా నియోజకవర్గంలో త్రాగునీటి వసతి లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ స్కీము కు సంబంధించి ఆరు సంవత్సరాల క్రితమే సర్వే చేయడం జరిగింది. దీని విషయమై జిల్లాప రిషత్ నుంచి డిఆర్‌డిఏ ద్వారా ఏకగ్రీవంగా తీర్మానం చేసి ప్రభుత్వానికి కూడా పంపడం జరిగింది. తమరిద్వారా కూడా ఈ స్కీము గురించి ప్రభుత్వానికి చాలా సార్లు మనవి చేయడం జరిగింది. సూర్యాపేట పట్టణానికి మంచినీటి వసతి లేదు. దీంతోబాటు మోతె, ఆత్మకూరు మొదలైన మూడు మండలాలకు

కూడా పాలేరు రిజర్వాయరు నుంచి మంచినీటి పథకాన్ని అమలుచేస్తే బాగుంటుంది. రూ. 18కోట్లకు మున్సిపాలిటీ ఈ స్కీమును మంజూరు చేయడం జరిగింది. తన వంతుగా పంచాయతీరాజ్ కూడా కొంత ఎమౌంటును శాంక్షన్ చేస్తే, పాలేరు రిజర్వాయరు నుంచి సూర్యాపేట పట్టణానికి, అదే విధంగా ఆ మూడు మండలాలకు మంచినీరు వచ్చే అవకాశం వుంది. కావున మంత్రిగారు దయచేసి ఈ విషయంలో తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః అధ్యక్షా, సూర్యాపేట మున్సిపాలిటీలో వున్న లక్షల మంది జనాభా ఈ త్రాగునీటి ఎద్దడితో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. నాగార్జున సాగర్ నుంచి సూర్యాపేట టౌన్‌కు నీళ్లు తీసుకరావడానికి 1997లో ఒక స్కీము శాంక్షన్ అయి స్టార్ట్ అయింది. దానికి సంబంధించి అంతా చేశారు. అక్కడ వుండే యూజర్స్ అసోసియేషన్ నుంచి కూడా క్లియరెన్స్ తెచ్చుకున్నారు. దీనికి హడ్కో కూడా రూ. 15కోట్లు శాంక్షన్ చేసి అందులో రూ. 3కోట్లు రిలీజ్ చేసింది. ఆ తర్వాత రిజర్వాయర్ కట్టడానికి ల్యాండ్‌ను అక్వైర్ చేసి, సైట్‌ను క్లియర్‌ను చేసి హ్యాండోవర్ చేశారు. తర్వాత అది కాదని చెప్పి, దూరం నుంచి తీసుకోవాలనే ప్రయత్నం చేశారు. ప్రభుత్వం దాని మీద ఒక టెక్నికల్ కమిటీని కూడా వేసింది. నాగార్జున సాగర్ నుంచే నీళ్లు తేవాలని రెండు, మూడు సార్లు ఆలోచన చేసి కమిటి ఫైనలైజ్ చేసింది. కాబట్టి సూర్యాపేట మున్సిపాలిటీ ప్రజలకు త్వరగా నీళ్లిచ్చే దీన్ని వెంటనే ఇంప్లిమెంటు చేయాలి. దీని విషయంలో ఎటువంటి చర్యలు తీసుకున్నారో చెప్పాలి. రిలీజ్ అయిన రూ. 3కోట్లు మురిగిపోతున్నాయి. అక్కడ ప్రాజెక్టు కాస్ట్ పెరిగిపోతోంది. కాబట్టి దాని గురించి ఆలోచించండి.

శ్రీ డి. గోపాల్ః స్పీకర్ మేడమ్, గౌరవ సభ్యులు చెప్పినట్లుగా గతంలో ఒక కమిటి వేయడం జరిగింది. సాగర్ లెఫ్ట్ కెనాల్ నుంచి నీళ్లు తేవడం కుదరని ప్రభుత్వం ఆ ప్రతిపాదనను రెజెక్ట్ చేసింది. అదే విధంగా మూసీ నుంచి మంచి నీళ్లు తేవడం కూడా వీలు కాదని చెప్పడం జరిగింది. నాగార్జున సాగర్ నీళ్లు పాలేరు రిజర్వాయర్‌లో ఎప్పుడూ వుంటుంది. ఎండాకాలంలో కూడా అక్కడ నీరు వుంటుంది. హైదరాబాదు నుంచి మూసీలో కలుషితమైన నీరు వస్తోంది కాబట్టి అది త్రాగునీటికి పనికి రాదు. సూర్యాపేట మున్సిపాలిటీలో ప్రజలు త్రాగు నీరు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు, భవిష్యత్తులో ఇంకా ఎక్కువ ఇబ్బందులు వస్తాయి. పాలేరు రిజర్వాయరు నుంచి సూర్యాపేటకు నీళ్లు తెస్తామని గతంలో హామీ ఇచ్చారు. కాబట్టి దయచేసి దీని గురించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ సంకినేని వెంకటేశ్వరరావు(తుంగతుర్తి)ః అధ్యక్షా, ఇది తుంగతుర్తి నియోజకర్గంలోని రెండు లక్షల జనాభాకు సంబంధించిన విషయం . పాలేరు రిజర్వాయరు నుంచి మాకు నీళ్లు ఇచ్చే విషయాన్ని మూడు సంవత్సరాల క్రితం ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకొచ్చాము. తుంగతుర్తి నియోజకవర్గంలోని 76 గ్రామాలకు పాలేరు రిజర్వాయర్ నుంచి మంచినీటిని అందించే విషయాన్ని ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకపోవడం జరిగింది. దానికి సంబంధించి ఎస్టిమేట్ కూడా చేయడం జరిగింది. రూ.64కోట్లు అవుతుందని ప్రాజెక్టు రిపోర్టు కూడా తయారుచేశారు. నాబార్డు నిధులతో ...................

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, సూర్యాపేటకు చెందిన ప్రధానమైన సమస్య ఇది. పాలేరు నుంచి మంచినీటిని తీసుకరావడానికి సర్వే చేశారు. అది కాదని మరొక వైపు నుంచి వస్తుందని చెప్పారు. మూసీ నుంచి తీసుకరావడానికి వీలు కాదని చెప్పాము. డబ్బు వున్నప్పటికీ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. సూర్యాపేట మున్సిపాలిటీ ప్రజలను ఆదుకోవడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుందో దయచేసి తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ పి. బ్రహ్మయ్య(రాజంపేట్)ః అదే సేమ్ ఇదే మాదిరిగా కడప జిల్లాలో కరువు కాటకాలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు త్రాగు నీటికి కూడా నోచుకోలేకపోతున్నారు. అన్నమయ్య ప్రాజక్టు నుంచి నీళ్లు రిలీజ్ చేయడానికి గత సంవత్సరం ప్రభుత్వాన్ని రిక్వెస్ట్ చేశాం . దానికి సంబంధించి ఏమి చర్యలు తీసుకున్నారో మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

డా. ఎన్. జనార్ధన్ రెడ్డిః అధ్యక్షా, 1999లో రూ. 36కోట్లతో 99 హేబిటేషన్స్‌కు సంబంధించి ఒర్జినల్ ఎస్టిమేట్ తయారుచేశాం . ఇప్పుడు అది రూ. 55.24 కోట్లకు పెరిగింది. ఈ రాష్ట్రంలో ఇటువంటి 156 ప్రాజెక్టులను ప్రయారిటైజ్ చేసుకోవడం జరిగింది. వీటన్నింటినీ శాంక్షన్ చేయాలనే ఉద్దేశ్యంతో వున్నాం . ఫండ్స్ ఎవైలబిలిటీ వుంటే ఖచ్చితంగా వాటిని టేకప్ చేస్తాం . సూర్యాపేట సమస్య గురించి నాకు కూడా పర్సనల్‌గా తెలుసు . పరిస్థితి చాలా ఇబ్బందికరంగా వుంది. ఈ విషయాన్ని పరిశీలించి ఏవిధంగా ఫండ్స్ ఎలోకేట్ చేయాలో ఆలోచిస్తున్నాం . సూర్యాపేట పట్టణం గురించి ఇంద్రసేనారెడ్డిగారు కూడా చెబుతున్నారు. మున్సిపల్‌శాఖా మంత్రిగారు అన్ని వివరాలు ఇప్పుడే చెప్పడానికి సిద్ధంగా వున్నారని ఆశిస్తున్నాను.

## రాష్ట్రంలో పారామెడికల్ సిబ్బంది పనితీరు పై కార్యాచరణ ప్రణాళిక

స్వల్ప వ్యవధి ప్రశ్న-70-బి(7614-జె)

సర్వశ్రీ పల్లె రఘునాథరెడ్డి (నల్లమడ)- గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) రాష్ట్రంలో పారామెడికల్ సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాలలో పర్యటిస్తూ కార్యక్రమాలు చేపడుతున్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, ఈ పద్ధతిని అమలుపరచడానికి ఏదేని కార్యాచరణ ప్రణాళిక ఉన్నదా?

**వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి(డా. కోడెల శివప్రసాదరావు):**

అ, ఆ) అవునండీ. గ్రామాలలో పర్యటిస్తూ అన్ని ఆరోగ్య కార్యక్రమాలను చేపట్టే పనిని పారా మెడికల్ సిబ్బంది అందరికీ, అంటే మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్(పురుషుడు), మల్టిపర్పస్ హెల్త్ అసిస్టెంటు (స్త్రీ) , మల్టీ పర్పస్ హెల్త్ సూపర్‌వైజర్(పురుషుడు), మల్టీ పర్పస్ హెల్త్ సూపర్‌వైజర్(స్త్రీ), మల్టీ పర్పస్ హెల్త్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్/కమ్యూనిటీ హెల్త్ ఆఫీసరుకు అప్పగించడమైంది. పర్యటన కార్యక్రమం కోసం సుమారు 5 నుంచి 12 వేల జనాభా గల 9 నుండి 10 గ్రామాలను ప్రతి మల్టిపర్పస్ హెల్త్ అసిస్టెంటు (పురుషుడు), మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంటు(స్త్రీ) కు కేటాయించడమైంది. మల్టిపర్పస్ హెల్త్ అసిస్టెంటు (పురుషుడు), మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంటు(స్త్రీ) ప్రతి నెలలో 20 రోజులు పర్యటించాల్సి ఉంటుంది. పర్యవేక్షణ జరిపి ఆరోగ్య కార్యకర్తలకు తగిన మార్గదర్శకాలను ఇచ్చే నిమిత్తం మల్టిపర్పస్ హెల్త్ సూపర్‌వైజర్(పురుషుడు), మల్టి పర్పస్ హెల్త్ సూపర్‌వైజర్(స్త్రీ), మల్టీ పర్పస్ హెల్త్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసరు/కమ్యూనిటీ హెల్త్ ఆఫీసరు, ఆ గ్రామాలను పర్యటించాల్సి వుంటుంది. పర్యవేక్షక వర్గాలు ప్రతి నెలలో 20 రోజులు పర్యటించాల్సి వుంటుంది. అంటే మల్టిపర్పస్ హెల్త్ సూపర్‌వైజర్(పురుషుడు), మల్టి పర్పస్ హెల్త్ సూపర్‌వైజర్(స్త్రీ), మల్టీ పర్పస్ హెల్త్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసరు/కమ్యూనిటీ హెల్త్ ఆఫీసరు (ఉమ్మడిగాను, వేరువేరుగాను) మల్టిపర్పస్ హెల్త్ అసిస్టెంటు (పురుషుడు), మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంటు(స్త్రీ) నిర్దిష్ట పర్యటన కార్యక్రమ ప్రణాళికలు కలిగి వుంటారు. పర్యవేక్షక వర్గాలు తమ పర్యటన కార్యక్రమాలను ముందుగా నిర్ధారించుకోవాల్సి వుంటుంది.

ఉ.10.30

గ్రామాల పర్యటిస్తూ అన్ని ఆరోగ్య కార్యక్రమాలను చేపట్టే పనిని పారా మెడికల్ సిబ్బంది అందరికి అంటే మేల్ మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెపట్స్ ఫీమేల్ మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్స్ , మేల్, ఫీమేల్ మల్టీపర్పస్ సూపర్ వైజర్స్, మల్టీ పర్పస్ హెల్త్ ఎక్సెటెన్షన్ ఆఫీసర్స్, కమ్యూనిటీ ఆఫీసర్స్‌కు అప్పగించడం జరిగింది. పర్యటన కార్యక్రమం కోసం సుమారు 5-12 వేల జనాభా

కలిగినటువంటి 9-10 గ్రామాలలో ఒక మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ మేల్, ఫీమేల్ కలిపి కేటాయించడం జరిగింది. పై ఇరువురు ప్రతి నెలలో 20 రోజులు పర్యటించవలసి వుంటుంది. వారిపై పర్యవేక్షణ జరిపి మార్గదర్శకత్వాన్ని ఇచ్చే నిమిత్తం మల్టీపర్పస్ హెల్త్ సూపర్ వైజర్స్ మేల్, ఫీమేల్ మరియు మల్టీ పర్పస్ హెల్త్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్ , కమ్యూనిటీ ఆఫీసర్స్ ఆ గ్రామాలలో పర్యటించవలసి వుంటుంది. ప్రతి నెలలో 20 రోజులు పర్యటించవలసి ఉంటుంది. అంటే మల్టీపర్పస్ హెల్త్ సూపర్ వైజర్స్ మేల్, ఫీమేల్ మరియు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ ఉమ్మడిగా, వేరు వేరుగా వీళ్లు నిర్దిష్టంగా పర్యటించవలసి వుంటుంది. పర్యటన కార్యక్రమం కలిగి వుండి పర్యవేక్షక వర్గంలో తమ పర్యటనా కార్యక్రమాలను ముందుగా నిర్ధారించుకోవలసి ఉంటుంది.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి: అధ్యక్షా, ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం పారా మెడికల్ స్టాఫ్ అంటే మేల్, ఫీమేల్ వర్కర్స్ కాని, సూపర్వు వైజర్స్ కాని వారికి నిర్దేశించిన గ్రామాలలో నివాసం ఉండాలి. కాని, చాలా చోట్ల ఆ విధంగా ఉండడం లేదు. దీని ఫలితంగా చాలా మంది పేద ప్రజలు మెరుగైన వైద్య సౌకర్యం లేకుండా చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ అమలు విషయమై ప్రభుత్వం ఏ విధమైన చర్యలు తీసుకుంటుంది? సుప్రీం కోర్టు ఆర్డర్సు ప్రకారం పారా మెడికల్ స్టాఫ్ తమకు నిర్దేశించిన గ్రామాలలో గ్రామ సర్వే చేయాలి. జనన మరణాలు కాని ఫ్యామిలీ ప్లానింగ్, మలేరియా వంటి హెల్త్ సర్వేలు చేయాలి. ఇంటి గోడల మీద సంతకం పెట్టాలి. కాని, ఇది గ్రౌండ్ లెవల్‌లో ఏ మాత్రం అమలు జరగడం లేదు. అదే విధంగా కొన్ని అసోసియేషన్లు కూడా దీనిని వ్యతిరేకిస్తుందని తెలుస్తుంది దీనిని అమలు చేయడానికి ప్రభుత్వం ఏమైన చర్యలు తీసుకుంటుందా? ఈ మధ్య మనము పత్రికలలో చూసాము పారా మెడికల్ సిబ్బంది నియామకం విషయంలో బోగస్ సర్టిఫికేట్స్ ప్రొడ్యూస్ చేశారు. ఈ బోగస్ సర్టిఫికేట్స్ produce చేసిన సంస్థలు ఎన్ని ఉన్నాయి? వాటి మీద ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటుంది? అదే విధంగా పారా మెడికల్ సిబ్బంది నియామకం విషయంలో చాలా జాప్యం జరుగుతుంది. ఈ మధ్యనే కౌన్సిలింగ్ జరిగింది. కాబట్టి మేల్ వర్కర్స్ ని ఎప్పటిలోగా నియాకం భర్తీ చేస్తారు? తరువాత 4వ ప్రశ్న ఏమిటంటే చాలా చోట్ల subseters కు స్వంత భవనాలు లేక ప్రయివేట్ బిల్డింగ్స్‌లో ఉంటున్నారు. దీని వల్ల ఆబ్బందులు చాలా మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాబట్టి స్వంత భవనాలను నిర్మించే ఆలోచన ప్రభుత్వానికి ఉందా అని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ ఆర్.సాయినాథ్ గౌడ్(గూటి): మేడమ్ స్పీకర్, ఈ సిబ్బంది గ్రామాలలో పర్యటించడం లేదు. పర్యటించినా సక్రమంగా రిపోర్ట్ తీసుకొని ఇవ్వ డం లేదు. ఇచ్చిన తరువాత దాని పైన action ఏమీ లేదు? కాబట్టి పై అధికారులను స్పందించి వాళ్లు ఏ రిపోర్ట్స్ తీసుకు వచ్చారో ఆ రిపోర్ట్స్ పైన ఏదైతే డిసీజెస్ ఉన్నాయో, దానికి ట్రీట్‌మెంట్ ఇవ్వడానికి ఎలాంటి ప్రాధాన్యం ఇవ్వాలి? అన్న దానిగురించి ప్రభుత్వం ఏవిధమైన action తీసుకుంటుందో మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి ఎ.. శారదాంబ(కళ్యాణదుర్గ్): అధ్యక్షా, ఈ పారా మెడికల్ సిబ్బంది రాష్ట్రంలోతమకు కేటాయించిన గ్రామాలలో సందర్శించి కార్య క్రమాలు చేపడుతున్నామన్న విషయం వాస్తవం అంటున్నారు. కాని, మా గ్రామాలలోనివారు సరిగా వుండడం లేదు. కనీసం నెలలో నాలుగు రోజులు కూడా గ్రామాలను సందర్శించడం లేదు. కాబట్టి దీని పైన ప్రభుత్వం వాళ్లు వారికి సరైన అవగాహన కలిగించి వారి గ్రామాలలోనే వారు నివాసం వుండేలా ఏర్పాటుచేస్తే గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండేలా చేయాలని కోరుతున్నాను. తరువాత ప్రజలకు ఏమైనా సమస్యలు వచ్చిన వెంటనే వాళ్లను కలిసి వాళ్ల యొక్క విషయాలను అర్థం చేసుకొని వాటిని సక్రమంగా నిర్వహించాలని కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య: ఈ పారా మెడికల్ సిబ్బంది గ్రామాలలో ఉన్నటువంటి జబ్బులను గాని, మలేరియా నివారణకు తరచుగా మందులు పంపిణి విషయంలో వర్కర్స్‌ను ప్రభుత్వం నియమించింది. వాళ్లతో నిత్యం అనుసంధానం చేస్తూ వన్న జబ్బులు ఏమిటిని తెలుసుకోవలసిన అవసరం కూడా వుంది. అదే విధంగా మలేరియా నివారణకు, దోమల నివారణకు spraying చేస్తున్నారు. ఇటీవల కాలంలో గ్రామీణ స్థాయిలో పనిచేస్తున్నటువంటి పారా మెడికల్ సిబ్బంది సకాలంలో పని చేయడం లేదు.

అనేక జబ్బులు వచ్చే పరిస్థితి వుంది కాబట్టి వాటిని నివారించడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటోంది? వాళ్లకు ఉన్నటువంటి సూపర్వు వైజర్స్ కాని కమ్యూనిటీ ఆఫీసర్స్ కాని పర్యవేక్షణకు 10-15 గ్రామాలకు నెలలో ఇర్వై రోజులు పర్యటిస్తున్నారని మంత్రి గారు చెబుతున్నారు. కాని వారు నెలకు ఒక్క రోజు కూడా తిరగడం లేదు. దీని వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి సంబంధిత డాక్టర్లు మరియు ఇతర స్టాఫ్ వుంటే ఈ వ్యాధులను నివారించవచ్చని కాబట్టి సరైన పర్యవేక్షణాధికారులను తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

డా. కోడెల శివప్రసాద్ రావు: అధ్యక్షా, రాష్ట్రంలో ఉన్నటువంటి ఈ పారా మెడికల్ సిబ్బంది వారికి కేటాయించినటువంటి గ్రామాలలో నెలకు రెండుసార్లు ఇంటింటికి తిరిగి గోడ పైన ఒక column పెట్టి వాళ్లు చూసినటువంటి డేట్స్‌లో రిమార్క్స్ వ్రాయడం జరుగుతుంది. వారిలో చాలామంది హెడ్‌క్వార్టర్స్‌లో ఉంటున్నారు. కొంతమంది వుండడం లేదు. అలాంటి వారిని అందరిని కూడా not only para medical staff but every employee of the Government మొత్తం పారామెడికల్ స్టాఫ్ అక్కడే వుండేలా ఏర్పాటు చేస్తాము. Supreme Court orders ప్రకారం రాష్ట్రప్రభుత్వ ప్రణాళిక ప్రకారం ఆదేశాల ప్రకారం గ్రామ స్థాయిలో పారా మెడికల్ వర్కర్స్ అనే వాళ్లు foundation. ఆరోగ్యపరంగా చూసినా, వైద్య పరంగా చూసినా, వాళ్ల యొక్క సర్వీసెస్ చాలా valuable అని మనవి చేస్తున్నాను. కమ్యూనిటీ ప్రకారంగా చూస్తే గ్రామాలలో మంచినీరు క్లోరినేషన్, మలేరియా, దోమల నివారణ మరియు ఎయిడ్స్ ప్రచారం కానివ్వండి ఈ విధంగా అనేక కార్యక్రమాలు కమ్యూనిటీ పరంగా చేయవలసి ఉంటుంది. అదే విధంగా అకడమిక్ డిసీజ్ వాటి గురించి చర్యలు తీసుకోవడం జరిగింది. స్థానికంగా వున్నటువంటి ప్రైమరీ హెల్త్ ఇచ్చి నటువంటి ఫస్ట్ ఏడ్‌ట్రీట్‌మెంట్, ఇచ్చినతరువాత ఆస్పత్రులకు పంపడం వాళ్లు చేస్తుంటారు. Individual healh needs వచ్చి నప్పుడు కూడా స్త్రీల విషయంలో ప్రెగ్నెన్సీ రాగానే బ్లడ్ టెస్టులు, యూరిన్ టెస్ట్‌లు తీసుకోమని సలహా ఇవ్వడం . అదే విధంగా ఆస్పత్రులలోనే డెలివరీ కావాలని చెప్పడం ఇలా అనేక కార్యక్రమాలు చేస్తున్నారు. మెడికల్ క్యాంప్స్ , హెల్త్ స్క్రీనింగ్ క్యాంప్స్ లాంటివి వాళ్ల చేస్తారు. మలేరియా, ట్యూబర్క్యులోసిస్, పోలియో వంటి వాటికి ఇమ్యూనైజేషన్‌ప్రకారంగా అనేక కార్యక్రమాలను చేపట్టి ప్రజలను చైతన్యవంతులను చేయడం , ఫస్ట్ ఏయిడ్ నిర్వహించడం చేస్తారు. మరికొన్ని లోటుపాట్లు కూడా వున్నాయి. వాటిని కూడా సరిదిద్దడం జరుగుతుంది. ఇప్పుడున్నటువంటి టోటల్ స్ట్రెంగ్త్ 11,565లో 7500 మంది మేల్స్ వున్నారు. దీంట్లో 2324 మేల్ వేకెన్సీస్ వున్నాయి. దీనిని భర్తీ చేయడానికి కృషి చేస్తున్నాము. 2002 ఆగష్టులో పరీక్షలు నిర్వహించారు ఈ అపాయింట్‌మెంట్ లో కొన్ని బోగస్ సంస్థలు బోగస్ సర్టిఫికేట్స్ ఇచ్చి సరైనటువంటి క్వాలిఫికేషన్సు లేని వాళ్లకు పరీక్షల ద్వారా ఉద్యోగాలు ఇస్తున్నారని తెలిసింది. తరువాత దర్యాప్తు చేయడం జరిగింది. దర్యాప్తు చేసిన తరువాత గవర్నమెంట్ ఇన్‌స్టిట్యూషన్స్ లో ఎవరైతే ట్రైనింగ్ పొందారో వాళ్లకు ఉద్యోగాలు ఇవ్వాలని బోగస్ సర్టిఫికేట్లు ప్రొడ్యూస్ చెసిన వాళ్లను ఎలిమినేట్ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అది కోర్టులో వుంది. రేపు మార్చి 3వ తేదీన కోర్టు హియరింగ్‌కు వస్తుంది. కోర్టు నిర్ణయం ప్రకారం చేస్తామని మనవి చేస్తున్నాను. తరువాత సబ్‌సెంటర్స్‌కి బిల్డింగ్స్ లేవని అన్నారు. ముందు ప్రైమరీ హెల్త్ సెంటర్స్ అన్నింటిని రాష్ట్రంలో ఉన్నటువంటి 1365 బిల్డింగ్స్ మొత్తానికి కూడా స్వంత భవనాలు ఏర్పాటు చేసి, పరికరాలు ఇచ్చి సర్వీసెస్ మెరుగుపరచడం కోసం ప్రాధాన్యత ఇస్తాము. దాని తరువాత సబ్‌సెంటర్స్ కూడా ఇంప్రూవ్ చేసి own buildings ఇస్తామని మనవి చేస్తున్నాను. అన్నిచోట్ల బ్రహ్మాండంగా పనిచేస్తున్నారని చెప్పడం లేదు. D.M & H.O వాళ్లందరితో వీడియో కాన్ఫరెన్స్, టెలి కాన్ఫరెన్స్ పెడుతున్నాము. ఏవైనా సమస్యలు వుంటే గౌరవసభ్యులు దృష్టికి తీసుకురావలసిందిగా కోరుతున్నాను. పారా మెడికల్ స్టాఫ్ తప్పకుండా గ్రామాలలోకి వెళ్లలి, ప్రజలను చైతన్యవంతులను చేయాలి. వాళ్లకు ఫస్ట్ ఎయిడ్ awareness camps, village health action plan గ్రామాలలో health awareness తీసుకురావాలని అదే విధంగా, ప్రైమరీ హెల్త్ వాళ్లకు అందించాలని చెప్పి ప్రభుత్వం వారి ద్వారా కృషి చేస్తుంది. దీనికి గౌరవ సభ్యులు సూచనలు, ఇన్ఫర్మేషన్ ఇవ్వవలిసిందిగా కోరుతూ, పని చేయని వాళ్ల మీద చర్యలు తీసుకుంటామని చెబుతున్నాను.

## జీరో అవర్

శ్రీ జె.రత్నాకర్ రావు(బుగ్గారం): అధ్యక్షా, మా నియోజక వర్గంలో ఈ మధ్య 20-21వ తేదీలలో వడగళ్ల వర్షాలు పడి నాలుగైదు గ్రామాలకు తీవ్ర పంట నష్టం జరిగింది. వాటిలో మిరపతోటలు, మొక్కజొన్న చేల రైతులకు నష్టం జరిగింది. ఈ గ్రామాలలో తాళ్లధర్మారం, చిత్రవేణిగూడెం, రేకుల పల్లి, కొలువాయి గ్రామాలకు తీవ్రంగా జరిగింది. కాబట్టి ప్రభుత్వం చర్య తీసుకోవాలని చెబుతున్నాను. రైతులకు జరిగినటువంటి నష్టాన్ని రైతు వారీగా, సర్వే వారీగా ఎంత కోల్పోయారో చూసి వెంటనే ఆమేరకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతున్నాను. అదే విధంగా ఒకవేళ వర్షాలు కురవక కరవు ఉన్నప్పటికీ కోపరేటివ్ వారు ఆ గ్రామాలకు వెళ్లి వాళ్ల మీద దాడులు చేసి నిర్బందంగా పన్ను వసూలు చేస్తున్నారు. నిన్న మంగళవారం నాడు హనుమంతరావు అనే రైతు పై దాడి చేయగా ఆయన బుధవారం నాడు వస్తానని చెప్పినా వినకపోయేసరికి ఆ రైతు గ్యాస్ నూనె పోసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. ఆ ఆత్మహత్య సందర్బంగా కోపరేటీవ్ వాళ్లు నష్టపరిహారం ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. అలాగే, ప్రభుత్వం కూడా వాళ్లకు ఏదైనా exgratia ఇవ్వవలసిందిగా తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

ఉ.10.40

మంగళవారం నాడు ఒక రైతును నిర్బంధం చేస్తే రాత్రి గ్యాస్‌నూనె పోసుకుని ఆత్మ హత్య చేసుకున్నాడు . ఆత్మ హత్య చేసుకున్న సందర్భంగా కోపరేటివ్ డిపార్టుమెంటు వారు కనీసం రు . 2 లక్షలు నష్టపరిహారం ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను . ప్రభుత్వం కూడా వారికి ఏదైనా ఎక్స్‌గ్రేషియా ఇవ్వవలసిందిగా తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను .

శ్రీ చిక్కాల రామచంద్రరావు :- నోటు చేసుకున్నాను . సంబంధిత విషయం వెరిఫై చేసి చర్య తీసుకుంటాము .

శ్రీ జె . రత్నాకరరావు :- సహకార బ్యాంకులు అప్పులను చాలా బలవంతంగా వసూలు చేస్తున్నారు . మంత్రిగారు పరిశీలిస్తామని చెప్పారు . రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు . ఎక్సుగ్రేషియా ప్రభుత్వం ప్రకటిస్తుందా లేదా?

శ్రీ ప్రేమ్‌సింగ్ రాథోడ్ (మహరాజ్‌గంజ్):- ఇది మునిసిపల్ శాఖ మంత్రిగారికి సంబంధించింది . నా కాన్‌స్టిట్యుయెన్సిలో గొడెకా కబర్ నుంచి జమ్మెరాత్ బజార్‌వరకు, ఉస్మాన్ గంజ్ నుంచి పురానాపూల్ వరకు , మొజం జాహి మార్కెట్ నుంచి పుత్లిబౌడి వరకు, కుద్బిగూడా చోట్ల రోడు వైడెనింగు చేయాల్సి వుంది . చార్మినార్ పెడస్టల్, బ్యూటిఫికేషన్ గురించి చేశారు . లింకు రోడ్సు ఉన్నాయి . అన్ని ప్రాంతాలలో రోడు వైడెనింగు చేస్తున్నారా? మూసి రివర్ సైడులో అన్ని ఎన్‌క్రోచ్‌మెంట్సు జరుగుతున్నాయి . రాత్రికి రాత్రి వేలాది లారీల మట్టిని పోసి, కబ్జా చేస్తున్నారు . ఎవరూ పట్టించుకోవడం లేదు . పెట్రోలు పంపు వస్తుంది . బస్సు అడ్డా వచ్చింది . ఎంక్రోచ్‌మెంటు చేస్తున్నారు . అక్కడ ఒక ట్రాన్సుఫారమును పెట్టి నాలాను కబ్జ చేస్తున్నారు. దయచేసి, రోడు వైడెనింగు చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను . ఎప్పుడు పూర్తి చేస్తారు?

శ్రీ బి.వి.మోహన్ రెడ్డి :- నోటు చేసుకున్నాను . దాని మీద తగిన చర్య తీసుకుంటాను .....

سید سجاد ۔ محترمہ اسپیکر صاحبہ آپ کے ذریعہ وزیر بلدی نظم و نسق کی توجہ مبذول کروانا چاہتا ہوں کہ شہر حیدرآباد و سکندرآباد میں پانی کی قلت ہے ٹینکرس میں اضافہ کرنے کا اعلان کیا گیا' بورویل میں اضافہ کرنے کا وعدہ کیا گیا سٹی ایم ایل ایز کو اس تعلق سے کوئی علم نہیں ہے۔ ایک سال کے اندر کرشنا سے پانی لانے کا وعدہ کیا گیا۔ ایک سال کے اندر پانی کیا شہر کو آئیگا ۔ حکومت سٹی کے ایم ایل ایز کو اپنے اعتماد میں نہیں لے رہی ہے۔ ہم لوگ باربار آفیسرس سے نمائندگی کر رہے ہیں وہ ٹال مٹول سے کام لے رہے ہیں۔ شہر حیدرآباد میں پانی کی کافی قلت ہے۔ ایم ایل ایز کو صبح اٹھتے ہی پانی کی طرف توجہ دینا پڑ رہا ہے۔ میں وزیر بلدیہ سے مطالبہ کرتا ہوں کہ فوری سٹی ایم ایل ایز کی ایک میٹنگ طلب کریں تاکہ معلوم ہو سکے کہ حکومت کیا اقدامات کر رہی ہے ۔

శ్రీ బి.వి. మోహన్ రెడ్డి :– నోటు చేసుకున్నాను . తగిన చర్య తీసుకుంటాను .

శ్రీ నోముల నర్సింహయ్య :– ఇది హోం మినిష్టరుగారికి సంబంధించింది . ప్రత్యేకించి నల్లచట్టాలు అమలు చేయడంలో కొంత విచక్షణ అవసరం . అనేక రకాలుగా చట్టాలు వున్నాయి . ఒకటే పోటా చట్టాన్ని అమలు చేసి, విప్లవరచయితలకు సంబంధించి అరవిందకుమార్ ను ఫిబ్రవరి 15వ తేదీన ఉదయం అరెస్టు చేశారంటున్నారు . నిషేధ పీపుల్సుకు సంబంధించి అని అలిగేషన్స్ పెడుతున్నారు . మీకు చాలా చట్టాలున్నాయి . హోం మినిష్టరుగారికి సంబంధించి పోలీసు శాఖ వుంది . ప్రజల కోసం, బాధ్యతగా పనిచేస్తామని రచయితలు చేస్తుంటె, ఒక కవిని, మీరు ఆయన దగ్గరి విప్లవ సాహిత్యం వుందని, మరొకటి అని పోటా కింద అరెస్టు చేయడం పూర్తిగా అన్యాయం . నల్ల చట్టాలను మేధావుల మీద ప్రయోగిస్తున్నారు . తప్పు వుంటె అనేక చట్టాలున్నాయి . శిక్షించండి? తెలుగు దేశం ప్రజాస్వామ్యం కోసం పుట్టిందని అప్పుడు ఎన్టి.రామారావుగారు చెప్పారు . ఆ వారసత్వం అయితే ఈ రకంగా చేయడానికి వీలు లేదు . చట్టాలను అమలు చేయడంలో విచక్షణతో అమలు చేయాలి . న్యాయంగా చేయాలి . జర్నలిస్టులు వున్నారు . మీడియా ద్వారా చూపుతున్నారు . వారిని కూడా అరెస్టు చేయడానికి వీలు వుంటుంది . అప్పుడప్పుడు వాస్తవాలను అర్థం చేసుకుని మీరు ఈ చట్టాలను ప్రయోగించినప్పుడు విచక్షణతో చేయాలి . రామారావుగారి వారసత్వంగా వుండినట్లయితే , మీరు అమలు చేసే విషయంలో క్లారిటి రావాలని తమద్వారా కోరుతున్నాను .

శ్రీ టి . దేవేందర్ గౌడ్ :– శ్రీ నర్సింహయ్యగారు చెప్పిన విషయాన్ని నోటు చేసుకున్నాను . చట్టం నల్లదా, తెల్లదా యని కాదు . చట్టం చట్టమే . ఏమి జరిగిందో ఒకసారి కనుక్కొంటాను .

శ్రీ ఆర్.ఎస్.డి.పి . అప్పల నర్సింహ రాజు :– ఇది పురపాలక శాఖ మంత్రిగారికి సంబంధించింది . ఈ సంవత్సరం వర్షాభావం వల్ల భూగర్భజలాలు బాగా ఇంకి పోయాయి . సముద్ర తీర ప్రాంతంలో వున్న భూమిలో ఉప్పునీరు ప్రవేశించి తాగు నీరు ఉప్పునీరుగా మారుతున్నది . భీమునిపట్నంలో, విశాఖపట్నంలో చాలా చోట్ల జరుగుతున్నది . గతంలో ఏది అయితే, కోస్టల్ ఏరియలో ఏది అయితే ఉప్పునీరు రాకుండా వాల్ కట్టారు . అ గోడ పోయింది . ఉన్న వెల్స్ కూడా పూర్తిగా ఉప్పుగా మారకముందే చర్య తీసుకోవాలి . గోడ నిర్మాణం చేపట్టాలి . భూగర్భజలాలలో సముద్రపు నీరు వస్తున్నది . చెరువులలో కూడ చేరుతుంది . ఆ పరిస్థితిని అరికట్టడానికి వెంటనే ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలి – కట్ ఆఫ్ వాల్‌ను కట్టడానికి కృషిచేయాలి . రు . 30 లక్షలు ఖర్చు అవుతుంది . ఎంపి . గారు 20 లక్షలు ఇస్తున్నారు . మిగతా రు . 10 లక్షలు ప్రభుత్వం ఇచ్చి, తాగునీటి సదుపాయం కలుగచేయాలని కోరుతున్నాను .

శ్రీ బి.వి. మోహన్ రెడ్డి:– గౌరవసభ్యులు చెప్పింది నోటు చేసుకున్నాను . డిడిఆర్‌సిలో చెప్పాను . తప్పకుండా చర్య తీసుకుంటాము .

శ్రీ కె . హనుమంతరావు :– అధ్యక్షా, ఇది పంచాయతిరాజ్‌కు సంబంధించిన విషయం . తమ్మిలేరు పరివాహక ప్రాంతంలో కృష్ణపట్నం, ఇతర ప్రాంతాలకు సంబంధించి హైకోర్టు జడ్జిమెంటు ఇచ్చింది . కృష్ణా జిల్లా ఎడ్మినిస్ట్రేషన్ వారు ఆక్షన్ పెట్టారు . పశ్చిమ గోదావరి జిల్లా ఎడ్మినిస్ట్రేషన్ మాత్రం ఆక్షన్ పెట్టకుండా వేయడం జరిగింది . కృష్ణా జిల్లా ప్రాంతంలో వున్న ఇసుకను తీయడం జరుగుతోంది . రద్దు చేయవలసిందిగా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను .

డా. ఎన్ . జనార్దన్‌రెడ్డి :– నోటు చేసుకున్నాను . తగిన చర్య తీసుకుంటాము .

శ్రీ గుమ్మడి నర్సయ్య(ఎల్లందు):- అధ్యక్షా, వరంగల్లు జిల్లాలో, పాకాల, కొత్తగూడెం, దుగ్గొండి, మండలాలలో ప్రజలను మూడు నెలల నుంచి పోలీసులు వేధిస్తున్నారు .

ఉ. 10.50

తునికాకుకు సంబంధించిన సీజన్ వస్తోంది. తునికాకు యూనిట్‌కు టెండర్స్ కావాలని, మోడెం ఎక్కువగా పెట్టించాలని, రేటు పెంచాలని డిమాండ్ చేస్తూ మా పార్టీ కరపత్రం తీసింది. పంచడానికి కొత్తగూడెం, కోమట్లగూడెం ఎం.పి.టి.సి, సర్పంచ్, 12 మంది ప్రజలు పంచడానికి పోతే, కొత్తగూడెం ఎస్.ఐ వచ్చి వారిని విపరీతంగా టార్చర్ చేశారు. ఎవరి పర్మిషన్‌తో పంచుతున్నారని, హెరాస్ చేసి, వదిలిపెట్టారు. దూకొండి మండలంలో పి.డి.ఎస్, పి.వొ.ఎల్ యువజన సేవా కార్యకర్తలను పీపుల్స్ వార్‌కు చెందిన వారని, రోజూ వచ్చి ఎంఆర్‌వొ, ఎం.డి.వొ ఆఫీసులకు, పోలీస్ స్టేషన్‌కు కాపలా ఉండాలని పోలీస్ స్టేషన్‌లో పెట్టి ఇబ్బందులు పెడుతున్నారు. నేను వెళ్లాను. రైతు కూలీల సంఘం తరఫున ఫారెస్ట్ అధికారులకు మెమొరాండం ఇస్తుంటే, పర్మిషన్ తీసుకోకుండా ఇవ్వడానికి వీలు లేదని అక్కడ గల సి.ఐ గారు అంటారు. డెలిగేషన్ వెడితే ఏమవుతుంది, ఊరేగింపు కాదు కదా అంటే దానికయినా పర్మిషన్ తీసుకోవాలి అంటారు. లేకపోతే కేసు పెడతామని చెప్పి, మెమొరాండం కూడా ఇవ్వనివ్వకుండా అడ్డు చెప్పారు. ఏమయినా అంటే పై నుంచి ఆదేశాలంటారు. ఆ ఆదేశాలేమిటి? చెప్పాలి. ప్రజలను ఆదుకోడానికి చర్య తీసుకోవాలి.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: నేను వెరిఫై చేస్తాను. వారు చెప్పింది కరెక్ట్ అయితే, తప్పకుండా సరిచేస్తాను.

## అర్జీల సమర్పణ

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి: గత అసెంబ్లీలో వివిధ శాఖలకు సంబంధించి సమస్యలు చాలా చెప్పాము. వాటి విషయంలోచర్య తీసుకోలేదు. ఇప్పుడయినా తీసుకోవాలని కోరుతున్నాము.

( పిటిషన్‌ను గౌ. సభాపతికి సమర్పించారు)

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: కృష్ణా జిల్లాలో అవనిగడ్డలో రాయపాటి లక్ష్మికి సంబంధించినది.

( పిటిషన్‌ను గౌ. సభాపతికి సమర్పించారు)

శ్రీ కె. సత్యనారాయణ(సంగారెడ్డి): ఇది పంచాయతీరాజ్ శాఖకు సంబంధించిన పిటిషన్.

( పిటిషన్‌ను గౌ. సభాపతికి సమర్పించారు)

శ్రీ సున్నం రాజయ్య: మేనకుంట చెరువున కాపాడాలని కోరుతున్నాను.

( పిటిషన్‌ను గౌ. సభాపతికి సమర్పించారు)

## సంతాప ప్రతిపాదన
## మాజీ సభ్యుడు శ్రీ బండారు ప్రసాదరావు మృతి పట్ల

మేడ.మ్ స్పీకర్ః ఆంధ్ర ప్రదేశ్ మాజీ శాసన సభా సభ్యులు శ్రీ బండారు ప్రసాద రావు గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నది.

శ్రీ బండారు ప్రసాద రావుగారు 1973–83 సంవత్సరాలలో ఖమ్మం జిల్లా మధిర నియోజక వర్గమునకు శాసన సభా సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు. వీరు బడుగు వర్గాల ప్రత్యేకించి వడ్డెర కులాభివృద్ధికి ఎంతో కృషి చేశారు. వీరు తమ నియోజక వర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు.

వీరు 2002, అక్టోబర్, 20 వతేదీన మరణించారు. వీరి వయస్సు 62 సంవత్సరములు.

వీరి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషముల పాటు మౌనం పాటిద్దాము.

(సభ రెండు నిమిషాల పాటు మౌనం పాటించడం జరిగింది.)

## ప్రకటన
## 2000, క్రిమినల్ ప్రక్రియా నియమావళి (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు విషయమై భారత రాష్ట్రపతి నుండి అందిన సందేశము గురించి

MADAM SPEAKER: I am to announce to the House that under Rule 124 (1) of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I am to communicate the following message received from the President of India regarding the Code of Criminal Procedure (Andhra Pradesh Amendment) Bill, 2000 (L.A Bill No.8 of 2000) which was passed by the Andhra Pradesh Legislative Assembly and reserved by the Governor for consideration and assent of the President:

"Message dated 27th November, 2002 I, A.P.J. Abdul Kalam, Prfesident of India, having considered the Code of Criminal Procedure (Andhra Pradesh Amendment) Bill, 2000, which was reserved for my consideration under the provisions of article 200 of the Constitution of India, do hereby direct, in pursuance of the proviso to Article 201 of the Constitution of India, that the Bill be returned to the Legislature of the State of Andhra Pradesh, together with a message to reconsider it and suitably amend to provide that:-

(i) Sections 2 and 3 of the Bill may be omitted as the monetary ceiling under Sections 125 and 127 of the Code of Criminal Procedure, 1973 has been done away through the Code of Criminal Procedure (Amendment) Act, 2001; and

(ii) In Section 4 of the Bill, a provisio may be added that a mimimum period of three months should elapse from the date of request/application for compromise before a Court can accept a request

.

Sd/-

PRESIDENT OF INDIA"

Copies of the Message are placed on the Table of the Secretary for reference of members.

MADAM SPEAKER:- now tea break for ten minutes.

(the house then adjourned for tea at 10.55 a.m)

----------

**(టీ విరామానంతరం సభ తిరిగి ఉదయం గం.11.14 నిమిషములకు సమావేశమైనది)**
**(గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- 304 నోటీసులను పోస్ట్‌పోన్ చేస్తున్నాను.

## స్పెషల్ మెన్షన్

శ్రీ కె. వెంకట రెడ్డి (నల్గొండ):- అధ్యక్షా, ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా నల్గొండ జిల్లా ప్రజలకు ముఖ్యంగా మంచినీటిలో అధిక శాతం ఫ్లోరైడ్ ఉండి అనారోగ్యానికి గురవుతూ అనేక ఇబ్బందులు పడుతున్న దాని గురించి ప్రత్యేకించి చెప్పదలచుకున్నాను. నల్గొండ జిల్లాలో దాదాపు రెండు లక్షల మంది ప్రజలు ఫ్లోరైడ్ నీరు తాగి గ్రామాలలో భయంకరమైన అనారోగ్యమైన పరిస్థితి ఉంది. డాక్టర్లు చెప్పిన దాని ప్రకారం డ్రింకింగ్ వాటర్‌లో 1.5 పిపిఎమ్ కంటే అధికంగా ఉంటే చాలా

హానికరం అని చెప్పడం జరిగింది. కానీ నల్గొండ జిల్లాలో గ్రామాలలో వాటర్ టెస్ట్ చేస్తే మినిమమ్ 4.00 పిపిఎమ్ నుంచి 11 పిపిఎమ్ వరకు ఉంది. ఆ విధంగా గత్యంతరం లేని పరిస్థితిలో అదే నీళ్లు తాగుతూ ముఖ్యంగా ఎముకలు వంకర పోవడం, పళ్లు పచ్చగా అయిపోయి, నడుము వంగిపోయి అనారోగ్యాలకు గురవుతున్నారు. నల్గొండ జిల్లా గ్రామాలలోని ప్రజలు ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఫ్లోరసిస్ శాతం అధికంగా ఉంది. స్వతంత్రం వచ్చి 56 సంవత్సరాలు అయినా ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా ఎక్కడా పట్టించుకోకపోవడం చాలా దురదృష్టకరం. లాస్ట్‌కి హైకోర్టు జడ్జిమెంట్ కూడా ఇచ్చింది. ప్రభుత్వానికి నోటీసు కూడా ఇవ్వడం జరిగింది. వెంటనే మూడు నెలల్లో పోర్టబుల్ డ్రింకింగ్ వాటర్ ఇవ్వాలని హైకోర్టు చెప్పింది. ప్రభుత్వం దాని మీద చర్యలు తీసుకోలేదు. నిజంగా ఎంతో బాధాకరమైన విషయం. పోయిన సంవత్సరం ముఖ్యమంత్రి గారు అమెరికా వెళ్లినప్పుడు అక్కడ ఎన్ఆర్ఐలు ముందుకు వచ్చి ఈ విషయం పైన రిప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి గారికి సుమారు 1200 మంది ఎన్ఆర్ఐలు ఈ ప్రాజెక్టును చేపట్టాలని లెటరు ఇవ్వడం జరిగింది. కనీసం ముఖ్యమంత్రి గారు స్పందించలేదు. ముందుకు వచ్చి సహాయం చేయలేదు. ఈ పథకం పైన చలనం లేదు. ముఖ్యమంత్రి గారు పులిచింతల మీద ఎన్.ఆర్.ఐలు సపోర్టు చేస్తాము అంటే చలనం వచ్చింది. ఇది ఎయిడ్స్ కంటే భయంకరమైన వ్యాధి. ఎయిడ్స్ వస్తే ఏవిధంగా ట్రీట్‌మెంట్ లేదో ఫ్లోరోసిస్‌కు ట్రీట్‌మెంట్ లేదు. ప్రభుత్వం ఇప్పటికైనా చిత్తశుద్ధితో ఈ వ్యాధి నుంచి ప్రజలను తప్పించి కాపాడాలని కోరుతున్నాను. గత 7 సంవత్సరాల నుంచి ఈ ముఖ్యమంత్రి గారు వరల్డ్ బ్యాంక్ నుంచి రు.50 వేల కోట్లు అప్పు తెచ్చారు. దానిలో నుంచి కనీసం రు.200 కోట్లు ఖర్చు పెట్టి వీరికి మంచినీటిని అందించండి. పక్కనే కృష్ణా ఉంది. నాగార్జున సాగర్ ఉంది. పైప్‌లైన్ల ద్వారా ప్రతి గ్రామానికి మంచినీరు అందించండి.

శ్రీ కాగిత వెంకట్రావు:- మీ ప్రభుత్వాలు ఏమి చేశాయి?

శ్రీ కె. వెంకట రెడ్డి:- అదే చెప్పాను. 56 సంవత్సరాల నుంచి ఏ ప్రభుత్వమూ పట్టించుకోలేదు. 7 సంవత్సరాల నుంచీ ఈ ప్రభుత్వమూ పట్టించుకోలేదు. రు.50 వేల కోట్లు అప్పు తెచ్చారు. దానిలో రు.200 కోట్లు ఖర్చు పెట్టండి. ఇవిగో ఈ క్లిప్పింగ్స్ చూడండి. ఎవరైనా నమ్ముతారా? (కొన్ని పేపర్ కటింగ్స్‌ను చూపిస్తు) ఈమెకు 19 సంవత్సరాలు. పుట్టినప్పటి నుంచీ బెడ్ దిగలేదు. ఇంకో ఆమె. ఈమెకు 32 సంవత్సరాలు. మీరు నమ్ముతారా? 19 సంవత్సరాల అబ్బాయి. ఇతను తల్లి ఒడిలోనే ఉంటాడు. కిందకు దించే పరిస్థితి లేదు. మొత్తం తల్లే చూసుకోవాలి. ఇవన్నీ చూసి ఇప్పటికైనా ఈ ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలి. ముఖ్య మంత్రి గారు ఎప్పుడూ పచ్చదనం-పరిశుభ్రత, హైటెక్ కంప్యూటర్స్ అంటారు. ఒక్కసారి ఆ కంప్యూటర్‌లో చూసుకోమని చెప్పండి. నల్గొండ జిల్లాలో ఫ్లోరోసిస్ ఉందని దాని మీద ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని ఇది ఎయిడ్స్‌కంటే చాలా భయంకరమైన వ్యాధి అని తెలియజేస్తూ దీనిని తొలగించడానికి ముఖ్యమంత్రి గారు నిధులు మంజూరు చేయాలని కోరుతున్నాను. ఇప్పటి వరకు ప్రభుత్వం కాని, ముఖ్యమంత్రి గారు కాని, మంత్రులు కాని పట్టించుకోలేదు.

అధ్యక్షా, మీ అనుమతి లేకుండా నల్గొండ జిల్లా నుంచి తీసుకువచ్చిన వాటర్ బాటిల్‌ను ఇక్కడకు తీసుకువచ్చాను. ముందుగా మీ అనుమతి తీసుకోనందుకు క్షమించండి. దీనిలో వాటర్ ముఖ్యమంత్రి గారు తాగాలి. మంత్రులు తాగాలి. ఒక్క స్పూన్ వాటర్ తాగినా ఇమీడియట్‌గా వాంతులు అవుతాయి.

(అంతరాయం)

నేను ముందే క్షమించమని అడిగాను. నా బాధను మీకు తెలియజేయడానికే ఈ ప్రయత్నం. దీనిని ముఖ్యమంత్రి గారు ఖచ్చితంగా తాగాలి. హోమ్ మినిస్టర్ గారు కూడా తాగాలి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:– వెంకటరెడ్డి గారు ఇవ్వాళ కొత్తగా శాసన సభ్యులు అయ్యారు. 40 సంవత్సరాలు మీ కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనలో ఉంది. ముందు మీ వారికి తాగించిన తరువాత మాకు పంపించండి. ఇప్పుడు దానికి సమాధానం మా మంత్రి గారు చెబుతారు. అక్కడి పరిస్థితికి స్పందించే కనీసం మేము ఒక ప్లాన్ తయారు చేస్తున్నాము.
ఉ.11.20

డా. యన్. జనార్ధనరెడ్డి: అధ్యక్షా, గౌరవ వెంకటరెడ్డిగారు, ఫ్లోరోసిస్ గురించి హౌస్‌లో ప్రస్తావించారు.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి: సభ్యుడిని కంప్లీట్ చేయనీయండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: ఆ యిస్యూ మీద యింకా ఎంతసేపు మాట్లాడతారు?

శ్రీ కె. వెంకటరెడ్డి: అధ్యక్షా, గత 40, 50 సంవత్సరాలుగా ఏమి చేశారు? ఇప్పటికైనా కళ్లు తెరవండి. మీరు ఈ బాధ్యతనుండి తప్పించుకోలేరు. రు. 50 వేల కోట్లు అప్పు తెచ్చినవారు మా జిల్లాలో ఎందుకు చేయరు? మా జిల్లాలో నాగార్జునసాగర్ వున్నా, మంచి నీటికి నోచుకోలేకపోయాము. ఇంత అధ్వాన్న పరిస్థితి మా జిల్లాలో వుంది. దీనికి సంబంధించి రాజకీయాలకు అతీతంగా స్పందించాలి. ముఖ్యమంత్రిగారు ఎయిడ్స్ గురించి ప్రచారం చేస్తూ అసెంబ్లీలో అందరికీ కండోమ్స్ తెచ్చి యిచ్చారు. ఈ విషయం మాత్రం పట్టించుకోవడం లేదు. పోయిన మార్చ్‌లో శంఖుస్థాపన చేసిన ప్రాజెక్ట్ పనులు మరలా మార్చ్ వస్తున్నా ప్రారంభం కాలేదు. ఈ యిస్యూ చాలా సీరియస్ యిస్యూ. చివుకుల నరేంద్ర అనే యన్ఆర్ఐని తెలుగుదేశం ఎంఎల్ఏ నల్గొండ జిల్లాకు పంపించారు. బిల్‌గేట్స్ అండ్ మిలిండా ఫౌండేషన్ వారు కూడా ముందుకు వచ్చారు. అమెరికా నుండి అక్కడి సెనేట్ సభ్యుడు యన్ఆర్ఐ అయిన చివుకుల ఉపేంద్ర ముఖ్యమంత్రిని కలవడానికి ముందుకు వస్తే, రెండు రోజులు ఆయన్ను కలవడానికి తిరుగుతే అతనికి అపాయింట్‌మెంట్ కూడా యివ్వలేదు. బయటివారు సహాయం చేయడానికి ముందుకు వచ్చినా మీరు సహకరించరు. వీరు చేయరు. మేము కోరేది ఒకటే. అధ్యక్షా, ఫ్లోరోసిస్ బాధితుల ఫోటోలు, ఫ్లోరైడ్ కంటెంట్ వున్న వాటర్ తమకు పంపుతున్నాను. ఆ వాటర్ ముఖ్యమంత్రి త్రాగుతారో , మంత్రులు తాగుతారో నాకు తెలియదు. వెంటనే తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: పంపించండి.

డా. యన్. జనార్ధనరెడ్డి: గౌరవసభ్యులు వెంకటరెడ్డిగారు ఫ్లోరోసిస్ గురించి చెబుతున్నారు. నేను ఉస్మానియా మెడికల్ కాలేజ్ స్టూడెంట్‌ను. నేను చదువుకునే రోజుల్లో నల్గొండ జిల్లా నుండి ఫ్లోరోసిస్ కేసులు వచ్చేవి. ఏదో ఈ ఎనిమిది సంవత్సరాలుగా ముఖ్యమంత్రిగారో, మంత్రులో ఈ ఫ్లోరోసిస్ చేశారన్నట్లు వారు మాట్లాడడం కరెక్ట్ కాదు. వారు సమస్యను మా ముందుకు తెచ్చారు. కాకపోతే వారు సమస్యను సభ ముందుకు తీసుకువచ్చిన విధానానికి తీవ్ర అభ్యంతరం తెలియజేస్తున్నాను. ఈ ఫ్లోరోసిస్ సమస్యను గుర్తించింది చంద్రబాబు నాయుడు ప్రభుత్వమేననే విషయం మనవి చేస్తున్నాను. ఈనాడు 650 గ్రామాలకు మంచినీటిని యిచ్చి రు. 142 కోట్లతో ప్రణాళికను తయారు చేసి , రు. 30 కోట్లు విడుదల చేసింది చంద్రబాబునాయుడు ప్రభుత్వమేనని తమ ద్వారా మనవి చేస్తున్నాను . ఈనాడు నల్గొండ జిల్లాలో ఫ్లోరోసిస్‌కు సంబంధించి ఇళ్లలో వాడడం కోసం 10 వేల ఫ్లోరోసిస్ ఫిల్టర్స్‌ను డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగింది. ఇంకా అవసరం అవుతే మరిన్ని ఫిల్టర్స్ డిస్ట్రిబ్యూట్ చేయడానికి సిద్ధంగా వున్నాము. ప్రజల ఆరోగ్యానికి టాప్ ప్రయారిటీ యిస్తున్నాము. రాష్ట్రంలో మంచి నీటికి కూడా

టాప్ ప్రయారిటీ యిస్తున్నాము. కావాలంటే మంచినీటి విషయంలో చర్చిద్దాము. ఏ ప్రభుత్వం ఎంత చేసిందనేది తెలియజేయడానికి సిద్ధంగా వున్నాము. ఇటువంటి విషయాలను రాజకీయం చేయవద్దని మనవి చేస్తున్నాను. మాకూ బాధ వుంది, ఆవేదన వుంది. నల్గొండ జిల్లా ప్రజలు ఫ్లోరోసిస్‌తో బాధపడుతున్న మాట వాస్తవం . మేము మీకంటే ముందు పనులు ప్రారంభించాము. రు. 142 కోట్లు ఖర్చు చేయడానికి ఆలోచిస్తున్నాము. మొట్టమొదట రు. 30 కోట్లు, మరలా రు. 19 కోట్లు శాంక్షన్ చేయడం జరిగింది. మరిన్ని నిధులు యిస్తున్నాము. 650 గ్రామాలకు ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టు ద్వారా నాగార్జునసాగర్ నుండి వాటర్ తెచ్చి ఖచ్చితంగా ఫ్లోరైడ్ బాధితులను ఆదుకుంటామని తమ ద్వారా మనవి చేస్తున్నాను.

మిష్టర్ డెప్యూటీ స్పీకర్: ఇప్పుడు జనరల్ బడ్జెట్‌పై డిస్కషన్.

( ఇంటరప్షన్స్ )

( శ్రీ కె. వెంకటరెడ్డి తమ సీట్ వదలి పోడియం వద్దకు వచ్చారు )

శ్రీ పొన్నాల లక్ష్మయ్య(జనగాం): సంబంధింత మంత్రిగారు మేము రాజకీయం చేశామని అంటున్నారు. దానికి సమాధానం కావాలి. 20, 30 సంవత్సరాల క్రితం నీరు యింత కలుషితంగా వుందా?

మిష్టర్ డెప్యూటీ స్పీకర్: నేను చెప్పేది వినండి. స్పెషల్ మెన్షన్‌లో మీరు చెప్పిన దానికి మంత్రిగారు సమాధానం చెప్పారు. చర్య తీసుకుంటామని చెప్పారు కదా. వెళ్లి మీ సీట్‌లో కూర్చోండి.

(సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు)

మేడమ్ స్పీకర్: నేను ఎలౌ చేయను. మీరు చేస్తున్నది ప్రాపర్‌గా లేదు.

శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి: మంత్రిగారు ఎలా రియాక్టయ్యారో చూడండి.

మేడమ్ స్పీకర్: దయచేసి వినండి. మీరు స్పెషల్ మెన్షన్‌కు అవకాశం కావాలని గత రెండు రోజులుగా అడిగిన మీదట నిన్న వీలుగాక, ఈరోజు ఎలౌ చేశాను. మీరు చెప్పిన దానికి మంత్రిగారు రెస్పాండ్ అయినారు. ఇంక సమస్య ఏమిటి? నేను ఎవరినీ ఎలౌ చేయడం లేదు.

శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి: మంత్రిగారు చెప్పిన విధానం ఆబ్జెక్షనబుల్‌గా వుంది.

( శ్రీ కె. వెంకటరెడ్డి తమ స్థానానికి వెళ్లి కూర్చున్నారు)

( ఇంటరప్షన్స్)

మేడమ్ స్పీకర్: వాట్ ఈజ్ దిస్? ఇలా చేస్తే ఎలా?

శ్రీ కె. వెంకటరెడ్డి: మేడమ్ స్పీకర్, నీటిలో ఫ్లోరైడ్ కంటెంట్ 1.55 పిపియం కంటే ఎక్కువ వుంటే త్రాగకూడదని డాక్టర్స్ చెబుతున్నారు. ఈ ప్రాంతంలో నీటిని టెస్ట్ చేసినప్పుడు 4 పిపియం నుండి 9 పిపియం వరకు వున్నట్లుగా తేలింది. ఇంత శాతం ఫ్లోరిన్ కంటెంట్ సౌత్ ఆఫ్రికాలో ఒక చోట మాత్రమే వుంది. వెంటనే డ్రింకింగ్ వాటర్ అరేంజ్ చేయవలసిందిగా తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఎప్పటిలోగా ఈ గ్రామాల వారికి ఫ్లోరిన్ లేని నీటిని త్రాగిస్తారు? యన్ఆర్ఐలు కూడా ముందుకు వస్తున్నారు. దాన్ని కూడా కన్సిడరేషన్‌లోకి తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ యన్. జనార్ధనరెడ్డి: టెండర్స్ పిలిచిన తరువాత కోర్టుకు వెళ్లడం జరిగింది. కోర్టు ద్వారా సెటిల్ అయి నెలా పదిహేను రోజులు అయింది. ఆలశ్యం చేయకుండా, పండుగ అని కూడా చూడకుండా , పనులు ప్రారంభించడం జరిగింది. మాకు కూడా బాధ వుంది. ప్రభుత్వ కన్సెర్న్ వుంది. ఇక్కడ సభలో వున్న వారందరి కంటే మాకు ఎక్కువ బాధ్యత వుంది. గౌరవ సభ్యులను అర్థం చేసుకోవలసిందిగా కోరుతున్నాను. ఖచ్చితంగా ఆ గ్రామాల ప్రజలను ఆదుకోవడం కోసం తగు చర్యలు తీసుకుంటాము. ఇంకా అవసరమైనన్ని ఫిల్టర్స్ డిస్ట్రిబ్యూట్ చేయడానికి సిద్ధంగా వున్నాము.

మేడమ్ స్పీకర్: వాటర్ బాటిల్ నా పర్మిషన్ లేకుండా హౌస్‌లోకి ఎలా తీసుకువచ్చారు? ఇది మంచి పద్ధతి కాదు.
ఉ.11.30

## 2003-2004 సం.వార్షిక ఆదాయ వ్యయ పట్టిక
### (సాధారణ చర్చ)

డా. కె. హరిబాబు:- అధ్యక్షా, మన ఆర్థిక శాఖా మంత్రి గారు 2003-2004 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను సుమారు రు.43,480 కోట్ల ఖర్చుతో, ప్రతిపాదనలతో శాసన సభ ముందు ఉంచారు. శాసన సభలో ఈ బడ్జెటును ప్రవేశ పెట్టక ముందు బడ్జెటు ముసాయిదా రూపంలో ప్రజల ముందు ఉంచి ప్రజల ప్రతిస్పందనను ఆహ్వానించడం వివిధ వర్గాల నుంచి వారి అభిప్రాయాలను ప్రోది చేసి, వివిధ శాఖలకు కేటాయింపులు చేసే ఒక వినూత్న పద్ధతిలో బడ్జెటును ప్రతిపాదిస్తున్నామని గౌరవ ఆర్థిక శాఖా మంత్రి గారు చెప్పారు.

### (మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ఇన్ ది చైర్)

ఇది చాలా సంతోషం. ఇది ఒక విధంగా నూతన ప్రక్రియ. ఎందుకంటే అనేక సంవత్సరాలుగా ఈ దేశంలో బడ్జెటు ప్రతిపాదించేటప్పుడు శాసన సభలో కాని, పార్లమెంటులో కాని ఒకే ఒక్క వార్త చదువుతుంటాము. అదేమంటే బడ్జెటు పత్రాలు లీక్ అయ్యాయి, ఆర్థిక మంత్రి గారు రాజీనామా చేయాలి అన్నటువంటిది ప్రతి సంవత్సరం చదువుతుంటాము. బడ్జెటు అంటే రహస్య పత్రం అది బయటకు తెలియకూడదు, దానిని ఎవరూ చూడకూడదు అన్నటువంటి అభిప్రాయాలు మన దేశంలో చాలా ఉన్నాయి. అటువంటి అభిప్రాయాలు సరైనవి కావని, బడ్జెటు గురించి ప్రజల అభిప్రాయాలు తెలుసుకోవడం మంచిది అన్న ఆలోచనతో ఈ విధంగా అభిప్రాయాలు సేకరించడానికి ప్రజల ముందు బడ్జెటు ముసాయిదాను ఉంచి, వారి అభిప్రాయాలను తెలుసుకుని వాటిని పొందుపరచి బడ్జెటు తయారు చేసే ప్రక్రియను మేము మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నాము. బడ్జెటును ప్రతిపాదించినప్పుడు బడ్జెటు మీద చర్చ జరిగినప్పుడు ప్రతి ఒక్కరు కూడా ప్రతి శాఖను తీసుకుని ఈ శాఖకు కేటాయించిన నిధులు సరిపోవడం లేదు, మరికొన్ని నిధులను కేటాయించాలి అన్న డిమాండ్‌తో మేము అందరమూ కూడా మాట్లాడడం జరుగుతుంది. కాని ఆర్థిక మంత్రి గారికి కొన్ని పరిమితులు ఉంటాయి. ఉన్న డబ్బు కొంచమే. వాటిని ఏ విధంగా సమతుల్యంతో

అన్ని శాఖల మధ్య ఏ విధంగా పంచాలన్న ఆలోచనతో నిధులను వచ్చిన ఆదాయ వనరులను వివిధ శాఖల మధ్య పంచే ప్రక్రియ ఇవాళ బడ్జెట్ రూపంగా తీసుకుంటున్నాము.

అధ్యక్షా, ఈ విషయంలో నేను మీ ముందు ఉంచదలచుకున్న విషయం అతి ముఖ్యమైనది. శాసనసభలో బడ్జెట్ సమావేశాలను ఏ లక్ష్యం కోసం ఏర్పాటు చేసుకున్నామో, ఆ లక్ష్యం వివిధ కారణాల వల్ల నెరవేరడం లేదు. బడ్జెట్ మీద చర్చ విపులంగా, వివరంగా జరగడం లేదు. వివిధ శాఖల పద్దుల మీద మనకు చర్చించే అవకాశం రావడం లేదు. అనేక శాఖల పద్దులు మనము చర్చించకుండానే గిలిటన్‌లో ఆమోదం పొందినట్లుగా మనము ఆమోద ముద్ర వేస్తున్నాము. ఈ విధానం మారాలంటే శాసనసభలో అన్ని శాఖల పద్దులు వివరమైన రీతిలో చర్చ జరగాలంటే ఇవ్వాళ మనము సమావేశం అవుతున్న రోజులలో సాధ్యమయ్యే పరిస్థితి కాదు. దీనికి రెండు మార్గాలను సూచిస్తున్నాను. రాష్ట్ర బడ్జెటు మీద సవివరమైన చర్చ జరిగి అన్ని శాఖల యొక్క పద్దులు శాసనసభ యొక్క స్క్రుటినీ క్రింద వచ్చేలాగా చేయాలంటే అన్ని శాఖల మీద చర్చ పూర్తి అయ్యే వరకూ శాసనసభ సమావేం కావడం ఒకటి. ఈరోజు దానిలో భాగంగా శాసనసభ సమావేశ కాలాన్ని పెంచుకోవడం, ఎక్కువ రోజులు సమావేశం కావడం ఒక మార్గం . ఒకవేళ ఏదైనా కారణంతో ఎక్కువ రోజులు మనము సమావేశం కావడం కష్టం అనే భావం ఉన్నప్పుడు రెండవ మార్గం నేను సూచిస్తున్నాను. ఇది వివిధ శాఖల పద్దులను చర్చించడం కోసం ఆయా అంశాల మీద ఆసక్తి కలిగిన శాసనసభ్యులతో ప్రతి శాఖకు మీరు ఒక స్టాండింగ్ కమిటీని ఏర్పాటు చేయండి. ఆ స్టాండింగ్ కమిటీ ద్వారా ప్రతి శాఖ పద్దులను చర్చించే అవకాశం కల్పించండి. ఈ కమిటీలు ఏర్పాటు చేయడం వల్ల చాలా ఉపయోగం ఉంటుంది. నేను గత మూడు సంవత్సరాలుగా ఎస్టిమేట్స్ కమిటీలో, పి.ఎ.సి లో సభ్యుడిగా వున్నాను. ఈ కమిటీలలో శాసనసభలో కంటే చాలా అర్థవంతమైన చర్చలు జరుగుతాయి. ఎందుకంటే ఆ కమిటీల ముందు టివి కెమేరాలు వుండవు . పత్రికాప్రతినిధులను ఆహ్వానించరు. ప్రజలకు కనబడడం కోసం మాట్లాడే విధానం వుండదు. పార్టీలకు అతీతంగా, రాజకీయాలకు అతీతంగా ఆయా అంశాల మీద మాట్లాడే అవకాశం శాసనసభ్యులకు ఎక్కడైనా వుంది అంటే అది కమిటీలలోనే జరుగుతుంది. కాబట్టి ఇవాళ వున్న పరిస్థితులలో అన్ని శాఖల పద్దుల మీద అర్థవంతమైన చర్చలు జరగాలంటే ఆయా శాఖలకు సంబంధించిన స్టాండింగ్ కమిటీలు ఏర్పాటు చేసినట్లయితే ఆ కమిటీలలో ఆ శాఖ పద్దుల మీద సవివరంగా చర్చించే అవకాశం ఉంటుంది. బడ్జెట్‌లో డిమాండ్స్ మీద శాసనసభ్యులకు సమగ్రమైన చర్చ జరిగే అవకాశం కల్పించాలంటే రెండవ మార్గంగా స్టాండింగ్ కమిటీలను ఏర్పాటు చేయాలని సూచిస్తున్నాను. అధ్యక్షా, నాకు ఇంకొక అనుమానం కూడా వస్తూ వుంటుంది. ఎవరు మాట్లాడినా శాసనసభ్యులు పాలసీ మేకర్స్ అంటున్నారు. విధాన నిర్ణేతలు అంటున్నారు. నేను అప్పుడప్పుడు ఆలోచిస్తుంటాను. ఈ రాష్ట్రాన్ని నడిపే విధంగా నిర్ణయాలు చేసే వారము మేము. రాష్ట్రప్రభుత్వం లేకపోతే ప్రభుత్వం చేసే నిర్ణయాలలో ఒక శాసనసభ్యునిగా నాకు వ్యక్తిగతంగా ఎక్కడ భాగస్వామ్యం వుందో ఆలోచిస్తే ఆ భాగస్వామ్యం నాకు ఎక్కడా కనిపించడం లేదు. శాసనసభ్యుల పాత్ర ఏమిటి? శాసనసభ్యులు వ్యవహరించవలసిన పని తీరు ఏమిటి? శాసనసభ్యుల బాధ్యత ఏమిటి? శాసనసభ్యుల యొక్క ప్రవర్తన ఏమిటి? ఇవన్నీ కూడా తెలుసుకోవలసిన అవసరం వాటి మీద చర్చ జరగవలసిన అవసరం సభ్యులకు అవగాహన కలుగజేయవలసిన అవసరం వివిధ అంశాల మీద అవగాహన కలిగించే ప్రక్రియ మన దగ్గర లోపించింది. అందుకని మూడు సంవత్సరాల క్రితం ఈ శాసనసభలోనే ఒక సూచన చేశాను. ఏ కార్యక్రమాలు చేయాలన్నా , చేసిన కార్యక్రమాలు అమలు చేయాలన్నా, ఎవరికైనా అవగాహన వుండవలసిన అవసరం వుంది. శిక్షణ వుండవలసిన అవసరం వుంది. IAS Officers యొక్క పరీక్షలు చూస్తున్నాము. ఏ సబ్జెక్టులోనైనా నిష్ణాతులైన విద్యార్థులను పరీక్ష పాస్ అయినతరువాత ప్రభుత్వ సర్వీసులోకి తీసుకుంటున్నాము. IAS Officers ను ముసోరీకి పంపి శిక్షణ ఇస్తున్నాము. శిక్షణ పొందినవారిని ప్రభుత్వ అధికారులుగా తీసుకుంటాన్నాము. కాని, విధాన నిర్ణయం చేసే వారం ఈ ప్రభుత్వం ఏ విధంగా నడపాలో దశ, దిశ నిర్దేంచే ఈ శాసనసభ్యులకు శిక్షణ వుండవలసిన అవసరం వుంది. ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచించి శాసనసభ్యులకు వివిధ అంశాల మీద అవగాహన కలిగించడంలో, వివిధ పద్ధతులను అనుసరించడంలో, బడ్జెట్ విషయంలో, మిగతా విషయాలలో ట్రైనింగ్ ఇప్పించవలసిన అవసరం వుంది. గౌరవ ఆర్థిక శాఖామంత్రి గారు లెజిస్లేటివ్

ఎఫైర్స్ మినిస్టరుగా కూడా వున్నారు. శాసనసభ్యులకు వివిధ అంశాల మీద శిక్షణా ప్రక్రియను వెంటనే అమలుచేసి మా అందరికి కొంత శిక్షణ ఇచ్చే కార్యక్రమాన్ని వారు తప్పకుండా ఆలోచిస్తారని నేను మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఇవాళ ఎంసిహెచ్ఆర్డి ఇన్స్టిట్యూట్ వుంది. అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ వుంది. అనేకమైన సెమినార్స్ జరుగుతున్నాయి. అనేక అంశాల మీద చర్చలు జరుగుతున్నాయి. వీటిలో కూడా, శాసనసభ్యులకు భాగస్వామ్యం కల్పించి వివిధ అంశాల మీద తప్పకుండా అవగాహన కలుగచేయవలసిన అవసరం వుందని నేను గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గురించి ఆలోచించినప్పుడు మన స్థూల ఉత్పత్తికి, జాతీయ ఉత్పత్తికి ఈరోజున వ్యవసాయ అనుబంధ రంగాలకు 30 శాతం లభిస్తుంది. మాన్యుఫ్యాక్చరింగ్ ఉత్పత్తుల రంగాల నుంచి 24 శాతం లభిస్తున్నది. సర్వీసు రంగంలో 46 శాతం లభిస్తున్నది. గౌరవ ఆర్థిక మంత్రిగారు తమ యొక్క బడ్జెట్ ఉపన్యాసంలో ఒక విషయం చెప్పారు.
ఉ. 11.40

9వ ప్రణాళికా కాలంలో రాష్ట్ర జిఎస్డిపి పెరుగుదల రేటు 5.32 శాతం ఉందని అన్నారు. రాష్ట్ర తలసరి ఆదాయం 2001-2002 నాటికి రూ.10,313. కాని రాష్ట్ర జిఎస్డిపి పెరుగుదల 5.33 శాతం అయితే జాతీయ స్థాయి సగటు రేటు 5.46 శాతం ఉంది. తలసరి ఆదాయం రూ.10,313 అయితే జాతీయ తలసరి ఆదాయం రూ.10,754. అంటే మన రాష్ట్రం కంటే జాతీయ సగటు రేషియో ఎక్కువ ఉంది. జాతీయ స్థాయి కంటే మనం తక్కువ ఉన్నాము. నా సూచన ఏమిటంటే మనం అసంతృప్తి పడకుండా అభివృద్ధి చెందాలని, 5 రాష్ట్రాలలో ఒకటని సంతృప్తి చెందకుండా బిలో ఏవరేజ్ స్థాయి నుంచి ఎబవ్ ఏవరేజ్ స్థాయికి తీసుకువెళ్లడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. అయితే కొన్ని ఇబ్బందులున్నాయి. అర్థం చేసుకున్నాం. కరువు పరిస్థితి రాష్ట్రంలో ఉంది. వర్షాభావం ఉంది. ఈ కరువు, వర్షాభావ పరిస్థితులు వ్యవసాయం మీద ప్రతికూల పరిస్థితులను చూపిస్తాయి. వ్యవసాయం దెబ్బ తింటుంది. జిఎస్డిపి వృద్ధి రేటు మీద దీని ప్రభావం ఉంటుంది. సాగుభూమి విస్తీర్ణం తగ్గింది. దిగుబడి తగ్గింది. ఇబ్బందులు వచ్చినప్పటికీ రాబోయే సంవత్సరాలలో తప్పకుండా ప్రభుత్వం జాతీయ స్థాయిలో సగటు ఆదాయం వృద్ధి రేటు కంటే మన రాష్ట్రాన్ని ఎక్కువ చేసి, ఎబవ్ ఏవరేజ్ స్థాయికి తీసుకురావాలని నేను కోరుతున్నాను.

ఈరోజు రెవెన్యూ విషయం ఆలోచిస్తే, రెవెన్యూ రాబడులు, రెవెన్యూ వ్యయం, రెవెన్యూ లోటు, ద్రవ్య లోటు ప్రధానమైనవి. ఇందులో రెవెన్యూ రాబడులు 2001-02 నాటికి రూ.21,845 కోట్లు. 2002-03 నాటికి బడ్జెట్ ఎస్టిమేట్ రూ.25,674 కోట్లు. రివైజ్డ్ ఎస్టిమేట్స్ రూ.24,106 కోట్లు . 2003-04 నాటికి రూ.29,295 కోట్లు. ఈ రెవెన్యూ రాబడులు చూస్తే తప్పకుండా సంవత్సరానికి, సంవత్సరానికి రాష్ట్రం యొక్క రెవెన్యూ రాబడులలో వృద్ధి కనిపిస్తోంది. ఇది హర్షించదగ్గ పరిణామం. రాష్ట్ర ఆర్థిక వనరులను పెంచుకోవడం కోసం కృషి జరుగుతోందని తెలుస్తోంది. తద్వారా 29,295 కోట్లకు రెవెన్యూ రాబడులను పెంచుకోవడం జరిగింది. దానికి ఆర్థిక శాఖామాత్యులను అభినందిస్తున్నాను. రెవెన్యూ వ్యయం కూడా పెరుగుతోంది. లోటు విషయానికి వస్తే 2001-02 లో రూ.2,881 కోట్లు ఉంది. అది 2002-03 నాటికి రివైజ్డ్ ఎస్టిమేట్ ప్రకారం రూ.3,165 కోట్లకు పెరిగింది. ఈ పెరగడం ఇబ్బందికరమైన విషయం. 2003-04 నాటికి రూ.2,131 కోట్లు మాత్రమే చూపించారు. ఈ తగ్గుదల సంతోషించదగ్గ విషయం.

నేను ఒక్క విషయం మనవి చేయదలచుకున్నాను. 2002-03లో బడ్జెట్ ఎస్టిమేట్స్‌లో రెవెన్యూ లోటు రూ.2,481 కోట్లు మాత్రమే చూపించారు. కాని రివైజ్డ్ ఎస్టిమేట్సులో అది రూ.3,165 కోట్లకు చేరింది. కాబట్టి వారికి చేసే సూచన ఏమిటంటే, ఈ సంవత్సరం బడ్జెట్ ఎస్టిమేట్‌లో రూ.2,131 కోట్లు చూపించినప్పటికీ రివైజ్డ్ ఎస్టిమేట్స్ నాటికి ఇదే స్థాయిలో ఉంచడానికి

ప్రయత్నం చేస్తే, ఆ కృషి బడ్జెట్ మీద ఫలించినట్లే. మరల రివైజ్డ్ ఎస్టిమేట్స్‌లో రూ.3 వేల కోట్లకు చేరితే అది ఆందోళనకరం అవుతుంది. కాబట్టి దీని మీద శ్రద్ధ చూపించాలని కోరుతున్నాను. ఫిస్కల్ డెఫిసిట్ చూస్తే 2001-02లో రూ.6,700 కోట్లు ఉంది. 2002-03 నాటికి రూ.7,341 కోట్లు. బడ్జెట్ ఎస్టిమేట్స్ 2003-04 నాటికి రూ.7,338 కోట్లు ఉంచారు. ఫిస్కల్ డెఫిసిట్ కంట్రైన్ చేయడంలో మంత్రి గారు మంచి కసరత్తు చేశారు. దీనిని గురించి ఆందోళన పడాల్సిన అవసరం లేదు. ఇది ఆహ్వానించదగ్గ పరిణామం. దీని మీద కృషి జరుగుతోంది. రెవెన్యూ లోటు, ద్రవ్యలోటు స్థిరంగా ఉంచడంలో మంచి ఎక్సర్‌సైజ్ జరిగిందని మనవి చేస్తున్నాను.

గత సంవత్సరం ఖర్చులలో అంచనాలు చూస్తే గత సంవత్సరం ఖర్చుల యొక్క బడ్జెట్ ఎస్టిమేట్ రూ.39,420 కోట్లు ఉంటే రివైజ్డ్ ఎస్టిమేట్సులో రూ.38,887 కోట్లు మాత్రమే ఉంది. మన ఆదాయం తగ్గి ఉండవచ్చు. అంతమాత్రమే ఖర్చు చేసి ఉండవచ్చు. నేను దానికి అభ్యంతరం చెప్పడం లేదు. ఈ గ్యాప్ రూ.532 కోట్లు ఉంది. ఫరవాలేదు. అయితే నాకు ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే, ఈ ప్లాను ఎక్స్‌పెండిచర్, నాన్‌ప్లాన్ ఎక్స్‌పెండిచర్ విషయం ఏ విధంగా మార్పు చెందిందో ఆలోచిస్తే బడ్జెట్ ఎస్టిమేట్‌లో రూ.11,299 కోట్లు ప్లాన్ ఎక్స్‌పెండిచర్ అయితే మనం ఖర్చు చేసింది రూ.9,998 కోట్లు. నాన్‌ప్లాన్ ఎక్స్‌పెండిచర్ బడ్జెట్ ఎస్టిమేట్‌లో రూ.28,120 కోట్లు అయితే రివైజ్డ్ ఎస్టిమేట్‌లో రూ.28,889 కోట్లకు పెరిగింది. అంటే అర్థం, మన నాన్‌ప్లాన్ ఎక్స్‌పెండిచర్ పెరుగుతూ పోతోంది. ప్లాన్ ఎక్స్‌పెండిచర్ తగ్గుతోంది. కాబట్టి మన వ్యయం అనవసర విషయాలకు ఎక్కువ అవుతోంది. క్యాపిటల్ ఎసెట్ ఫార్మేషనులో ప్లాను ఎక్స్‌పెండిచర్ తగ్గుతోంది. ఇది ఆందోళన చెందాల్సిన విషయం. ప్రణాళికా వ్యయం రూ. 1301 కోట్లకు తగ్గితే ప్రణాళికేతర వ్యయం రూ.768 కోట్లకు పెరిగింది. ఇది ఆందోళన కలిగించే విషయం. ఈ ప్లాన్ గ్యాప్ 6 ముఖ్యమైన రంగాలకు సంబంధించింది. అగ్రికల్చర్ ఎలైడ్ సర్వీసెస్‌లో ప్లాన్ గ్యాప్ కంటే ప్రణాళికా వ్యయం మన బడ్జెట్ ఎస్టిమేట్స్‌లో రూపొందించుకున్నదాని కంటే రూ.115 కోట్లు తక్కువ ఖర్చు చేశాం. నాన్‌ప్లాన్ వ్యయాన్ని రూ.62 కోట్లు ఎక్కువ ఖర్చు చేశాం. ఇది అంత సరైనది కాదు. రూరల్ డెవలప్‌మెంట్ విషయానికి వస్తే, ప్లాన్ ఎక్స్‌పెండిచర్ రూ.362 కోట్లు తగ్గిస్తే నాన్‌ప్లాన్ రూ.85 కోట్లు మాత్రమే తగ్గించగలిగాము. ఇరిగేషన్ అండ్ కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్ విషయానికి వస్తే ప్లాను ఖర్చు రూ.177 కోట్లు తగ్గించాము. నాన్‌ప్లానులో రూ.68 కోట్లు మాత్రమే తగ్గించాము.

ఇక విద్యుత్ విషయానికి వస్తే, ప్లానులో రూ.356 కోట్లు తగ్గించాము. నాన్‌ప్లానులో రూ.2 కోట్లు మాత్రమే తగ్గించాము. వెల్ఫేర్ ఆఫ్ ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీల విషయంలో ప్లాను రూ.29 కోట్లు తగ్గింది. నాన్‌ప్లాను రూ.24 కోట్లు తగ్గింది. సోషల్ సెక్యూరిటీ వెల్ఫేర్ విషయానికి వస్తే ప్లానులో రూ.56 కోట్లు, నాన్‌ప్లానులో రూ. 1 కోటి మాత్రమే తగ్గింది. ఇది అంత శుభ పరిణామం కాదు. ఆర్థిక మంత్రి గారి దృష్టికి తెస్తున్నాను. ప్లాను వ్యయాన్ని రాష్ట్ర అభివృద్ధి కోసం ఎక్కువ చేసుకోవలసిన అవసరం ఉంది.

అట్లాగే స్టేట్స్ ఓన్ టాక్స్ రెవెన్యూ 2001-02 లో రూ.11,551 కోట్లు వస్తే, రిసోర్సెస్ ఫ్రం సెంట్రల్ గవర్నమెంటు రూ.11,953 కోట్లు వచ్చింది. అంటే మన రాష్ట్రంలో మన టాక్సు వనరుల ఆదాయాన్ని రూ.11,551 కోట్లు చేసుకుంటే రాష్ట్ర రెవెన్యూ కంటే రూ.11,953 కోట్లు కేంద్ర ప్రభుత్వ వనరుల నుంచి వచ్చిందని మీ దృష్టికి తెస్తున్నాను.
ఉ.11.50

అలాగే 2002-2003 నాటికి రాష్ట్ర స్వంత పన్ను ఆదాయం రు 13,460 కోట్లు అంటే కేంద్రప్రభుత్వ వనరుల నుండి వాటాధనం సుమారు రు 14,404 కోట్లు ఉంది . 2001-2002 లో ఇది రు 402 కోట్లు కాగా 2002-2003 నాటికి రాష్ట్ర ఆదాయం కంటే కేంద్రప్రభుత్వం నుండి వచ్చిన ఆదాయం రు 944 కోట్లు ఎక్కువ అని మీద్వారా మనవిచేస్తున్నాను . కేంద్రం నుండి మనకు వనరులు తక్కువ వస్తున్నాయి అనే వాదన సరైనది కాదని ఈ లెక్కల ద్వారా

తెలియజేస్తున్నాను . ఆర్థిక మంత్రిగారు వారి ఉపన్యాసంలో వడ్డీ చెల్లింపుల గురించి చెబుతూ ఒక విషయం మనవిచేశారు . 2001-2002 వడ్డీ చెల్లింపు రు 5158 కోట్లు, 2002 -2003 నాటికి వడ్డీ చెల్లింపు రు 7000 కోట్ల దగ్గర నిలకడగా ఉంది . వచ్చే సంవత్సరాలలో తప్పకుండా లోయర్ ఇంటరెస్ట్ రెజీమ్ ద్వారా వడ్డీ చెల్లింపు ఎక్కువ కాకుండా తక్కువ చేసుకునే విధంగా డెట్ స్వాపింగ్ విధానం అవలంబిస్తున్నామని తెలిపారు . ఈ రెండు సంవత్సరాలలో కొంత మార్పు వచ్చింది . రాష్ట్రప్రభుత్వం మనకు రెండు సంవత్సరాల క్రితం ఇచ్చిన The white paper on Fiscal Reforms Strategy **పేజి 11 లో** ఒక విషయం చెప్పారు . " The average cost of debt had gone up from 11.8% in 1995-96 to 13.4% in 1999-2000. It is because that we are returning low cost debt and acquiring high cost debt. " అనే విషయం చెప్పారు . ఎక్కువ వడ్డీతో రుణాలు తెచ్చి తక్కువ వడ్డీ రుణాలకు చెల్లించడం వలన రాష్ట్రప్రభుత్వం మీద అత్యధికభారం పడుతుంది అని ఆనాడు చెప్పారు . ఈ రోజు తక్కువ వడ్డీ కి అప్పులను తెచ్చి ఎక్కువ వడ్డీ అప్పులను తిరిగి తీర్చడం ద్వారా రాష్ట్రప్రభుత్వం మీద ఉన్న వడ్డీ భారాన్ని తగించడానికి చర్యలు తీసుకుంటున్నారు . ఇంకా యాక్టివ్‌గా తీసుకుని వడ్డీరేటు తగించడానికి ప్రయత్నం చేస్తే తప్పకుండా ప్రయోజనం కలుగుతుంది . అటువంటి ప్రయత్నం చేయాలని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను . ఇంతకుముందు నెగెటివ్ డెట్‌స్వాపింగ్ నుండి ఈనాడు పాజిటివ్ డెట్ స్వాపింగ్‌కు వెళుతున్నాము . ఇది మనకు అనుకూల పరిణామం . రుణాల విషయానికి వస్తే రాష్ట్రప్రభుత్వ రుణాలు 2001-2002 నాటికి రు 35,651 కోట్లు ఉంటే 1 . 2 నాటికి రు 42,490 అయితే, 2002-2003 కు సుమారు రు 46,000 కోట్లుగా అంచనా వేస్తే రు 49,000 కోట్లకు చేరింది . 2003-2004 కు రు 55,141 కోట్ల అంచనా వేయగా నా అభిప్రాయం ప్రకారం 2004 మార్చి నాటికి రు 60,000 కోట్లకు చేరే అవకాశం ఉంది . ఈ ప్రభుత్వ రుణం గురించి నేను అప్పు చేయడం తప్పు అనిగానీ, రెవిన్యూ లోటు ఉండడం తప్పు అని గానీ చెప్పడంలేదు . నా అభిప్రాయంలో లోటు బడ్జెటు విధానం అనేది అభివృద్ధి చెందుతున్న దేశాలలో , రాష్ట్రాల యొక్క అభివృద్ధికి లోటు బడ్జెటు ఒక మార్గం అని మనవిచేస్తున్నాను . లోటు బడ్జెటు ద్వారా అభివృద్ధి సాధ్యమవుతుంది అనే సిద్ధాంతాన్ని నేను నమ్ముతున్నాను . దీనిని తప్పు అని అనడంలేదు . కానీ ప్రభుత్వ గ్యారంటీతో 2000-2001 లో రు 13,339 కోట్లు ఈరోజు రు 14,929కి సుమారు రు 15,000 కోట్లకు పెరుగుతుంది . గ్యారంటీలు కూడా ప్రభుత్వం మీద అప్పుతో సమానమైన భారం వేసే ప్రమాదం ఉంది . దీనిని కూడా పరిగణనలోకి తీసుకోవాలి . అప్పుచేయడం, లోటు బడ్జెటు ఉండడానికి ఆందోళన వెలిబుచ్చడంలేదు . నా ఆందోళన ఏమిటంటే, ఆర్థిక మంత్రిగారు తమయొక్క ప్రసంగం 15వ పేజిలో అప్పుల గురించి ఆందోళన పడవలసిన అవసరం లేదని ప్రత్యేకంగా ఉటంకించారు . ఆ విధంగా ప్రత్యేకంగా ఉటంకించడం నాకు ఆందోళన కలిగిస్తుంది తప్ప ఆందోళన పడనవసరం లేదని ఎందుకు ప్రత్యేకంగా చెప్పారో నాకు అర్థం కాలేదు . ఒక విషయం మనవిచేయదలచుకున్నాను . శాసనసభ్యులను ప్రభుత్వం విదేశీ పర్యటనకు పంపింది . మనమందరం సౌత్ కొరియా, థాయిల్యాండ్, మలేషియా, సింగపూర్, చైనా, హాంగ్‌కాంగ్ తదితర దేశాలకు అధ్యయన యాత్ర వెళ్లాము . కొన్ని దేశాలు పర్యటించాము, చూచాము . మన రాష్ట్రం కంటె చిన్న దేశాలు, మన రాష్ట్రవైశాల్యం కంటే చిన్న దేశాలు, మన దేశంతోపాటు దరిదాపులలో స్వాతంత్ర్యాన్ని సంపాదించుకున్న దేశాల రోడ్లు చూస్తుంటే, ఫ్లై ఓవర్లు చూస్తుంటే ఇవన్నీ మనం ఎందుకు చేసుకోలేకపోయాము, వారు ఏ విధంగా చేసుకున్నారు అని మనమందరం ఆశ్చర్యం వ్యక్తం చేశాము . సౌత్ కొరియా ఇండియన్ ఎంబసీలో ఆ దేశాల ప్రతినిధులతో మాట్లాడినప్పుడు కొన్ని విషయాలు అడిగాము . మీ దేశం ఇంత చిన్నది, వనరులు తక్కువ, ఇంత మౌలికమైన రోడ్లు ఓవర్‌బ్రిడ్జిలు పోర్టులు, ఎయిర్‌పోర్టులు బ్రహ్మాండంగా అభివృద్ధి చేసుకున్నారు, ఏ విధంగా సాధ్యమయింది అని అడిగాము . మా వనరులు తక్కువ, ఇతరదేశాల నుండి అప్పు తెచ్చుకుని వనరులు ఏర్పాటుచేసుకున్నాము అని చెప్పారు . అప్పుచేసి వనరులు ఏర్పాటు చేసుకున్నప్పుడు ఆ అప్పులు తీర్చేవిధంగా ఆదాయం అభివృద్ధి చెందిందా అంటే వారు చెప్పిన సమాధానం తప్పకుండా ఆర్థికాభివృద్ధి రేటు బ్రహ్మాండంగా వృద్ధి చెందింది . మా ఎకనామిక్ గ్రోత్ రేటు రెండంకెల స్థాయికి మేము అప్పులు తీర్చేవిధంగా ఆదాయ వనరులు పెంచుకున్నామని తెలియజేయడం జరిగింది . గౌరవ ఆర్థిక శాఖమంత్రిగారి దృష్టికి తెచ్చేది అప్పుతెచ్చి, మన రాష్ట్ర ప్రాథమిక అవసరాలకు కావలసిన మౌలిక వనరులు , వసతులు కల్పించుకోవడం కోసం ఖర్చుపెడితే ఏ విధమైన ఇబ్బంది ఉండదు . ఒక సూచన

ఏమిటంటే, ఈ మౌలిక సదుపాయాలు కల్పించడంకోసం అయితే, ఏ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టు అమలుచేయడం కోసం అప్పులు చేస్తున్నామో దానిని సద్వినియోగం చేసి వాటికే ఖర్చు చేయండి . వాటిని కల్పించిన తరువాత తద్వారా పెరిగే ఆర్థికాభివృద్ధి ద్వారా అప్పులు తీర్చే అవకాశం కలుగుతుంది . ఆర్థిక క్రమశిక్షణను పాటించాల్సిన అవసరం ఉంది . ఇంకొక విషయం చెప్పారు . రాష్ట్రప్రభుత్వం చేసే అప్పులకు కొంత పరిమితి విధించి చెప్పారు . మనం చేసే అప్పులు రాష్ట్ర గ్రాస్ డొమెస్టిక్ ప్రొడక్ట్‌కు సుమారు 32 శాతం కు మించి చేయము అన్నారు . చాలా సంతోషం . ఈ అప్పులు వచ్చే 2004 2005 నుండి 32 శాతం దగ్గర స్థిరపడి జిఎస్‌డిపి దగ్గర తగ్గుముఖం పడుతుంది అని చెప్పారు . ఆ విధంగా ప్రయత్నం చేసి రాబోయే 2, 3 సంవత్సరాలకు గ్రాస్ స్టేట్ డొమెస్టిక్ ప్రొడక్షన్, రాష్ట్రప్రభుత్వం అప్పు 32 శాతం లోపు తగ్గించగలిగితే అది ఆహ్వానించదగిన పరిణామమే . రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు శుభపరిణామం అని మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను . ఆ విధంగా కృషిచేయాలని 2005-2006 సంవత్సరం తరువాత రాష్ట్ర జిఎస్‌డిపి 30 శాతానికి తక్కువ ఉంటే తప్పకుండా ఆందోళన పడవలసిన అవసరం లేదని మనవిచేస్తున్నాను .

ఈ రోజు నీటిపారుదల విషయం మనం చాలా ప్రత్యేకంగా ఆలోచించాల్సిన అవసరం ఉంది . రాష్ట్రంలో అత్యధిక శాతం మంది ప్రజల ఆకాంక్ష, అన్ని ప్రాంతాల ప్రజల ఆకాంక్ష ఏమిటంటే, నీరులేని మా ప్రాంతానికి నీరు రావాలి . మేము అంతా భూములను చక్కగా పండించుకోవాలి, మంచి ఆదాయం తెచ్చుకోవాలి . ఆ విధంగా మా జీవితాలు బంగారు భవిష్యత్తు కావాలనే కోరిక రాష్ట్రప్రజలలో ఈ రోజు ఉంది .

మ.12.00

ఈ నీటిపారుదల విషయంలో తప్పకుండా ప్రత్యేక శ్రద్ధ వహించవలసిన అవసరం వుంది. ఈ రోజు మన రాష్ట్రంలో ప్రవహించే రెండు ప్రధాన నదులు, కృష్ణ, గోదావరి. ఈ రెండు నదుల జలాలను వినియోగించుకోవడం గురించి కూడా ఆలోచన చేయవలసిన అవసరం వుంది. ఈ రోజు కృష్ణానదీ పరీవాహక ప్రాంతంలో, మనకు లభించే కృష్ణానదీ జలాలలో దాదాపు 90 శాతం నీటిని వాడుకుంటున్నాము. ఒక్క చుక్క కూడా సముద్రంలోకి వృధాగా పోకుండా అనేక ప్రాజక్టులను నిర్మాణం చేసుకుని రాష్ట్ర ప్రజల సౌకర్యం కోసం, రైతాంగం అభివృద్ధి కోసం, నీటి పారుదల ప్రాజక్టులను కృష్ణానదీ పరివాహక ప్రాంతంలో ఏర్పాటు చేసుకున్నాము కాని ఈ రోజు గోదావరీ నదీ జలాల విషయాన్ని గురించి ఆలోచించినపుడు అక్కడ లభ్యమయ్యే నీటిలో కనీసం 30 శాతం కంటే ఎక్కువ నీటిని వాడకంలోకి తెచ్చే పరిస్థితి లేదు. సుమారు 740 టి.ఎం.సి.ల నీటిని మన రాష్ట్రానికి కేటాయించగా 70 శాతం డిపెండబుల్ వాటర్స్ వుండగా, వాటిని మనం ఉపయోగించుకోలేకపోతున్నాము. 740 టి.ఎం.సి.ల నీటిని ఉపయోగించుకోలేకపోవడం వల్ల బంగాళాఖాతంలోకి ఆ నీరు వృధాగా కలిసిపోతోంది. ఈ 740 టి.ఎం.సి.ల నీటితోపాటు వర్షాకాలంలో కురిసే వర్షాల వల్ల వచ్చే సర్‌ప్లస్ ఫ్లడ్ వాటర్ 1000 టి.ఎం.సి.లు కూడా సముద్రంలో కలిసిపోతోంది. ఈ గోదావరి నీటిని రాష్ట్ర ప్రయోజనాలకై సద్వినియోగం చేసుకోవడం కోసం రాష్ట్రంలో ఇచ్చంపల్లి, ఎల్లంపల్లి, దుమ్ముగూడెం, పోలవరం ప్రాజెక్ట్‌లను నిర్మాణం చేసుకుని గోదావరి జలాలను సద్వినియోగం చేసుకున్నట్లయితే మన రాష్ట్రం స్వర్ణాంధ్రప్రదేశ్ అవడానికి, అన్నాంధ్రప్రదేశ్ అవడానికి అవకాశ ముంటుంది. మన రాష్ట్రానికే కాకుండా, మన దేశానికి కూడా అన్నం పెట్టే ఆంధ్ర ప్రదేశ్‌గా మారే అవకాశం వుంది.

కాబట్టి ఈ ప్రాజక్ట్‌ల గురించి ఆలోచించవలసిన అవసరం వుంది. పోలవరం ప్రాజక్ట్ గురించి ఉత్తరాంధ్ర ప్రజలు దశాబ్దాల కాలం నుంచీ ఎదురు చూస్తున్నారు. దాదాపు 3 దశాబ్దాల కాలం క్రితం ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వుండగా, టి.అంజయ్య గారు పోలవరం దగ్గర శంకుస్థాపన కూడా చేసారు. కాని ఇంతవరకూ దాని మీద ఎటువంటి చర్యలూ తీసుకోలేదు.

అట్లాగే వెనుకబడిన ప్రాంతమైన తెలంగాణా ప్రాంతానికి కావలసిన ఇచ్చంపల్లి, ఎల్లంపల్లి, దుమ్ముగూడెం వంటి ప్రాజక్ట్‌ల నిర్మాణం గురించి ఆలోచన చేయవలసిన అవసరం వుంది. సాగునీటి పారుదల శాఖామంత్రి గారు సభలోనే వున్నారు, నేను వారి దృష్టికి ఒక విషయాన్ని తీసుకురాదలచాను. ప్రాజక్ట్‌లు కట్టాలంటే ఈవాల్టికి ఈవాళ సాధ్యమయ్యే పని కాదు, అది అత్యంత వ్యయంతో కూడిన పని. అనేక వేల కోట్ల రూపాయలు కావాలి.

ఈ రోజు బడ్జెట్ కేటాయింపులు చూస్తే, సంవత్సరానికి 2000, 3000 కోట్ల రూపాయలు నీటిపారుదల రంగానికి కేటాయిస్తే మన ప్రజల ఆకాంక్షలు నెరవేరవు. మనం ఆశించే విధంగా రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం జలాలను వినియోగించుకోలేమని నేను ఒప్పుకుంటున్నాను. ఈ సందర్భంగా నేను ఒక సూచన చేయదలచుకున్నాను. ఇరిగేషన్ ప్రాజక్ట్‌ల డిమాండ్‌ను చూసినపుడు రాష్ట్ర ప్రభుత్వం ఈ రాష్ట్రంలో ఏ ఏ ప్రాజక్ట్‌లను అమలు చేయడానికి అవకాశాలు వున్నాయో, అన్ని ప్రాజక్ట్‌ల వివరాలు ఆ డిమాండ్స్ పుస్తకంలో కనిపిస్తున్నాయి. ఇంక ప్రత్యేకంగా ఇన్‌వెస్టిగేట్ చేయవలసిన అవసరం లేదు.

గత సమావేశాలలో కూడా నేను చెప్పాను. మీ డిమాండ్స్ పుస్తకంలో మెన్షన్ చేసిన ప్రాజక్ట్‌లను కనుక పూర్తి చేయగలిగితే, ఈ రాష్ట్రం సుభిక్షమవుతుంది. అంతకంటే ఎక్కువగా చేయవలసిన అవసరం లేదు. ఆ ప్రాజక్ట్స్ పూర్తి చేయాలంటే మనకు అయ్యే ఎస్టిమేటెడ్ కాస్ట్ ప్రకారం రు.1.50 లక్షల కోట్లు అవసరం అనే మాట వాస్తవం. రు.1,50,000 కోట్లు మన దగ్గర వుంటే మనం ప్రతిపాదించుకుంటున్న అన్ని ప్రాజక్ట్‌లనూ పూర్తి చేసే అవకాశం వుంటుంది. రు.1,50,000 కోట్లలో మనం ప్రతిపాదిస్తున్న గోదావరి ప్రాజక్ట్‌ల ఖర్చు కూడా వుంది. మన రాష్ట్రానికి రు.1,50,000 కోట్లు అవసరమని తేల్చినపుడు ఈ రోజు మనం రు.2500 కోట్లు, రు.3500 కోట్లు నీటి పారుదలకు కేటాయించినట్లయితే, అదే ప్రకారంగా ఈ ప్రాజక్ట్స్ పూర్తి కావాలంటే 50 సంవత్సరాల వరకూ ఇక రేట్లు పెరగవు అనుకుంటే, కనీసం 50 సంవత్సరాల కాలం పడుతుంది.

మన దగ్గర డబ్బులు లేవు, బడ్జెట్‌లో పొందుపరుచుకోలేకపోతున్నాము. ఈ ప్రాజక్ట్స్ నిర్మాణాన్ని 50 సంవత్సరాలు, 60 సంవత్సరాలు వాయిదా వేసుకుంటూ వెళదామా ? దీనికి ఏమైనా ప్రత్యామ్నాయ మార్గం వుందా అనేది పరిశీలించవలసిన అవసరం వుంది. ఈ విషయంలో నేను ఒక ఉదాహరణను చెప్పదలచాను. నేను ఇందాకనే చెప్పాను. నేను విదేశాలకు వెళ్లినపుడు, అక్కడ వున్న రోడ్లను చూస్తే చాలా ఆశ్చర్యం వేసింది. నాకు అనిపించింది, భారత దేశంలో ఇటువంటి రోడ్లు ఎప్పుడు వస్తాయా అని అనిపించింది. మన భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 53 సంవత్సరాలు అయినప్పటికీ కూడ మన పట్టణాలలో చిన్న చిన్న రోడ్ల ఏర్పాటు గురించి పాలకులు ఎప్పుడూ ఆలోచన చేయలేదు. అదేమంటే మన దేశం పేద దేశం, రోడ్లు వేసుకోడానికి డబ్బులు లేవని అప్పటి ప్రభుత్వాలు చెబితే, ఈ రోజున మన ప్రధానమంత్రి శ్రీ అతల్ బిహారీ వాజ్‌పాయ్ గారి నేతృత్వంలోని ఎన్.డి.ఎ. ప్రభుత్వం ఒక వినూత్న ప్రయోగం చేసింది.

ఢిల్లీ, ముంబాయ్, కోల్‌కత్తా, చెన్నై లాంటి 4 మహానగరాలనూ కలుపుతూ 5,600 కి.మీ. దూరం మేరకు 'స్వర్ణ చతుర్భుజ ప్రాజక్ట్' (గోల్డెన్ క్వాడ్రిలేటర్‌లో ప్రాజక్ట్) పేరుతో రు.28,000 కోట్లతో వచ్చే సంవత్సరం మొదటినాటికి పూర్తయ్యే ఒక మంచి ప్రాజక్ట్‌ను తీసుకోవడం జరిగింది. నేను మనవి చేసేది, డబ్బులు లేవని అనుకున్నపుడు ఏ విధంగా నూతన విధానాలతో మన అవసరాలకు కావలసిన పెట్టుబడులను సమీకరించుకోవాలి అనే ఆలోచనలను వారు చేసారో, ఆ ఆలోచనను ఉదాహరణగా తీసుకుంటే, మన రాష్ట్రంలో వుండే సాగునీరు ప్రాజక్ట్‌ల విషయంలో 'ఆల్టర్‌నేటివ్ మోడ్ ఆఫ్ ఇన్‌వెస్ట్‌మెంట్స్' గురించి ఏ విధంగా ప్రాజక్ట్స్‌ను అమలు చేయడానికి అవకాశం వుందో, let us take the example of National Highway Project in the country and try to implement the irrigation projects in the State అనే విషయాన్ని నేను మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను.

ఈ రోజు 'సౌత్-నార్త్ కారిడార్' పేరుతో, 'ఈస్ట్-వెస్ట్' పేరుతో  మరొక 7000 కి.మీ. రోడ్డును కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోంది.  4 లైన్స్ రోడ్డు పనులు బ్రహ్మాండంగా జరుగుతున్నాయి.  మన అదృష్టవశాత్తు, ఈనాడు మన రాష్ట్రంలో కూడా ఇచ్చాపురం నుంచి తడ వరకూ 1000 కి.మీ. రోడ్డు 9 జిల్లాల గుండా ఏ విధంగా పోతోందో, తద్వారా ప్రజలకు ఏ విధంగా సౌకర్యం కలుగుతోందో, ఆర్థికాభివృద్ధి మీద ఈ రోడ్ల ప్రభావం ఏ విధంగా వుంటుందో ఈవాళ మనమందరం చూస్తున్నాము.

ఒక సర్వే నివేదిక ప్రకారం, గోల్డెన్ క్వాడ్రిలేటరల్  ప్రాజెక్ట్‌కు ఖర్చు పెట్టే రు.28,000 కోట్ల పెట్టుబడి 3 సంవత్సరాలలో పూర్తిగా తిరిగి ఫాస్ట్ ట్రాన్స్‌పోర్ట్  ఆఫ్ వెహికిల్స్ పూర్తయితే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు రు.8000 కోట్లు ఆదా అవుతుందని అంచనా. మనం పెట్టిన పెట్టుబడి 3 సంవత్సరాలలో తిరిగి వచ్చే విధంగా ఆలోచన చేస్తున్నపుడు అదే పద్ధతిలో రాష్ట్ర ప్రభుత్వం కూడా నీటి పారుదల ప్రాజెక్ట్‌ల విషయంలో ఆలోచించి సాధ్యమైనంత మేరకు వనరులను సమీకరించి, ఎక్కువగా నిధులను ఖర్చు చేయాలి.

ఇంకొక విషయం, ఈ రోజున ఎన్ని రూపాయలను ఖర్చు పెట్టినా ప్రాజెక్ట్‌లను పూర్తి చేసుకోడానికి ఆలస్యం చేయడం వల్ల, పెట్టిన ప్రతి రూపాయి ఖర్చులో 65 పైసలు ఎస్టాబ్లిష్‌మెంట్ ఛార్జెస్‌కు పోతున్నాయి.  35 పైసలు మాత్రమే క్యాపిటల్ ఇన్‌వెస్ట్‌మెంట్‌లోకి వెళుతోంది.  మనం ఎంత ఆలస్యం చేస్తే అంత ఎక్కువగా ఎస్టాబ్లిష్‌మెంట్ ఖర్చు రూపంలో నిధులు వృధా అవుతాయి.  క్యాపిటల్ అసెట్ ఫార్మేషన్‌లోకి మన నిధులు వెళ్లవు కాబట్టి ఆలస్యం కాకుండా నిర్ణీత కాల వ్యవధిలో ఈ ప్రాజెక్ట్‌ల నిర్మాణం పూర్తి చేయవలసిన అవసరం వుందని మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను.
మ.12.10

అలాగే తెలంగాణా, రాయలసీమ అన్ని ప్రాంతాల్లో ఉన్న ప్రాజక్టుల గురించి ఆలోచించండి.  ఉత్తరాంధ్ర వెనుకబడిన ప్రాంతానికి సంబంధించిన పోలవరం  ప్రాజెక్టు గురించి ఆలోచించండి. కోస్తా జిల్లాలోని  కృష్ణా డెల్టా క్రింద ఉన్న ప్రాంతంలోని రైతుల ప్రయోజనాల గురించి, కృష్ణానది పై ఉన్న పులిచింతల ప్రాజెక్టు గురించి కూడా ఆలోచించండి.  అన్ని ప్రాంతాలకు సమతుల్యంతో న్యాయం చేకూర్చడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

నదీ జలాల వినియోగం విషయంలో అనేక సూచనలు వున్నాయి.  మన రాష్ట్రంలోనే కాక, దేశంలోని అనేక రాష్ట్రాల్లో ఉన్న దుర్భిక్ష పరిస్థితులను ఎదుర్కోడానికి, దేశంలో ఉన్నటువంటి అన్ని ప్రధాన నదులను అనుసంధానం చేయాలని ఆలోచన నేడు సర్వత్రా విన వస్తోంది.  ప్రధానమంత్రి శ్రీ అటల్‌బిహారీ వాజ్‌పేయ్ గారు ఉత్తరాంధ్ర నదులను, దక్షిణాది నదులను అనుసంధానం చేయాలని, ఆ విధమైన ప్రాజెక్టుల విషయం ఆలోచించాలని  సురేష్ ప్రభు గారి నాయకత్వంలో ఒక టాస్క్‌ఫోర్స్‌ని ఏర్పాటు చేయడం జరిగింది.  ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం  రూ.5లక్షల60 వేల కోట్లు.  ఈ దేశంలో నదుల అనుసంధానం నిమిత్తం కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తోంది.  మన రాష్ట్రంలో కొన్ని ప్రాజక్టులు కూడా భాగస్వామ్యం అయ్యే అవకాశం ఉంది.  ఆ విధంగా మన రాష్ట్రం ఈ నది అనుసంధాన ప్రాజెక్టు వల్ల లబ్దిపొందడానికి అవకశాం ఉంది.  దీని ద్వారా రాష్ట్రంలో ఎక్కువ ప్రాజెక్టులు సాధించుకోవాలన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మంచినీటి సమస్య చాలా తీవ్రంగా ఉంది.  రాష్ట్ర రాజధానైన హైదరాబాదు నగరంలో మంచినీరు రోజు విడిచి రోజు ఇస్తుండడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కృష్ణా నదీ జలాలను హైదరాబాద్‌కి తరలించే ప్రాజెక్టు విషయమై ఎన్నో రోజుల నుండి మాట్లాడుతున్నా, ఇంత వరకు అది నెరవేరలేదు.  ఆ ప్రాజక్టుని  ముఖ్యమంత్రి గారు 2004 మార్చి నాటికల్లా పూర్తి చేసి హైదరాబాద్‌కి మంచి నీటిని ఇస్తామని హామీ ఇచ్చారు.  వారి మాటపై మాకు విశ్వాసం ఉంది.  తప్పకుండా  ఈ ప్రాజెక్టుని పూర్తి చేసి  జంటనగరాల ప్రజల దాహార్తిని తీర్చాలని కోరుతున్నాను.

రాష్ట్రంలో హైదరాబాద్ నగరం తరువాత, అత్యంత పెద్ద, ప్రధానమైన నగరం విశాఖపట్నం. మేము విదేశాల పర్యటనకు వెళ్లినప్పుడు, హాంకాంగ్, సింగపూర్, సౌత్ కొరియా రాజధాని సియోల్ తదితర పట్టణాలను చూశాము. అవి బ్రహ్మాండమైన అభివృద్ధిని సాధించాయి. వాటి అభివృద్ధికి కారణాలను సమీక్షించగా, ఏ నగరంలోనైతే ఎయిర్‌పోర్టు, సీ పోర్టు లు ఉంటాయో ఆ నగరం బాగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. చైనా రాజధాని బీజింగ్. మేము షాంగై వెళ్లాము. అక్కడ జరిగిన అభివృద్ధి బీజింగ్‌లో జరగలేదు. షాంగై నగరంలో సముద్రతీర ప్రాంతం ఉంది, అలాగే ఎయిర్‌పోర్టు ఉంది. కాబట్టే షాంగై అభివృద్ధి చెందింది. ప్రభుత్వం దృష్టికి తెచ్చేదేమంటే, చైనాకి బీజింగ్ ఎలాంటిదో, ఆంధ్ర ప్రదేశ్‌కి విశాఖపట్టణం అటువంటిది. చైనాలో అభివృద్ధి చెందిన షాంగై ఎలాంటిదో ఆంధ్రప్రదేశ్‌కి విశాఖపట్టణం షాంగై లాంటిది. విశాఖపట్టణ నగరం అభివృద్ధి గురించి ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను. మంచినీటి విషయంలో హైదరాబాద్‌కి పట్టిన గతే వైజాగ్‌కి పట్టింది. అక్కడ కూడా రోజు విడిచి రోజు నీరందిస్తున్నారు. విశాఖపట్టణాన్ని అభివృద్ధి చేయాలనే ఆలోచన ప్రభుత్వంకి ఉంది. హైదరాబాద్ ఆంధ్ర ప్రదేశ్‌కి రాజకీయ రాజధానైతే, ఆంధ్ర ప్రదేశ్‌కి విశాఖపట్టణం ఆర్థిక, పారిశ్రామిక రాజధాని కాబోతోంది. విశాఖపట్టణంలో విమానాశ్రయాన్ని అభివృద్ధి చేసుకొంటున్నాము. విశాఖలో ఫార్మా సిటీని, స్పెషల్ ఎకనామిక్ జోన్‌ని ఏర్పాటు చేసుకొంటున్నాము. విశాఖపట్టణాన్ని పర్యాటక రాజధానిగా చేస్తున్నారు. అరకు వ్యాలీని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని అనుకొంటున్నారు. భీమిలీలో ఉన్న సాగరతీర సౌందర్యాలను ప్రపంచానికి అమ్మేద్దాం. అభివృద్ధి చేద్దామని చెపుతున్నాము. ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకొంటూ, విదేశీ పర్యాటకులను ఆకర్షించాలని కోరుకొంటున్న తరుణంలో, ఈ ప్రాంతంలో త్రాగడానికి నీరు లభ్యమవడం లేదనే అపవాదు ఇతర దేశాలకు, మన దేశంలోని ఇతర రాష్ట్రాలకు తెలిస్తే పర్యాటక అభివృద్ధి, పారిశ్రామికాభివృద్ధి ఎట్లా జరుగుతుందని అడుగుతున్నాను. విశాఖపట్టణంకి మంచినిటి సరఫరా సక్రమంగా జరగకపోతే, ఈ ప్రాంత అభివృద్ధి సన్నగిల్లుతుంది. నష్టపోవడం జరుగుతుం దని తెలియజేస్తున్నాను. విశాఖపట్టణ మంచినీటి పరిస్థితి అధ్వాన్నంగా తయారైన పరిస్థితుల్లో ముఖ్యమంత్రి గార్ని మేము వెళ్లి క లిసినప్పుడు సానుకూలంగా స్పందించారు. రూ.350 కోట్లతో మొదటి ఫేజ్ గోదావరి జలాలను ఎత్తి పోతల పథకం ద్వారా వచ్చే నవంబరు నాటికి విశాఖపట్టణానికి అందించి తీరుతామని చెప్పారు. విశాఖపట్టణం అభివృద్ధి చెందాలంటే ఈ నీటి ప్రాజక్టు కావాల్సిందేనని అంగీకరించి ముఖ్యమంత్రి గారు చర్యలు గైకొంటున్నందుకు ఈ సభ ద్వారా, విశాఖపట్టణ ప్రజలందరి తరపున అభినందనలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మా జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రైన బి.వి.మోహనరెడ్డి గారు కూడా ముఖ్యమంత్రి గారితో సంప్రదించి మంచినీటి ప్రాజక్టు సాధనకు సహకరించినందుకు వారిని కూడా ఈ సభా ముఖంగా అభినందిస్తున్నాను. వచ్చే వారానికల్లా ముఖ్యమంత్రి గారితో శంకుస్థాపన జరిపించే విధంగా చర్యలు గైకొని ఆ కార్యక్రమంలో మాకు కూడా పాల్గొనే అవకాశం కల్పిస్తారని ఆశిస్తున్నాను. మోహనరెడ్డి గారు మంచి ముహూర్తం చూసి శంకుస్థాపన చేసే కార్యక్రమాన్ని చేస్తారని భావిస్తున్నాను. మరో మారు ముఖ్యమంత్రి గార్కి విశాఖపట్నంపై చూపిన ప్రేమకు సభా ముఖంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు (నరసన్నపేట):- అధ్యక్షా, గౌరవ సభ్యులు హరిబాబు గారు, ముఖ్యమంత్రి గార్ని కలిసినప్పుడు వారు ఇచ్చిన హామీని సభ వారికి తెలియజేసి సంతృప్తిని కలుగజేశారు. విశాఖ పట్టణం లాంటి పట్టణానికి నీరు అందించేందుకు ముఖ్యమంత్రి గారు శంకుస్థాపన చేస్తారని, ముఖ్యమంత్రి గార్కి కృతజ్ఞతలని చెప్పారు. మేము కూడా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. శంకుస్థాపనలు చేయడంలో వెనుక , ముందు ఈ ప్రభుత్వం చూడదు. అయితే, నీరు అందించే కార్యక్రమనికి వచ్చేప్పటికి నీరు ఉండరని నా అనుమానం.

(అంతరాయం)

శ్రీ బి.వి.మోహనరెడ్డి :- అధ్యక్షా, మేము రేపు మొదటి వారంలో శంకుస్థాపన చేస్తున్నాము. నవంబరు 30 లోగా పూర్తి చేస్తామని మొన్న హౌజ్‌లో చెప్పాను. ముఖ్యమంత్రి గారు క్లియర్ డైరెక్షన్‌తో ఉన్నారు. ఈ స్కీమ్ నిమిత్తం అన్ని టై అప్ చేసుకొంటున్నాము. నవంబరు 30 నాటికి కంప్లీట్ చేయబోతున్నాము.

మ.12.20

శ్రీ టి. సీతారాం :- అధ్యక్షా, ధర్మాన ప్రసాదరావు గారికి పేరెంట్స్ ఏ ముహూర్తాన ఆ పేరు పెట్టారో గాని, ఒక్కోసారి నేను చాలా బాధపడుతూ ఉంటాను. ఆయన చాలా బాగా మాట్లాడతారు. ఎలా అంటే, నేతి బీరకాయలో నేయి ఎంత ఉందో ధర్మాన ప్రసాదరావులో ధర్మం అంత ఉంది. ఇప్పుడు ఆయన మేము శంకుస్థాపన చేస్తాము, నీళ్లు మేము వదలడం జరుగుతుంది అంటున్నారు. ఒకటే మనవి చేస్తున్నాను, వారు చాలా ఆశ నిరాశల మధ్య కొట్టుమిట్టాడుతున్నారు. కాబట్టి, మీరు ఆశ పడవద్దు, చాలా కాలం నుంచి ఆశతో ఉన్నారు. మీరు పొరబాటున కూడా పగటి కలలు కనవద్దు. మీకు అధికారం సుదూరంలో ఉంది. మీరు అధికారంలోకి రావాలనేటటువంటి ప్రయత్నంలో వెనుకకు రాలేనంత దూరంలో పయనించారు. People have lost confidence and credibility on you. ఖచ్చితంగా ఈ రోజు మనవి చేస్తున్నాను. మీకు రాదు. మీరు కల కనవద్దు. ఖచ్చితంగా మేము శంకుస్థాపన చేస్తాము. మేము నీళ్లిస్తాము. ఈ రాష్ట్రానికి విజన్ 2020 లక్ష్యం సాధిస్తాము. స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యాన్ని సాధించేంత వరకూ తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంటుంది. ఇది రోల్ మోడల్ స్టేట్‌గా ఈ జాతిని ప్రభావితం చేస్తుంది. అది గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో జరిగి తీరుతుందని వారికి మనవి చేస్తున్నాను. మీకు కూడా మంచినీళ్లిస్తాము. మీ చేత కూడా నీళ్లు తాగిస్తాము. మీరు తొందర పడవద్దని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :- అధ్యక్షా, బావాబావ మరదుల మధ్య సంభాషణ చాలా బాగుంది. అది వారిద్దరికే పరిమితం అయివుంటే బాగుండేది. కాని చాలా దూరం వెళ్లారు. సీతారాం గారికి నా మనవి, అతని డిపార్టుమెంటు బాగా ఉంది. ఊరూరా వాడవాడలా సందుసందులా చాలా పుష్కలంగా దొరుకుతోంది. కానీ రాష్ట్రంలో మంచినీరు దొరకడం లేదు. మోహనరెడ్డి గారు చెప్పారు. హరిబాబు గారు కృతజ్ఞతలు చెప్పారు. మా నాగేందర్ వుంటే బాగుండేది. హైదరాబాదులో నీరివ్వకపోతే అతని చెవి పట్టుకోమన్నారు. మరి ఒక చెవి అప్పుడే లేదు. ఈ ఒకటి కూడా లేకుండా చేస్తారో ఏమో. హరిబాబు గారు ఆ కృతజ్ఞతలు చెప్పేటప్పుడు జాగ్రత్తగా చేయండని మనవి చేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- మీరొకటి, వారొకటి మాట్లాడితే సబ్జెక్టు పూర్తి కాదు. హరిబాబు గారూ మాట్లాడండి.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్(డోర్నకల్) :- అధ్యక్షా, మంత్రి సీతారాం గారు మాట్లాడుతూ మాకు మంచినీళ్లు దొరుకుతాయని, మేము తెస్తామని చెప్పారు. వచ్చేది ఎండాకాలం. ఎండాకాలంలో అందరికీ నీళ్లు దొరికేలా చేయండి. మంచినీళ్లు తాగించాలని వారు చూస్తున్నారు. గ్రామాలలో నీళ్లు లేక వలసలు పోతున్నారు. వారికి మంచినీళ్లు తాగిస్తే చాలు. వచ్చేది ఎండా కాలం.

డా. కె. హరిబాబు :- మోహన్‌రెడ్డి గారు జంట నగరాలకు కృష్ణా జలాలు తెప్పించడం ఆలస్యమైందని అన్నారు. తప్పకుండా మా విశాఖపట్నం వచ్చిన ఎవరూ కూడా విశాఖపట్నం చూసి 4 రోజులుంటే దానిని ఎవరూ మరచిపోలేరు. విశాఖపట్నం సౌందర్యం ప్రేమలో పడి మా అవసరాలు తీరుస్తారని అనుకుంటాను. కాబట్టి నవంబరులో తప్పకుండా ఆ ప్రాజెక్టు పూర్తి అవుతుందని నేను భావిస్తున్నాను. గౌరవ సభ్యులు ప్రసాదరావు గారు మాట్లాడుతూ, శంకుస్థాపన చేస్తే సరిపోదు. అది పూర్తి కావాలి అన్నారు. ఈ శంకుస్థాపన చేయడం అందరికీ అలవాటైపోయింది. పోలవరం ప్రాజెక్టుకు కూడా గౌరవ ముఖ్యమంత్రి అంజయ్య గారు 1980వ సంవత్సరంలో శంకుస్థాపన చేశారు. కాని ఇంతవరకూ కాలేదు. అన్ని ప్రభుత్వాలలో ఇది

జరుగుతున్నదే.  నా రిక్వెస్టు ఏమిటంటే, విశాఖపట్నం విషయంలో మీరు ఆ విధంగా అమలు చేస్తారని, నవంబరులో మంచినీళ్లు తప్పకుండా తెస్తారని విశ్వసిస్తున్నాను.  మీరు ఆ విధంగా చర్య తీసుకుంటారని ముఖ్యమంత్రి గారు ఆ విధంగా పూర్తి చేస్తారన్న విశ్వాసాన్ని ఈ సభా ముఖంగా మీ దృష్టికి తెస్తున్నాను.  మంచి నీళ్ల విషయంలో అనేక ప్రాంతాలలో అనేక జిల్లాలలో ఇబ్బందులున్నాయి.  కరీంనగర్ వంటి ప్రాంతాలలో ఇబ్బందులున్నాయి.  గోదావరి ప్రాజెక్టుల విషయంలో నేను ఇందాకా చెప్పాను. ఇచ్చంపల్లి, ఎల్లంపల్లి, దుమ్ముగూడెం, పోలవరం, ముఖ్యమంత్రి గారు శంకుస్థాపన చేసిన దేవాదుల విషయంలో కూడా శ్రద్ధ వహించి పనులు చేయాలని కోరుతున్నాం. అలాగే కరీం నగరుకు ఇచ్చిన వరద కాలువలో కూడా 4 జిల్లాలకు మేలు జరుగుతుంది. కాబట్టి ఈ విషయం తప్పకుండా ప్రభుత్వం దృష్టిలో పెట్టుకుని పని చేస్తుందని మనవి చేస్తున్నాను.  ఈరోజు ఆంధ్రప్రదేశ్ యొక్క అభివృద్ధి విశాఖపట్నం యొక్క అభివృద్ధి మీద ఆధారపడి ఉందని ఇప్పుడే చెప్పాను.  అక్కడ అభివృద్ధి చెందినట్లయితే రాష్ట్రం అంతా అభివృద్ధి చెందుతుంది.  శాసనసభలో గౌ. ఆర్థిక మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి ఉన్నారు కాబట్టి  వారికి అపీల్ చేస్తున్నాను.  ఈరోజు మహారాష్ట్రలో రాజధాని ముంబాయిలో శాసనసభ సమావేశం అవుతున్నప్పటికీ సెక్రటేరియట్  అక్కడ ఉన్నప్పటికీ కూడా విదర్భ ప్రాంతంలోని నాగపూరులో శాసనసభ యొక్క సీతాకాల సమావేశాలు జరుగుతాయి.  నేను ఈ సభాపూర్వకంగా మీ ద్వారా శాసనసభా వ్యవహారాల మంత్రి గారికి, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసేది, విశాఖపట్నం లాంటి సుందర నగరం, ప్రశాంత నగరం.  మంచి వాతావరణం, సముద్ర తీరంలో మన శాసనసభ సీతాకాల సమావేశాలు ఏర్పాటు చేసే విషయాన్ని అందరూ ఆలోచించాలి.  సభ్యులకు మంచి ఆహ్లాదం కలుగుతుంది.  వారు మంచి ఆలోచనలతో మాట్లాడతారు.  మంచి ఆలోచనలతో ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి కోసం సమావేశం కావడానికి అవకాశం ఉంటుంది.  కాబట్టి విశాఖపట్నంలో రాష్ట్ర శాసనసభ యొక్క సీతాకాల సమావేశం ఏర్పాటు చేసే విషయంలో వారిని తప్పకుండా ఆలోచించమని మనవి చేస్తున్నాను.

ఈరోజు మన రాష్ట్రం వ్యవసాయ ప్రధాన రాష్ట్రం అన్నారు.  నూటికి 70 మంది ప్రజలు వ్యవసాయం మీద, వ్యవసాయ ఆధారిత వృత్తుల మీద ఆధారపడి జీవనం సాగిస్తున్నారు.   ఈ రోజు వ్యవసాయం విషయంలో అనేకమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ తుఫానులు, ప్రకృతి వైపరీత్యాలు నీటి పారుదల విషయంలో, నకిలీ విత్తనాల విషయంలో అనేక ఇబ్బందులు రైతులు ఎదుర్కొంటున్నప్పటికీ అదృష్టవశాత్తు రాష్ట్రానికి, వ్యవసాయానికి మంచి రోజులు రాబోతున్నాయి.  ప్రస్తుతం వ్యవసాయాన్ని నమ్ముకున్న రైతు అప్పుల ఊబిలో కూరుకుపోయే ప్రమాదం ఉంది.  రాబోయే రోజులలో  వ్యవసాయాన్ని వృత్తిగా కొనసాగించే అవకాశం వుంటుందాన్న ఆవేదనతో రైతు వున్నాడు.  రాబోయే రోజులలో  దేశంలో, ప్రపంచంలో  రైతులకు  వచ్చే అవకాశాల గురించిఈ  శాసన సభ ద్వారా మనం  అవగాహన కల్పించవలసిన అవసరం వుందని  తెలియజేస్తున్నాను.   ఈ నాడు మన దేశానికి, మన రాష్ట్రానికి  వ్యవసాయానికి వున్న  అవకాశాలు  ప్రపంచంలో ఏ దేశంలోనూ లేవు.  మిగతా దేశాలలో సంవత్సరానికి 6 మాసాలు మంచుతో కప్పబడి వ్యవసాయానికి  అర్హత లేని భూములు వున్నాయి.   మన భారత దేశంలో సంవత్సరానికి 365 రోజులూ వ్యవసాయానికి అనుకూలమైన భూములు, పరిస్థితులు, వాతావరణం  వుండటమే కాదు, కష్టపడి పనిచేసే రైతులు, కష్టపడి వ్యవసాయానికై  శ్రమించే రైతులు, వ్యవసాయ కార్మికులు ఉన్నారు.   వారందరి శ్రమ ఫలితంగా ఈ రోజు ప్రపంచంలో ఆంధ్ర ప్రదేశ్ , భారత దేశం వ్యవసాయంలో అగ్రగామిగా నిలిచాయి.  వ్యవసాయంలో అగ్రగామిగా వుంది మన దేశం వుంది. అదృష్టవశాత్తూ ఈవేళ పెట్రోలుతో ఇథనాల్  మిశ్రమం చేసే అవకాశం మనకు లభించింది.      ఈ రోజు ప్రభుత్వం 5 శాతం ఇథనాల్‌ను పెట్రోలుకు కలిపి వాడే అవకాశం కల్పించింది.  రాబోయే రోజుల్లో 20 శాతం ఇథనాల్‌ను పెట్రోలుతో మనం మిశ్రమం చేసి వాడుకునే అవకాశం కలుగుతుంది.  ఇదే పరిస్థితి వస్తే ఈ రోజు  వేలాది కోట్లాది రూపాయల క్రూడ్ ఆయిల్‌ను దిగుమతి చేసుకోవచ్చు.  మన రైతుల ద్వారా  విదేశీ మారక ద్రవ్యం  సంరక్షించుకునే అవకాశం ఈ  విత్తనాల ద్వారా మనకు లభిస్తుంది.
మ.12.30

ఈ విషయాలు ఇంతకుముందే ఆలోచించుకోవలసింది ఆలస్యం  అయినా ఫర్వాలేదు.  ఇప్పుడు అయినా మనం ఈ విషయంలో ఆలోచన చేసి సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు అందుబాటులోకి రావాలి.  చెక్కెర పరిశ్రమ ద్వారా  విత్తనాలను

పెట్రోల్‌లో కల్పడం ద్వారా చెరకు పండించే రైతులకు ఈ విధమైన అవకాశాలు రాబోతున్నాయి. వారియొక్క ఆర్థికాభివృద్ధి ఏ విధంగా కలుగబోతుందో వారికి అవగాహన కల్గించాల్సిన అవసరం వుంది. యత్రపా అనే మొక్కలను పెంచడం ద్వారా బైయోడీజల్ మనం తయారు చేసుకొని దానికి ప్రత్యామ్నాయంగా తీసుకొనే అవకాశాలు మన రైతాంగానికి లభించబోతున్నాయి. ప్రపంచ దేశాలకు కావలసిన ఆక్వాకల్చర్ ద్వారా మత్స్య ఉత్పత్తులను మనం ప్రపంచ దేశాలకు ఎగుమతి చేస్తున్నాము. మన దేశం నుంచి 6300 కోట్ల రూపాయలు చేపలు, రొయ్యలు ఎగుమతి అవుతూవుంటే ఒక్క ఆంధ్రప్రదేశ్ నుంచి రెండు వేల కోట్ల రూపాయలు మత్స్య ఉత్పత్తులు ఎగుమతి అవుతున్నాయి. సముద్రతీర ప్రాంతాలలో ఉన్నటువంటి జిల్లాలో సముద్ర నీటిని ఉపయోగించుకొని ఆక్వా కల్చర్ ద్వారా రైతులకు పండించే అవకాశాలు వచ్చాయి. ఇంకొక అవకాశం కూడా లభించింది. తెలంగాణా, రాయలసీమ జిల్లాలో మంచి నీటి చెరువుల ద్వారా క్యాంఫీ అనేటటువంటి రొయ్యల ఉత్పత్తి చేసే అవకాశం రైతాంగానికి లభిస్తుంది. రొయ్యలకు అమెరికా లాంటి దేశాల్లో చాలా డిమాండ్ వస్తుంది. రైతులు వరి పొలంలో వరి వేసుకుంటే 5, 8 వేల రూపాయలు ఆదాయం వస్తువుంటే రొయ్యల పెంపకం వల్ల ఎకరానికి 30, 40 వేలరూపాయలు ఆదాయం వచ్చే అవకశాలు ఉన్నాయి. ఫిసీ కల్చర్, ఫ్లోరీ కల్చర్, పూలను ఉత్పత్తి చేసి ఇతర దేశాలకు ఎగుమతి అవకాశాలు, హార్టీ కల్చర్, అగ్రికల్చర్ ఎక్స్‌పోర్ట్సు , మన రాష్ట్రంలో పండించుకొనే కూరగాయల వరకు ఇతర దేశాలకు ఎగుమతి చేసే అవకాశాలు ఉన్నాయి. గతంలో కూడా చెప్పాను మనకు బ్రహ్మాండమైన అవకాశాలు ఉన్నాయి. ఈ అవకాశాలను మనం ఉపయోగించుకోవడం లేదు. బంగినపల్లి మామిడి పళ్లు ఎవరి దగ్గరకు తీసుకొని వెళ్లినా రుచి చూపిస్తే బంగినపల్లి మామిడి పండ్లను ఎవరైనా మర్చిపోతారా? నూజివీడు రసం మామిడి పండ్లను ప్రపంచంలో ఏ మూలకు తీసుకొని వెళ్లినా ఏ మనిషికి రుచి చూపించినా నూజివీడు రసాన్ని మర్చిపోలేని పరిస్థితి వుంది. ఇట్లాంటి భ్రహ్మాండమైన అవకాశాలు మనం ఎగుమతి చేసే ప్రపంచ దేశాలకు మన రైతాంగానికి ఎక్కువ ఆదాయాలు వచ్చే కొన్ని చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. దేశంలో విమానాలు తయారు చేసి సంపాదించలేని, కంప్యూటర్సు హార్డ్‌వేరు తయారు చేసి సంపాదించలేని , జిఎస్‌డిపి కంట్రిబ్యూట్ చేయాలంటే అది వ్యవసాయం ద్వారా మాత్రమే సాధ్యం అవుతుంది, దాని పట్ల శ్రద్ధ వహించవలసిన అవసరం వుందని మనవిచేస్తున్నాను. అట్లాగే నీటి వినియోగం బడ్జెటులో డ్రిప్ ఇరిగేషన్ మేము ఎంకరేజ్ చేస్తూ నీటి వినియోగం మీద ప్రత్యామ్నాయ పంటల మీద ప్రచారం చేస్తారని చెప్పారు, చాలా సంతోషం . ఇవాళ మలేషియాలో పామాయిల్ మీద వాళ్లయొక్క ఆర్థిక వ్యవస్థ ఆధారపడి వుంది. పామాయిల్ గింజలు వంట నూనె కోసం పనికి వచ్చే గింజలు ఎగుమతి చేయడం ద్వారా పూర్తిగా దేశపు ఆర్థిక వ్యవస్థ ఆధారపడి ఉన్నా ఇన్ని అవకాశాలు ఉన్నప్పుడు వ్యవసాయ ఆధారంగా ఈ దేశంయొక్క ఆర్థిక వ్యవస్థని మనం ఎందుకు తీర్చిదిద్దుకోలేకపోతున్నాము ఆలోచించవలసిన అవసరం వుంది. కాబట్టి దేశంయొక్క ఆర్థికవ్యవస్థ బాగుపడాలన్నా రాష్ట్రం ఆర్దిక వ్యవస్థ బాగుపడాలన్నా ఒక విషయం నూటికి 70 శాతం ప్రజలు ఏ

వృత్తి మీద జీవనం కొనసాగిస్తున్నారో ఆ విధానాన్ని లాభసాటి వృత్తిగా తయారు చేయడం దాని కోసం విధానాలు నిర్ణయించడం . దాని కోసం మన చర్యలు తీసుకోవడం ద్వారా 70 శాతం మంది ప్రజల ఆర్థిక అభివృద్ధిని పెంచడం ద్వారా మాత్రమే దేశం యొక్క రాష్ట్రం యొక్క అభివృద్ధిని సాధించగలమనే విషయాన్ని ప్రభుత్వం గుర్తుంచుకోవాలి. ఈరోజు రాష్ట్రంలో కరువు తాండవిస్తుంది వర్షాభావం వుంది ప్రభుత్వ లెక్కల ప్రకారమే పంటపొలం విస్తీర్ణం తగ్గింది, పంట దిగుబడి తగ్గింది. అప్పు తీసుకొని పంట వేసిన ప్రతి రైతు ఇవాళ ఇన్సూరెన్సు ప్రీమియం కట్టారు. ఇన్సూరెన్సు ప్రీమియం కండిషన్ ఏమంటే గత 3,4 సంవత్సరాలుగా ఉన్నటువంటి యావరేజ్‌క్రాప్ ఈల్డు కంటే ఏ సంవత్సరం అయితే తక్కువ వస్తుందో ఆ తక్కువ వచ్చిన రైతుకి క్రాప్ ఇన్సూరెన్సు పరిహారం చెల్లించవలసిన అవసరం వుంది. ఇవాళ కరువు వచ్చి పంట ఈల్డు తగ్గింది . కరువు వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారు, వారియొక్క పంట ఈల్డు తగ్గింది, తగ్గినప్పుడు రైతుల ప్రీమియంకు అనుగుణంగా ఇన్సూరెన్సు కంపెనీ నుంచి రావలసిన పరిహారం కోసం ఏ విధంగా ధరాఖాస్తు పెట్టుకోవాలో, ఏ విధంగా సర్టిఫికెట్టు ఇవ్వాలో ప్రభుత్వం ఏ విధమైన డేటాని ఈ ఇన్సూరెన్సు కంపెనీకి ఇవ్వాలో అనే విషయంలో ఏ విధమైన చర్యలు తీసుకోవడం లేదు, ఈ విషయాన్ని సభదృష్టికి తీసుకురావడానికి విచారిస్తున్నాను. ఇవాళ డిపార్టుమెంటు ఆఫ్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్సు వారు జిల్లా వారిగా మండలం వారిగా గత 4,5 సంవత్సరాల నుంచి ఉత్పత్తి ఎలా వుంది, ఈ సంవత్సరం ఏ మండలంలోపంట తగ్గింది అనే డేటాను

ఇన్సూరెన్సు కంపెనీలకు సమర్పించినప్పుడే రైతులకు ఇన్సూరెన్సు ద్వారా లబ్ది చేకూరుతుంది. కాబట్టి ప్రభుత్వం చర్యలు తీసుకొని నేషనల్ అగ్రికల్చర్ స్కీమ్‌లో రైతులుకు సహాయం చేయాలనే ప్రభుత్వ శాఖలు అన్నీ పనిచేసి ఇన్సూరెన్సు కంపెనీలకు కావలసిన సమాచారం అందించి రైతులకు సహాయం చేయాలని మీ ద్వారా కోరుతున్నాను. మేత దొరక్క అనేక జిల్లాల్లో పశువులను కబేళాలకు తరలించే పరిస్థితి వచ్చింది. ఏ జిల్లాలో అయినా పశువులకు మేత తరలించాలంటే రైల్వే వేగన్సు ఉచితంగా ఇస్తామని రైల్వే మంత్రి బండారు దత్తాత్రేయగారు చెప్పారు. ప్రభుత్వం రైల్వే వ్యాగన్లు ఉచితంగా ఉపయోగించుకోవాలని మేత అవసరమైన జిల్లాలకు తరలించే కార్యక్రమాన్ని చేయాలని మనవిచేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రుణాలపై వడ్డీ మాఫీ విషయంలో కొంత యాంబిక్యుటి వుంది. వచ్చిన ఉత్తర్వులో రైతులకు ఉపయోగకరంగా లేవు అనే విషయాన్ని రైతులు చెబుతున్నారు. మన ముఖ్యమంత్రిగారు కూడా సభలో చెప్పారు. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి ఈయొక్క వడ్డీ మాఫీ విషయంలో రైతుకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను. విద్యుత్‌చ్ఛక్తి విషయంలో నిన్న చాలా చర్చ జరిగింది. మన రాష్ట్రంలోఉన్న కరెంటుసమస్య తీరాలంటే మన అవసరాలకు సంబంధించినంతవరకు కావలసిన ఉత్పత్తి జరగటేదు. కనీసం రాబోయే 4,5 సంవత్సరాలలో అయినా 5 వేల మెగావాట్సు ఉత్పత్తి చేయకపోతే మన అవసరాలు తీరవు. వ్యవసాయ పంపు సెట్లకు, రాబోయే పరిశ్రమలకు కావలసిన విద్యుత్ అవసరాల గురించి లేకపోతే మనందరం హాయిగా నివాసం చేయడానికి హాయినయిన జీవితం గడపడానికి 24 గంటలు పవర్‌కట్ లేని జీవితం కావాలంటే గృహ అవసరాలకు విద్యుత్ కావాలంటే కనీసం 5 వేల మెగావాట్సు విద్యుత్‌ని మన రాష్ట్రంలో ఉత్పత్తి చేసుకోవాలి, ఆ విషయాన్ని తప్పనిసరిగా ఆలోచించవల్సియున్నది. సంస్కరణలు అమలు చేయడం ద్వారాసంస్కరణవల్ల కల్గే ప్రయోజనాలను విద్యుత్ వినియోగదారులకు సమకూర్చాలి . ఆ విధంగా ప్రభుత్వం చర్చలు తీసుకోవాలని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.
మ.12.40

అధ్యక్షా, ఈరోజు మన దేశ సమస్యలకు ప్రధాన కారణాలు రెండు ఉన్నాయి. అవి 1) అవిద్య (ఇల్లిటరసీ), ఎక్కువమంది చదువుకోకపోవటం 2) జనాభా పెరుగుదల. జనాభా పెరుగుతోంది, నిరక్షరాస్యత అట్లానే ఉంది. నేను వ్యక్తిగతంగా అనుకునేదేమంటే ప్రతిఒక్కరిని విద్యావంతుని చేయగలిగినప్పుడే, ప్రతిఒక్కరికి పరిమిత కుటుంబంయొక్క ఆవశ్యకత తెలియచెప్పి కుటుంబనియంత్రణ పాటించగలిగినప్పుడే తప్పనిసరిగా ఈ దేశంలో నూటికి 90% సమస్యలు పరిష్కారమౌతాయని విశ్వసిస్తున్నాను. మీరు మమల్ని విదేశాలకు పంపుతున్నారు కాబట్టి ఇక్కడ నేను విదేశాలగురించి ఉదహరించక తప్పదు. మేము విదేశాలకు వెళ్లి స్టడీచేసిన అంశాలను చెప్పే అవకాశం ఇక్కడే దొరకుతుంది, ఎక్కడా దొరకదు. అంత డబ్బు ఖర్చుపెట్టి మమ్మల్ని పంపించారు కాబట్టి ముఖ్యమైన రెండు, మూడు విషయాలను మీ దృష్టికి తీసుకురావలసిన అవసరం ఉన్నది.

అధ్యక్షా, చిన్న దేశాలలో 10% పైన ఉనటువంటి ఆర్థిక అభివృద్ధి రేటు ఏవిధంగా సాధ్యమైనదని తెలుసుకున్నప్పుడు రెండు విషయాలు గమనించాము. ఈ దేశాలన్నింటిలో అక్షరాస్యత నూటికి 80% పైన ఉంది. ఈ దేశాలలో పరిమిత కుటుంబం ఉంది. పాప్యులేషన్ కంట్రోల్ చర్యలు ఉన్నాయి. చైనాలో ''One or none'' ''ఒకరు లేదా లేకుండా ఉండటం'' అనే విధానం అమలులో ఉన్నది. అన్ని దేశాలు ఈరోజు అభివృద్ధిపథంలో పయనిస్తున్నాయంటే దానికి ఉన్న రెండే రెండు కారణాలు, ప్రతిఒక్కరిని విద్యావంతులను చేయటం, అలాగే జనాభాను నియంత్రిం చుకోవటం. అలాగే మన ప్రభుత్వం ఈ రెండు విషయాలను తప్పనిసరిగా గుర్తించాలని మనవిచేస్తున్నాను. ''సర్వశిక్షా అభియాన్'' పేరుతో ప్రతి ఒక్కరిని విద్యావంతులు చేయాలనే ఉద్దేశ్యంతో కేంద్రప్రభుత్వం ఏ కార్యక్రమం అయితే అమలుచేస్తుందో దానివల్ల ఈరోజు మనం కూడా లబ్దిపొందాలని కోరుకుంటున్నాను.

మనం చాలా చర్యలు తీసుకుంటున్నాము. మానవ వనరుల అభివృద్ధి కోసం చాలా ప్రయత్నం చేస్తున్నాము. నాకైతే సంతోషంగా ఉన్నది. మనం ఈరోజు మంత్రివర్గంలో కూడా ఎడ్యుకేషన్‌కు చాలా ప్రాధాన్యం ఇస్తున్నాము. ఎడ్యుకేషన్‌కు

సంబంధించి మనకు ముగ్గురు మంత్రులు ఉన్నారు. స్కూల్ ఎడ్యుకేషన్, హయ్యర్ ఎడ్యుకేషన్, టెక్నికల్ ఎడ్యుకేషన్‌లకు మంత్రులు ఉన్నారు. రాబోయే 4, 5 సంవత్సరాల్లో ప్రతి జిల్లాల్లో కూడా మెడికల్ కాలేజ్, ఇంకా డెంటల్ కాలేజ్ కూడా పెట్టుకోబోతున్నాము. రాబోయే 2, 3 సంవత్సరాల్లో మెడికల్ ఎడ్యుకేషన్‌కు కూడా ఒక మంత్రి వస్తారేమో! ఇంతమంది మంత్రులను పెట్టుకుని కూడా మనం ఎడ్యుకేషన్ విషయంలో ఇంకా కొన్ని చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. ఈరోజు యూనివర్సిటీల విషయంలో మిగతా కాలేజెస్ విషయంలో మనం తప్పకుండా కొన్ని చర్యలు తీసుకోవాలి. విశ్వ విద్యాలయాల్లో ప్రొఫెసర్స్ రిటైర్ అయిపోతున్నారు. కాని మనం క్రొత్తవారిని నియమించుకోవటంలేదు. కొన్ని శాఖలు అయితే ఉపాధ్యాయులు లేక మూతపడే పరిస్థితిలో ఉన్నాయి. డిపార్ట్‌మెంట్‌లే ఎత్తివేసే పరిస్థితికి వస్తున్నాము.

విశ్వవిద్యాలయాల్లో యాజమాన్యాన్ని చూసే బాధ్యత ఉన్న ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మూడు సంవత్సరాలకు ఒకసారి ఏర్పాటుచేసుకోవాలి. 3 సంవత్సరాల కాలపరిమితికి నియమించుకున్న ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ఈ రాష్ట్రంలో 7 సంవత్సరాలు దాటినా 3 సంవత్సరాల కాలపరిమితికి ఉన్నవారే కొనసాగుతున్నారు. దీనిని పునర్వవస్థీకరించుకోవలసిన అవసరం ఉంది. మొట్టమొదట శాసనసభా సమావేశాలలో గౌరవసభ్యులు, మిత్రులు లక్ష్మణ్‌గారు ఈ విషయమై అడిగిన ప్రశ్నకు త్వరలో ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్స్‌ను పునర్వవస్థీకరించబోతున్నామని చెప్పిన సమాధానం గాలిలో కలసిపోయింది. ఈనాటివరకు రాష్ట్రంలో ఉన్న విశ్వవిద్యాలయాలలోని ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్స్‌ను పునర్వవస్థీకరణ చేయకపోవటానికిగల కారణం ఏమిటి? ఈ విషయలపైన దృష్టి పెట్టాలి.

ఈరోజు రాష్ట్రంలో ఇంజనీరింగ్ కళాశాలలు వచ్చాయి. 217 ఇంజనీరింగ్ కళాశాలలు 68,700 మంది విద్యార్థులను ఈరోజు ఇంజనీర్లుగా తయారుచేసే పరిస్థితి నేడు రాష్ట్రంలో ఉన్నది. చాలా సంతోషంగా ఈ పరిణామాన్ని ఆహ్వానిస్తాను. మానవ వనరులను మనం ఆవిధంగా అభివృద్ధిచేసుకుంటున్నాము. ఇక్కడ ఒక విషయాన్ని టెక్నికల్ ఎడ్యుకేషన్ మంత్రిగారి దృష్టికి తీసుకురాదలచాను. జె.ఎన్.టి.యు. క్రింద ఇంజనీరింగ్ కాలేజ్ ఉంది, ఆంధ్ర యూనివర్సిటి క్రింద ఇంజనీరింగ్ కాలేజ్ ఉంది, ఉస్మానియా యూనివర్సిటి క్రింద ఇంజనీరింగ్ కాలేజ్ ఉంది, వెంకటేశ్వర యూనివర్సిటి క్రింద ఇంజనీరింగ్ కాలేజ్ ఉంది, కాకతీయ యూనివర్సిటి క్రింద ఇంజనీరింగ్ కాలేజ్ ఉంది. జె.ఎన్.టి.యు. క్రింద ఉన్న ఇంజనీరింగ్ కళాశాల్లో మాత్రమే ఉపాధ్యాయులను నియమించుకోవటానికి అనమతించారు. ఆంధ్ర యూనివర్సిటి, ఉస్మానియా యూనివర్సిటి మొదలగు యూనివర్సిటీల పరిధిలో ఉన్న ఇంజనీరింగ్ కళాశాలలో ఈనాటివరకు ఉపాధ్యాయులను నియమించుకునే అవకాశమే లేదు. జె.ఎన్.టి.యు. టెక్నికల్ ఎడ్యుకేషన్ పరిధిలోకి వస్తుంది కాబట్టి వారు అనుమతించారు. ఆంధ్ర, ఉస్మానియా యూనివర్సిటీలు హయ్యర్ ఎడ్యుకేషన్ పరిధిలోకి వస్తాయి కాబట్టి వారు అనుమతి ఇవ్వలేదు. ఇంతమంది మంత్రులు ఉండటంవల్ల ఈ ఇబ్బంది ఏర్పడిందా అని కూడా అనిపిస్తోంది. గతంలో ఇంజనీరింగ్ కళాశాలల్లో అడ్మిషన్ వస్తే విద్యార్థులు యూనివర్సిటీ కళాశాలల్లో సీట్లు నిండిన తరువాతనే ప్రైవేటు కళాశాలలకు వెళ్లేవారు. ఈరోజు మనం తీసుకుంటున్న నిర్ణయాలవల్ల విశ్వవిద్యాలయాల్లో ఉపాధ్యాయులు తగ్గుతూ వచ్చారు. తగినన్ని నిధులు విశ్వవిద్యాలయాలకు సమకూర్చకపోవటంవల్ల విద్యార్థులు ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలల్లో సీట్లు నిండిన తరువాతే విశ్వవిద్యాలయాల్లో సీట్లు పొందే పరిస్థితి ఏర్పడబోతోంది. ఇది మీరు జాగ్రత్తగా గమనించాలి. మనం కొన్ని నిధులు సమకూర్చుకోలేకపోతే పరిస్థితులు మారిపోతాయి. డబ్బులు ఇవ్వమని నేను అడగటంలేదు. రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న పరిమితులు నాకు తెలుసు, నిధులు ఇవ్వలేరని నాకు తెలుసు. ఈ కళాశాలలను పరిపుష్టం చేయాలంటే ఏవిధంగా చేయాలనే విషయంలో నేను ఒక సూచన చేయదలచుకున్నాను. ప్రైవేటు కళాశాలలకు ప్రభుత్వం రూపాయి కూడా ఇవ్వటంలేదు. అయినప్పటికీ వారు అభివృద్ధి చేస్తున్నారు. వారికి ఇచ్చిన అడ్మిషన్ విధానం అటువంటిది. అడ్మిషన్ ఫీజులద్వారా ప్రైవేటు కళాశాలలవారు అభివృద్ధి సాధిస్తున్నారు. నేను మిమ్మల్ని కోరేదేమంటే ప్రభుత్వం నిధులు కేటాయించే పరిస్థితిలో లేనప్పుడు ప్రైవేటుకళాశాలలకు ఇచ్చే అడ్మిషన్ పాలసీనే విశ్వవిద్యాలయాల పరిధిలో ఉన్నటువంటి ఇంజనీరింగ్ కళాశాలలకు కూడా ఇవ్వండి. ఒకే విధమైన పాలసీ కాకుండా వారికి ఒక పాలసీ, వీరికి ఒక పాలసీ పెడుతున్నారు. దీనివవలననే విశ్వవిద్యాలయాల పరిధిలో ఉండే

ఇంజనీరింగ్ కళాశాలలు అభివృద్ధి చెందలేకపోతున్నాయి. అందువల్ల మీరు శ్రద్ధ వహించి ఈ విషయంలో చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

ఈనాడు వైద్యంగురించి ఎక్కువ విషయాలు చెప్పవలసిన అవసరం లేదు. ప్రభుత్వం వైద్య సదుపాయాల కల్పనలో అనేక చర్యలు తీసుకుంటోంది. విశాఖపట్టణంలోని కింగ్ జార్జ్ హాస్పటల్, ఉస్మానియా, గాంధీ మెడికల్ కాలేజ్‌లకు అనుబంధంగా బోధనాసుపత్రులు ఉన్నాయి. నేను ఆర్థికశాఖామంత్రిగారికి సూచించేదేమంటే ఈరోజు మనం అధునాతనమైన పరికరాలను అందించలేకపోతే వైద్య సేవలు అందించే అవకాశం లేదు. వైద్యశాస్త్రం అత్యంత వేగవంతంగా అభివృద్ధి చెందుతోంది. వైద్య సేవలు చేయటానికి కావలసిన పరికరాలు లేకపోతే ప్రజలకు ఎందుకు వైద్య సేవలు చేయలేకపోతున్నారని వైద్యులను అడిగే హక్కు మనకు ఉండదు. కార్పొరేట్ హాస్పటల్స్ వైపు ప్రజలు ఎక్కువగా ప్రభావితులు అవుతున్నారంటే దానికి కారణం కార్పొరేట్ హాస్పటల్స్‌లో ఉండే అధునాతనమైన పరికరాలే. అన్ని హాస్పటల్స్‌లో కార్పొరేట్ హాస్పటల్స్‌కు ధీటుగా ఎక్విప్‌మెంట్ కల్పించమని అడగటంలేదు. రాష్ట్రంలో ఉన్న బోధనా హాస్పటల్స్‌లో మీరు కార్పొరేట్ హాస్పటల్స్‌కు ధీటుగా ఎక్విప్‌మెంట్ సమకూర్చలేకపోతే వైద్యరంగంపై నిర్లక్ష్యం వహించినట్లు అవుతుంది. తప్పకుండా ఈ విషయంలో చర్యలు తీసుకోవాలి. మోడ్రన్ ఎక్విప్‌మెంట్ ఇచ్చే విషయంలో చర్యలు తీసుకోవాలని ఆర్థికశాఖామంత్రిగారిని కోరుతున్నాను. మరొక విషయం కూడా వారి దృష్టికి తీసుకురాదలచాను. ఈ హాస్పటల్స్ నిర్వహణ కోసం క్వార్టర్‌వారీగా నిధులు ఇస్తున్నారు. బడ్జెట్‌లో కేటాయించిన నిధులు ఈ హాస్పటల్స్‌కు అందటంలేదు. సంవత్సరానికి రెండు క్వార్టర్ల నిధులు మాత్రమే విడుదలచేస్తున్నారు. మిగిలిన రెండు క్వార్టర్ల నిధులు మంజూరుచేయటంలేదు. హాస్పటల్స్ డెవలప్‌మెంట్ సొసైటీలో మేమందరం సభ్యులుగా ఉన్నాము. హాస్పటల్స్ అభివృద్ధి చేయటానికి మేము ప్రయత్నిస్తున్నాము. ప్రభుత్వం యూజర్ ఛార్జెస్ పేరుతో డబ్బులు వసూలుచేసి హాస్పటల్స్ అభివృద్ధి చేసుకోమని చెప్పింది. ఆ ప్రకారమే నెలకు రూ.6 నుండి రూ.7 లక్షల వరకు యూజర్ ఛార్జెస్ వసూలుచేసి ఖర్చుపెడుతున్నాము. కాని వీటికి తోడుగా ప్రభుత్వంనుండి రావలసిన నిధులు రావటంలేదు. మెయింటెనెన్స్ గ్రాంట్ రిలీజ్‌కాకపోవటంవల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము. హాస్పటల్స్ నిర్వహణ కష్టమౌతున్నది. ప్రజలకు సేవ చేసే అవకాశాలు తగ్గిపోతున్నాయి.

చివరగా ఒక విషయాన్ని మనవిచేస్తున్నాను. అభివృద్ధి, అభివృద్ధి, అభివృద్ధి అదే మన లక్ష్యం. అభివృద్ధి కోసమే మనం పనిచేయాలి. కాని అభివృద్ధితోపాటు సంక్షేమం కూడా ప్రధానమైనదే. అభివృద్ధికి ఎంత ప్రాధాన్యం ఇస్తున్నామో సంక్షేమానికి కూడా అంతే ప్రాధాన్యం ఇవ్వాలి. ఈరోజు ఒక ప్రధానమైన కార్యక్రమం చేపట్టారు. ఈ రాష్ట్రంలో రాబోయే కొద్దికాలంలో 10 లక్షలమందికి పట్టాలు ఇస్తామని చెప్పారు. చాలా సంతోషం, మంచి కార్యక్రమం, వారు నిర్వహించాలి. అది నిర్వహించటంలో గతంలో జరిగిన తప్పులు మరలా జరగకూడదు. ఈ విషయంలో ఒక ఎగ్జాంపుల్ ప్రభుత్వం దృష్టికి తీసుకురాదలచాను.

మ.12.50

అధ్యక్షా, నేను శాసనసభ్యునిగా ప్రతి జన్మభూమికి హాజరవుతున్నాను. మొట్టమొదటి సారిగా హాజరైనప్పుడు ఏ సమస్య నాదృష్టికి వచ్చిందో మూడున్నర సంవత్సరాల తరువాత ఈనాటికి కూడా అదే సమస్య ప్రస్తావనకు వస్తున్నది. అదేమంటే 1996లో పేద ప్రజలకు మనమందించిన పట్టాలకు ఈరోజు వరకూ వారికి భూమిని చూపించలేక పోయాము. ఈ మూడున్నర సంవత్సరాల తరువాత కూడా ప్రతి జన్మభూమిలోను పేద ప్రజలు వారి పట్టాలకు భూమిని చూపించమని అడుగుతున్నారు. ఈ విషయాన్ని నేను శాసనసభలో కూడా ప్రశ్న రూపంలో లేవనెత్తాను. అట్లాగే కుటుంబ నియంత్రణ చేయించుకున్న వారికి కూడా పట్టాలు ఇస్తామని చెప్పాము. అలా ఇచ్చిన వారికి కూడా భూమిని ఇంతవరకూ చూపించ లేదు. కాబట్టి రేపు మళ్లీ పట్టాలు

ఇస్తామంటున్నారు. అలాంటప్పుడు ఇంతకుముందే పట్టాలిచ్చి భూమిని చూపించని వారికి భూమిని ఇవ్వడంలో ప్రధమ ప్రాధాన్యం ఇవ్వాలని కోరుతున్నాను.

ఇక మన భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత పట్టణ ప్రాంత పేద ప్రజల గృహ నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఒక బ్రహ్మాండమైన పథకం వాల్మీకి అంబేద్కర్ ఆవాస్ యోజన ప్రధాన మంత్రి శ్రీ అటల్ బిహారీ వాజ్‌పాయిగారు హైదరాబాదుకు వచ్చినప్పుడు 50 వేల ఇళ్లను మనరాష్ట్రానికి ముఖ్య మంత్రి గారు మంజూరు చేయించారు. ఈ పథకం క్రింద మన రాష్ట్ర ప్రభుత్వం భరించేది ఏమి వుండదు. కేంద్రం 50 శాతం సబ్సిడీ క్రింద చెల్లిస్తుంది. పది శాతం మాత్రం లబ్దిదారులు భరించుకుంటారు. మిగిలిన నలభై శాతం లబ్దిదారునికి బ్యాంకుల ద్వారా లోన్‌గా అందిస్తే దానిని అతనే తీర్చుకుంటాడు. ఇంతటి బ్రహ్మాండమైన పథకం క్రింద యాభై వేల ఇళ్లు మంజూరైనా అందులో కనీసం పది ఇళ్లైనా కట్టారో లేదో అని నాకు అనుమానం . ఇందులో రాష్ట్ర ప్రభుత్వం భరించేదేమీ లేదు. ఇందులో రాష్ట్రానికి పడబోయే భారం కూడా ఏమీ లేదు. కాబట్టి రాబోయే రోజులలోనైనా ఈ 50 వేల ఇళ్లను కట్టించి పట్టణ ప్రాంతాలలోని పేద ప్రజలకు గృహవసతి కల్పించాలని కోరుతున్నాను. ఆదే విధంగా ఎస్.సి, ఎస్.టి బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలనికూడా కోరుతున్నాను. అంతేకాకుండా కేంద్రప్రభుత్వం రాజ్యాంగ సవరణ ద్వారా ఏర్పాటు చేసిన రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను ఖచ్చితంగా పాటించాలని, ఎస్.సి, ఎస్.టి, బీ.సి విద్యార్థుల స్కాలర్‌షిప్పులను సకాలంలో మంజూరు చేస్తూ ప్రభుత్వం ఆయా సంక్షేమ కార్యక్రమాల పట్ల కూడా దృష్టి పెట్టాలని కోరుతున్నాను. భారత దేశం అభివృద్ధి చెందాలంటే ముందుగా గ్రామీణ భారతం అభివృద్ధి చెందాలన్న ఉద్దేశంతో రాష్ట్రప్రభుత్వాలతో నిమిత్తం లేకుండా గ్రామీణప్రాంతాలను త్వరితగతిన అభివృద్ధి చేయాలన్న ప్రధాన ఉద్దేశ్యంతో కేంద్రప్రభుత్వం మారుమూల గ్రామాలకు రోడ్డు వసతి కల్పించడానికి ఏర్పాటు చేసినమరొక వినూత్నమైన పథకం ప్రధాన మంత్రి గ్రామ్ సడక్ యోజన. తమ గ్రామానికి రోడ్డు వసతి వస్తుందని ఏనాడూ కలలో కూడా ఊహించని కుగ్రామాలకు కూడా ఈ రోజున ప్రధాన మంత్రి గ్రామ్ సడక్ యోజన ద్వారా తారు రోడ్లను లింకు రోడ్లను నిర్మించే వినూత్నమైన కార్యక్రమం ద్వారా అన్ని కుగ్రామాలకు రోడ్డు వసతి ఏర్పాటు చేసుకోవలసిన అవసరం వున్నది. గత సంవత్సరం మూడు వేల ఆరు వందల కోట్ల రూపాయల విలువైన బియ్యాన్ని కేంద్రప్రభుత్వం పనికి ఆహారం పథకం క్రింద అందచేయగా, గ్రామాలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి మనకు బాగా ఉపయోగపడింది. కేంద్రప్రభుత్వం అందించే మరొక వినూత్నమైన కార్యక్రమం మనకు వస్తున్నది. గ్రామాలలో త్రాగడానికి నీటి వసతి లేని చోట త్రాగు నీటి అవసరాలు తీర్చడానికి స్వజలధార పేరుతో గ్రామీణ ప్రాంతాలలోమంచినీటి అవసరాలు తీర్చడానికి ఏర్పాటు చేయబోతున్నారు. ఇలాంటి పథకాలను మనం ఎక్కువగా ఉపయోగించుకోవడం ద్వారా మన రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాలని కోరుతున్నాను. నిన్న రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రిగారి ప్రసంగంలో కేంద్ర పథకాలు 195 దాకా అమలు జరుగుతున్నాయని చెప్పారు. రాష్ట్రప్రభుత్వం కేంద్రం నుండి సాధ్యమైనంత ఎక్కువ నిధులు తీసుకురావాలని వాటిని తగిన విధంగా ఖర్చు పెట్టాలని కోరుతున్నాను. కేంద్రప్రభుత్వం విడుదల చేసే నిధులకు మ్యాచింగ్ గ్రాంట్లు కోసం మనం కేటాయించవలసిన పది, ఇరవై శాతం నిధులను విడుదల చేయని మూలాన కేంద్రం నుంచి రావలసిన ఎనభై తొంభై శాతం నిధులను ఉపయోగించుకోని పరిస్థితులకు స్వస్తి చెప్పి వాటిని రాబట్టుకోవడంలో ఎక్కువ శ్రద్ధ చూపాలి. అదే విధంగా కేంద్ర గ్రాంటులను సకాలంలో పొందడానికి వీలుగా అవసరమైన యుటిలైజేషన్ సర్టిఫికేట్లను ఎప్పటికప్పుడు పంపించి కేంద్రం నుండి ఆ గ్రాంట్లను అధిక సంఖ్యలో పొందేలాగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. నిన్న కేంద్ర రైల్వే బడ్జెటు వచ్చింది. దాని ప్రకారం అనేక రాయితీలు కల్పించడం జరిగింది. రవాణా ఛార్జీలు కూడా తగ్గించడం జరిగింది. అరవై అయిదు ఏళ్ల వయసుగల సీనియర్ సిటిజన్స్‌కు ఇచ్చే రాయితీని అరవై ఏళ్లకే తగ్గించడం జరిగింది. శతాబ్ధి, జన శతాబ్ధి ఎక్స్‌ప్రెస్‌లలో ఛార్జీలను తగ్గించడం జరిగింది. అందులో మన రాష్ట్రానికి అయిదు కొత్త రైళ్లు వస్తున్నాయి. దానిని దృష్టిలో పెట్టుకొని మన రాష్ట్ర అభివృద్ధికి వినియోగించుకోవాలి. కాంగ్రెస్ మిత్రులు, కమ్యూనిస్ట్ మిత్రులు మజ్లిస్ మిత్రులు ఎక్కడ ఏ ఉపన్యాసం మాట్లాడినా బిజేపి, తెలుగు దేశంల పొత్తు ఒక అపవిత్ర కలయిక అని ఒక మాట అంటుంటారు. మజ్లిస్ మిత్రులైతే బిజేపి ఒక పులి. మీరు పులి మీద స్వారీ చేస్తున్నారని తెలుగు దేశానికి హెచ్చరిస్తుంటారు. ఈ రాష్ట్రంలో అధికారంలో కొనసాగుతున్న కాంగ్రెస్ పార్టీకి ఎదురులేని రోజులలో కాంగ్రెస్ పార్టీ వల్ల

రాష్ట్ర ప్రజలకు ఎటువంటి ఉపయోగం లేదు. రాష్ట్రప్రజల ప్రయోజనాలను ఆ పార్టీ రక్షించలేదు. కాబట్టి ఆ పార్టీని ఓడించండి అని 1982లో ఎన్.టి.రామారావు గారు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక సిద్ధాంతంతో తెలుగు దేశం పార్టీని పెట్టారు. అదే విధంగా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నిరాఘాటంగా అధికారం కొనసాగిస్తున్న సమయంలో ఆ పార్టీ వ్యతిరేక సిద్ధాంతాలతో బిజెపి ఈ దేశంలో ఒక ప్రత్యామ్నాయంగా ఆవిర్భవించింది. ఆ విధంగా ఈరోజు తెలుగుదేశం బిజెపిలకు ఒక సామ్య రూపం వుంది కాబట్టే పొత్తు కొనసాగుతున్నది. ఈరోజున మజ్లిస్ మిత్రులు చెబుతున్నారు. మీరు పులి మీద స్వారీ చేస్తున్నారు . ఆ పులి మిమ్మల్ని మింగుతుంది జాగ్రత్త అని హెచ్చరిస్తున్నారు. బిజెపిని, తెలుగుదేశాన్ని వేరు చేసే మీ మధ్యవర్తిత్వం ద్వారా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా మీరు చేసే మధ్య వర్తిత్వం నెరవేరదు, నెరవేరదు అని చెబుతున్నాను.

మ.1.00

కాంగ్రెస్ పార్టీకి విజయం చేకూర్చాలనే లక్ష్యంతో మజ్లిస్ మిత్రులు బిజెపి – తెలుగుదేశం ల మధ్య స్పర్థలు పెంచడానికి కృషి చేస్తున్నారు. అధ్యక్షా, మిత్రులు నరసింహయ్యగారు ఏమనుకుంటున్నారంటే, బిజెపి ఎప్పుడు తెలుగుదేశంతో పొత్తును విరమించుకుంటే అప్పుడు తాము వాళ్లతో పొత్తు పెట్టుకుని లబ్ధి పొందాలనే ఆలోచన చేస్తున్నారు. అది కుదరని పని. ఈరోజు బిజెపి – తెలుగుదేశం మిత్రత్వం ద్వారా మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు, కేంద్రంలో వున్న అటల్ బిహారీ వాజ్‌పేయి గారి సహకారంతో రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తారని, తెలుగుదేశం – బిజెపి మిత్రత్వం వల్ల రాష్ట్రం సర్వదా అభివృద్ధి చెందుతుందని, ఆ ఆశ నెరవేరుతుందని మనవి చేస్తూ, ఈ అవకాశాన్ని ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆర్. ప్రకాశ్‌రెడ్డి(నర్సంపేట్): అధ్యక్షా, 2003–2004 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రాష్ట్ర బడ్జెటును ఆర్థిక శాఖామాత్యులు శ్రీ యనమల రామకృష్ణుడు గారు ప్రవేశపెట్టడం జరిగింది. తెలుగుదేశం పార్టీ ఏ సిద్ధాంతాల గురించి ఏర్పడిందో, బడుగు బలహీన వర్గాలకు అన్యాయం జరుగుతోంది కాబట్టి వారికి న్యాయం చేయాలనే ఆశయంతో స్వర్గీయ నందమూరి తారక రామారావుగారు పార్టీని స్థాపించిన ఆశయాలకు అనుగుణంగా బడ్జెటును ప్రవేశపెట్టడం జరిగింది. అందుకు వారికి నేను నా ప్రత్యేక అభినందనలు తెలియజేసుకుంటున్నాను. అభివృద్ధికి ప్రాధాన్యతను ఇస్తూ, దారిద్ర్య రేఖకు దిగువన వున్న ప్రజల ఆర్థిక ప్రమాణాలు పెంపొందించే విధంగా, సంక్షేమ విషయంలో సమతుల్యం పాటిస్తూ, ప్రాధాన్యతా రంగాలకు అధిక కేటాయింపులు చేస్తూ ఈ బడ్జెటును రూపొందించడం ఎంతైనా అభినందించవలసిన విషయమే.

అధ్యక్షా, ఈరోజు బడ్జెటును ప్రవేశపెట్టిన తీరును ఒకసారి చూస్తే, ప్రాథమికంగా ముసాయిదా బడ్జెటును రూపొందించి, ఆ ముసాయిదా బడ్జెటును ప్రజల్లోకి పంపించి, బడ్జెటుపై జరిగే చర్చలో ప్రజలు పాల్గొనే విధంగా వారికి భాగస్వామ్యం కల్పించడం జరిగింది. అంతేగాకుండా, ఆర్థిక నిపుణులు , విద్యావేత్తలు అందరూ కూడా పాల్గొని వారు సూచనలు ఇచ్చే విధంగా ఈరోజు ఒక అవకాశాన్ని ఈ ముసాయిదా బడ్జెటు ద్వారా ఆర్థిక శాఖామాత్యులు కల్పించడం జరిగింది. ఒకప్పుడు బడ్జెటు అన్నది ఒక సీక్రెట్ డాక్యుమెంటుగా వుండేది. శాసనసభలో ప్రవేశపెట్టేంత వరకు కూడా బడ్జెటు ఏవిధంగా వుంది, ఏవిధంగా దాని ద్వారా లాభం చేకూరబోతోందనే విషయాలు తెలియని విధంగా వుండేది. సీక్రెట్ డాక్యుమెంటుగా బడ్జెటును శాసనసభలో ప్రవేశపెట్టేవారు. కాని ఈరోజు ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలకు భాగస్వామ్యం కల్పించడమేగాకుండా, ప్రజలకు తెలియకుండా సీక్రెట్ గా బడ్జెటును ప్రవేశపెట్టడం సరైనది కాదనే ఉద్దేశ్యంతో, ప్రజలయొక్క ఆమోదంతో శాసనసభలో బడ్జెటును ప్రవేశపెట్టడం నిజంగా ఒక వినూత్నమైన కార్యక్రమమని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈరాష్ట్రంలో బడ్జెటును ప్రవేశపెట్టిన తీరును ఒకసారి గమనిస్తే, భవిష్యత్తులో ఇతర రాష్ట్రాలు, చివరికి కేంద్ర ప్రభుత్వం కూడా ఇదే పద్ధతిని అనుసరించే అవకాశాలు మెండుగా వున్నాయి. ఈరోజు ఏవైతే రాబడులున్నాయో అవి ఏవిధంగా వున్నాయి, వాటిని ప్రణాళికేతర, ప్రణాళికా వ్యయాలకు ఏవిధంగా కేటాయించడం జరుగుతుందో, మనకు వచ్చిన ఆదాయం వల్ల మన రాష్ట్ర ఆర్థిక స్థితిగతులు ఏవిధంగా

వుంటాయో తదితర విషయాలన్నింటినీ కూడా ఈ బడ్జెటు ద్వారా తెలియజేయడం జరిగింది. ప్రణాళికేతర వ్యయం విపరీతంగా వుండడం వల్ల దాన్ని తగ్గించడానికి అనేక విధాలుగా ప్రయత్నం చేస్తూ, ప్రణాళికా వ్యయాన్ని పెంచుకుంటున్న సందర్భాన్ని మీదృష్టికి తీసుకొస్తున్నాను. ఈ ముసాయిదా బడ్జెటు వల్ల ప్రజలు కూడా రాష్ట్ర ఆర్థిక పరిస్థితులపైన అవగాహన ఏర్పరుచుకుంటారు. ప్రజల మద్దతు లేనిదే, వారి సహకారం లేనిదే ఏ రాష్ట్ర కూడా ఆర్థికంగా అభివృద్ధి చెందద ని మేము చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. కాబట్టి రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల గురించి, వాస్తవ పరిస్థితుల గురించి ప్రజలకు తెలియజేయవలసిన అవసరం ఎంతైనా వుంది. ఈరోజు జీతభత్యాలకు, పెంచన్లకు, ప్రభుత్వ నిర్వహణకు ఎంత ఖర్చు పెడుతున్నాం, శాశ్వత ఆదాయం పెంపొందించే వాటిమీద, ప్రాజెక్టులకు ఏవిధంగా ఖర్చు పెడుతున్నాం, మిగతా వనరులను ఏవిధంగా సద్వినియోగం చేసుకుంటున్నామనే విషయాలన్నీ కూడా ప్రజలకు తెలియజేయవలసిన అవసరం వుంది. ఈరోజు ముసాయిదా బడ్జెటును ప్రవేశపెట్టిన తీరును నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. బడ్జెటు ప్రతిపాదనలను పరిశీలించి, ముందు రూ. 42081 కోట్లు అనుకున్నప్పటికీ తర్వాత మరో రూ. 1400 కోట్లు పెంచి రూ. 43481కోట్లతో బడ్జెటును ప్రవేశపెట్టిన విషయాన్ని మీదృష్టికి తీసుకొస్తున్నాను. గతంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల గురించి పరిశీలన చేయాలి. 1995లో గౌరవ నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా పదవీ స్వీకారం చేపట్టే సమయంలో వున్న ఆర్థిక పరిస్థితులను ఒకసారి గుర్తు చేసుకోవాలి. కనీసం ఉద్యోగస్తులకు కూడా సక్రమంగా జీతాలు ఇవ్వలేని పరిస్థితులు ఆనాడు వున్నాయి. దానికి కారణమేమంటే, గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ఆర్థిక పరిస్థితి దెబ్బతినడం, ప్రొడక్టివిటీ దెబ్బతినడం తదితర కారణాల వల్ల అటువంటి క్లిష్ట పరిస్థితులు ఏర్పడి జీతాలు కూడా ఇవ్వలేని స్థితికి వచ్చాం . ఇప్పుడు అలాంటి పరిస్థితి నుంచి బయటపడి ఉద్యోగులకు సక్రమంగా జీతాలు ఇవ్వడమేగాకుండా అభివృద్ధికి ఎక్కువ నిధులు కేటాయించే విధంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పెంపొందించుకోవడమన్నది నిజంగా ఎంతైనా అభినందనీయమని మనవి చేస్తున్నాను. ఈరోజు చాలా స్పష్టంగా చెప్పాం, రాష్ట్ర ప్రజల ఆర్థిక పరిస్థితులను పెంపొందించాలంటే ప్రజల జీవన ప్రమాణాలను పెంచాలని, మౌలిక సదుపాయాల కల్పన చేయవలసిన అవసరం ఎంతైనా వుంది. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని, వనరులను దృష్టిలో పెట్టుకుని, విధిలేని పరిస్థితుల్లో అప్పులు తెస్తున్నాం . వాటిని ఏవిధంగా వెచ్చిస్తున్నామనే విషయాన్ని పరిశీలిస్తే, ప్రొడక్టివిటీ మీద, మౌలిక సదుపాయాల మీద, ఆర్థిక పరిస్థితులను పెంపొందించడానికే ఖర్చు పెడుతున్నాం . గత ఏడు సంవత్సరాలుగా అభివృద్ధికి ఎక్కువ నిధులు కేటాయించడం వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏవిధంగా పెంపొందిందో ఒకసారి పరిశీలించవలసిన అవసరం వుంది. 1989 – 94 లో రాష్ట్రంలో ఆర్థికాభివృద్ధి 2.3 శాతం వుంటే, దానికంటె ముందు 1983–89 లో 2.6శాతం వుండేది. కాని ఈరోజు రాష్ట్ర ఆర్థికాభివృద్ధి 5.54శాతంగా నమోదు కావడం జరిగింది. వాస్తవంగా చూస్తే 5.3శాతం గతంలో వుంది, ఇప్పుడు దాన్ని 5.54శాతానికి పెంచుకోవడం జరిగింది. అంతేగాకుండా ఈరోజున్న పరిస్థితులను ఒకసారి ఆలోచించవలసిన అవసరం వుంది. మనది వ్యవసాయ ఆధారిత రాష్ట్రం . సక్రమంగా వర్షాలు పడి, పంటలు బాగా పండితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను పెంపొందించుకోగలం, స్థూల ఆర్థికాభివృద్ధి కూడా పెంపొందించుకోగలం . వాస్తవంగా గతంలో 6.5 శాతం నుంచి 7 శాతం వరకు రాష్ట్ర స్థూల ఉత్పత్తి పెరుగుదల ఉండేది. కాని తర్వాత ఏమైందంటే, గత రెండు సంవత్సరాలుగా కరువు బారిన పడడం వల్ల అనుకున్న దానిని సాధించలేకపోయాం, 5.54శాతంతోటే తృప్తి పడవలసిన పరిస్థితి ఏర్పడింది.

మ. 1.10

అంతేకాకుండా ఇంకొక విషయం ఏమిటంటే వ్యవసాయ రంగానికి గత 5,6 సంవత్సరాలుగా ఎక్కువ నిధులను కేటాయించడంవల్ల కూడా ఇది కొంత సాధ్యమైందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఈ రోజున మనం అప్పులు తీసుకువస్తున్నాం, దాని వల్ల రాష్ట్రం ఆర్థికంగా దెబ్బతింటుందని కూడా కొన్ని ప్రతిపక్ష పార్టీలవారుమాట్లాడడం జరుగుతోంది. ప్రైసెస్‌లో వేరియేషన్‌వల్ల బడ్జెట్ ప్రతి సంవత్సరం 10నుంచి 15 శాతంవరకు పెరగడం జరుగుతుంది. అయితే మూడు, నాలుగు సంవత్సరాల తరువాత చేసుకోవలసిన అభివృద్ధి కార్యక్రమాలను రెండు, మూడు సంవత్సరాలముందే మనం నిర్వహించడంవల్ల ఫలితాలు ఎక్కువగా పొందడం జరుగుతున్న విషయాన్ని కూడా మీ దృష్టికి తెస్తున్నాను. ఈరోజున ప్రాజెక్టు

కట్టుకోవాలన్నా, రోడ్డు సౌకర్యం ఏర్పాటుచేసుకోవాలన్నా లేదంటే చెరువులు నిర్మించుకోవాలన్నా- ప్రతి విషయంలో కూడా నాలుగైదు సంవత్సరాల తరువాత చేసేపకార్యక్రమాలను చాలాముందుగా నిర్వహించుకోవడం మనం ముందుకు పోవడానికి ఉపయోగపడుతోందని మీ దృష్టికి తెస్తున్నాను. ఇక ఈరోజున తీసుకువస్తున్న ప్రతి పైసా కూడా ప్రొడక్టివిటీకి ఖర్చుపెట్టకుండా ఆంధ్ర రాష్ట్రం అప్పులు చేస్తోందనేవిధంగా ప్రతిపక్ష నాయకులు మాట్లాడడం జరుగుతోంది కాని ఈరోజున భారత దేశంలో ఉన్న ఇతర రాష్ట్రాలవారు కూడా అభివృద్ధిని సాధిచాలన్న ఉద్దేశంతో అప్పులు చేస్తున్నారు. అయితే దానికి కూడా కొన్ని పరిమితులు ఉన్నాయి, పరిమితులను మనం ఎప్పుడూ కాదనడంలేదు. ఈరోజున ఇతర రాష్ట్రాలలో జిఎస్‌డిపి 49. 29 ఉంటే మన రాష్ట్రంలో 28.06 ఉంది. ఆర్థిక శాఖా మంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెట్ చూస్తే ఇది మరో 4,5వ శాతంవరకు అంటే 32.6 శాతానికి పెరిగే అవకాశం ఉంది. ఇప్పుడు బిజెపి మిత్రులు హరిబాబుగారు మాట్లాడుతూ చాలా స్పష్టంగా చెప్పారు. ఇతర దేశాలలోని పరిస్థితులను పరిశీలించడానికి శాసన సభ్యులను పంపించినప్పుడు అక్కడ కూడా చాలా స్పష్టంగా చెప్పారు, అప్పు చేయడం తప్పు కాదు, అయితే అప్పు తెచ్చిన డబ్బును ఏవిధంగా సద్వినియోగపరచుకొంటున్నాం, అభివృద్ధికి ఉపయోగిస్తున్నాం అనేది ఇక్కడ స్పష్టంగా చెప్పడం జరిగింది. ఈరోజున అప్పు తెచ్చిన ప్రతి రూపాయి కూడా వృధా కాకుండా అభివృద్ధికి ఉపయోగించుకొని ఫలితాలను సాధిస్తున్న విషయం కూడా మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈనాడు ప్రభుత్వాలే కాకుండా ప్రైవేట్ సంస్థలు కూడా వరల్డ్ బ్యాంక్‌నుంచి అప్పులు తీసుకువచ్చి వాటి వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకొంటున్న విషయాన్ని పవర్ మీద డిస్కషన్ జరిగేటప్పుడు కూడా నేను ఈ సభ దృష్టికి తీసుకురావడం జరిగింది. అప్పులు తెచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న పరిస్థితులలో ప్రజలను తప్పుదారి పట్టించేవిధంగా వరల్డ్ బ్యాంక్ అంటే ఎవరికీ సంబంధంలేదు అనేవిధంగా మాట్లాడుతున్నారు. కాని వరల్డ్ బ్యాంక్‌లో మన భారత దేశం కూడా భాగస్వామి అనే విషయాన్ని సభ దృష్టికీ, ప్రజల దృష్టికీ తీసుకురాదలచుకొన్నాను. నేను ఇంతకుముందే చెప్పినట్టు మన రాష్ట్రం ఆర్థికంగానూ, అన్ని విధాలుగానూ అభివృద్ధి చెందాలంటే మనం సాగునీటిపై ఎక్కువ నిధులు ఖర్చుపెట్టవలసిన అవసరం ఉంది , మనం కృష్ణా నదీ జలాలను, గోదావరి నదీ జలాలను పూర్తిగా ఉపయెగించుకోవలసిన అవసరం ఉంది. అందుకు అనుగుణంగా ఇంకా ప్రాజెక్టులను టేకప్ పచేయవలసిన అవసరంప ఉంది. ప్రభుత్వం కూడా ఈరోజున దానిపై ప్రత్యేక దృష్టిని పెట్టడమే కాకుండా గోదావరి వాటర్ యుటిలైజేషన్ అథారిటీని కూడా ప్రత్యేకం గా ఏర్పాటుచేసి దానికి ముఖ్యమంత్రిగారు ఛైర్మన్‌గా ఉండి లిఫ్ట్ ఇరిగేషన్‌కు ప్రాధాన్యతనిచ్చే విధంగా చర్యలు తీసుకోవడం ఎంతో అభినందించదగ్గ విషయమని నేను ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఈ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత గత 6 సంవత్సరాలుగా వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని కూడా నేను మీ దృష్టికి తీసుకువస్తున్నాను. మేజర్ ఇరిగేషన్ కొరకు 8899 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి నూతనంగా రమారమి 10 లక్షల ఎకరాల ఆయకట్టును అభివృద్ధి చేయడం జరిగింది, మరో 14 లక్షల 50 వేల ఎకరాల ఆయకట్టును అభివృద్ధి చేయడం జరిగింది, మొత్త ంమీద 24 లక్షల 50 వేల ఎకరాలు నూతనంగా సాగులోకి వచ్చేవిధంగా నీటివనరులనుగ పెంచుకోవడం జరిగిందని మీ దృష్టికి తెస్తున్నాను. 1989 నుంచి 1994 వరకు గల కాంగ్రెస్ ప్రభుత్వం 2380 కోట్లు మాత్రమే వెచ్చించడం జరిగింది. 2380 కోట్ల రూపాయలు మాత్రమే వెచ్చించి 1 లక్షా 50 వేల ఎకరాల అదనపు ఆయకట్టును మాత్రం అభివృద్ధి చేయడానికి నీటివనరులను పెంపొందించిందని మీ దృష్టికి తెస్తున్నాను. ఈరోజున బడ్జెట్‌ను చూస్తే ఆర్థిక శాఖామాత్యులు, అదేవిధంగా మేజర్ ఇరిగేషన్ శాఖా మాత్యులు ముఖ్యమంత్రిగారి ఆలోచనలకు అనుగుణంగా రూ. 2178 కోట్ల 92 లక్షలు ఈరోజున కేటాయించడం ఎంతైనా అభినందించదగ్గ విషయమని ఈ ఒసందర్భంగా మనవిచేస్తున్నాను. అయితే ఈనాడు నీటివనరుల కోసం ఇంకా వందలు, వేల కొట్ల రూపాయలు సమకూర్చుకొనవలసిన అవసరం ఎంతైనా ఉంది . ఈనాడు గోదావరీ జలాలను గాని, అదేవిధంగా వేరే ఎక్కడైనా జలాలను వాడుకొనడానికి అవకాశం వున్నా అప్పుచేసైనా నీటి వనరులను సమకూర్చుకోవలసిన అవసరం ఉంది. ఈరోజున అడ్మినిస్ట్రేటివ్ ఎక్స్‌పెండిచర్ విషయం తీసుకొంటే ప్రైస్ వేరియేషన్ పెరుగుతున్నది. ప్రాజెక్టులను డిలే చేయడంవల్ల భవిష్యత్తులో మన మీద భారం పడే అవకాశం ఉంది. కాబట్టి దీనిని దృష్టిలో పెట్టుకొని నీటివనరులను సద్వినియోగపరచుకొనడానికి ఎంతైనా కృషిచేయవలసిన అవసరం ఉంది. గతంలో అనేక సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురైన మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులనుగానీ, మేజర్ ఇరిగేషన్‌కు సంబంధించిన కెనాల్ సిస్టంను ఇంప్రూవ్ చేయడానికిగానీ ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ వహించింది అనడంలో ఎలాంటి

అతిశయోక్తి లేదని మనవిచేస్తున్నాను. అందుకు ఈరోజున మన పంటలదిగుబడి పెరగడాన్నే నిదర్శనంగా తీసుకోవచ్చునని మనవిచేస్తున్నాను. ఈరోజున ప్రభుత్వం రైతులను ఆదుకొనడానికి అన్ని విధాలుగా సహకారాన్ని అందిస్తోంది అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదని మనవిచేస్తున్నాను. ఈనాడు డబ్యు.టి.ఓ. వచ్చింది, దానివల్ల ప్రపంచ స్థాయిలో వ్యవసాయానికి సంబంధించి ఒక కాంపిటేషన్ బిల్డప్ అయింది. అంతేకాకుండా ఈరోజు భారత దేశంలో 70 శాతం మంది ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడి ఉన్నారు. అలాంటప్పుడు ఇక్కడ పండించే పంటను ఇక్కడే కన్జ్యూమ్ చేయాలంటే కూడా సాధ్యమయ్యేది కాదు. అందువల్ల మనకు ఈరోజు ఉన్న అవకాశాన్ని ఉపయోగించుకొని మన పంటలను ఇతర దేశాలకు కూడా ఎగుమతి చేసే విధంగా , రైతాంగ ప్రయోజనాలను కాపాడేవిధంగా చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. నేలను ఏవిధంగా సారవంతం చేయాలి మొదలైన విషయాలలో రైతులకుసలహాలు ఇవ్వాలి, సాంకేతిక నైపుణ్యత విషయంలోగాని, సమర్థత విషయంలోగాని సలహాలు ఇవ్వాలి. ఈరోజున వర్షాలు లేవు, వర్షపాతం చాలా దెబ్బతింటున్నది. మన రాష్ట్రంలోనే కాదు, ఇతర రాష్ట్రాలలో ఒకూడా ఇదేవిధమైన పరిస్థితి ఉంటున్నది. వాతావరణంలో మార్పులు వచ్చాయి. అందువల్ల ఈ పరిస్థితులలో అధిక దిగుబడిని సాధించడానికి ఏ విధమైన చర్యలు తీసుకోవాలో నిపుణులను పంపించి వారికి సహకారాన్ని అందించవలసిన అవసరం ఉంది. ఈరోజున డ్రిప్ ఇరిగేషన్ విషయంలోగాని, వాటర్ మేనేజ్‌మెంట్‌కు సంబంధించిగాని రైతులకు అవగాహన కలిగే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతోంది. గతంలో ఎప్పుడు కూడా రైతులను పట్టించుకొన్న ప్రభుత్వాలు లేవు. ఈరోజున మార్కెట్ యార్డులలో క్లాసులు ఏర్పాటుచేసి వివిధ సమస్యలపై వారికి అవగాహనవచ్చేవిధంగా కార్యక్రమాలను చేపడుతున్నాం . గతంలోకన్నా ఈవాడు రైతులలో సాంకేతిక నైపుణ్యత పెరిగి పంట దిగుబడి పెరిగే విధంగా మనం ముందుకుపోతున్న విషయాన్ని మీ దృష్టికి తెస్తున్నాను. అంతేకాకుండా ఈరోజున రైతు క్లబ్స్‌ను ఏర్పాటుచేసారు. గ్రామాలలో వచ్చే సమస్యలను గురించి రైతులు రైతు క్లబ్‌లలో చర్చించుకొనేవిధంగా క్లబ్‌లను ఏర్పాటుచేయడం జరిగింది. రెతు క్లబ్‌ల ద్వారా కూడా రైతులకు అవగాహన వచ్చేవిధంగా చర్యలు తీసుకోవడం ఎంతో అభినందనీయమని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. అంతేకాకుండా నీటి వనరులను పెంచుకోవడం ద్వారా కూడా ఆహార ధాన్యాల ఉత్పత్తి పెరిగింది. 1995-96 లో ఆహార ధాన్యాల ఉత్పత్తి 116 లక్షల టన్నులు అయితే ఈనాడు మనం 160.27 లక్షల టన్నులకు పెంచుకోగలిగాం . వర్షాలు లేకుండా ఇబ్బందిపడుతున్న ఈ పరిస్థితులలో కూడా ఆహార ధాన్యాల ఉత్పత్తులను 160 లక్షల టన్నులకు పెంచుకోగలిగామంటే అది ఎంతైనా అభినందించదగ్గ విషయమని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

మ.1.20

ఈ సారి బడ్జెట్‌లొ గతంలో 182 కోట్లు కేటాయించింది . ఈ సంవత్సరం రు . 252 కోట్లు కేటాయించారు . ఈ ప్రభుత్వానికి రైతులపై ఏ విధమైన అభిప్రాయం వుందో చాలా స్పష్టంగా తెలుస్తున్నది . రైతులను నఅభివృద్ధి చేయడం వల్ల ఈరోజు 252 కోట్లు వరకు కేటాయించడం అభినందనీయము . రైతులకు గిట్టుబాటు ధరల విషయంలో చూస్తే గతంలో వున్న ప్రభుత్వాలు ఏ విధంగా నిర్లక్ష్యం చేశారో తెలుసు . రైతులను ఆదుకోవాలనే ప్రయత్నంతో మినిమమ్ ప్రైసెస్ ఇచ్చే విధంగా ఎఫ్‌సిఐ . ద్వారా గాని, మార్క్‌ఫెడ్ ద్వారా గాని, కొనుగోలు చేయించడం జరిగింది . 2001-2002లో రమారమి 70 లక్షల టన్నులు బియ్యాన్ని ఎఫ్‌సిఐ ద్వారా తీసుసకున్నాము . రైతులకు ఎనో ఉపయోగాలు జరిగాయి. ఈ సంవత్సరం కూడా ఎఫ్‌సిఐ ద్వారా 40 లక్షల టన్నులు బియ్యం సేకరించాలని, రాష్ట్ర ఏజెన్సిల ద్వారా 15 లక్షల టన్నులు కొనుగోలు చేయాలని చెప్ప డం జరిగింది . ఆ విధంగా రైతులకు గిట్టుబాటు ధరలు లభించే విధంగా చర్యలు తీసుకున్నాము . కొంత ఇబ్బంధికి గురి అయిన పరిస్థితి వుంది . కొన్ని ప్రాంతాలలో, కొన్ని గ్రామాలలో రైతులు ఇబ్బంది పడుతున్న సందర్భంలో ఎప్పటికప్పుడు ప్రభుత్వం వెంటనే స్పంధించి సరైన చర్యలు తీసుకుంటున్నది . వరంగల్లులో, కరింనగరు ప్రాంతాలలో రైతులు ఆరోజు దిగుబడి తగ్గిపోయి, వారు మనస్థయిర్యం కోల్పోయిన సందర్భంలో -'' నేను వున్నాను'' - అని ముఖ్యమంత్రి గారు రైతుల దగ్గరికి పోయి వారందరికి అండగా నిలిచారు . కొందరు అప్పుల బాధ వల్ల ఇబ్బంధులు వల్ల ఆత్మహత్యలు చేసుకుంటె వారికి మనో ధైర్యాన్ని కల్పించారు . ప్రతిపక్ష నాయకులు, కాంగ్రెసు పార్టీ వారు ఏ విధంగా ప్రవర్తించింది గుర్తించుకోవాలని

మనవిచేస్తున్నాను . మనోధైర్యం పెంపొందించే విధంగా చర్యలు తీసుకోవలసింది పోయి ఇంకా వారిని ఇబ్బంధికరమైన పరిస్థితిలోకి నెట్టే విధంగా ఆత్మహత్యలు చేసుకోవడానికి ప్రోత్సహించే విధంగా ప్రవర్తించడం మీ దృష్టికి తెస్తున్నాను . రైతులను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో గోదాములను నిర్మించాము . కోల్డు స్టోరేజి లను నిర్మించడం జరిగింది . వారికి సరైన ధరలు లేనప్పుడు ప్రైవేటు కోల్డు స్టొరేజీలలో నిల్వ వుంచే విధంగా అవకాశాలున్నాయి . వ్యవసాయ రుణాలకు సంబంధించి, రు.2,500వుంటె, దానిని రు . 10 వేలకు పెంచిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికి దక్కుతుంది . 35 లక్షల మంది రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డులు ఇచ్చిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కింది . సహకార రుణాలపై వడ్డీ రేట్లు 3 శాతానికి తగ్గించే విధంగా చర్యలు తీసుకున్నాము . వన్టైమ్ సెటిల్మెంటు కల్పించాము . రైతులను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో– వుంది . దానికనుగుణంగా వారి యొక్క పంటలు సరైన మర్కెటింగు కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం కృషి చేస్తున్నది . బడ్జెట్లో వారికి ప్రత్యేకమైన కేటాయింపులు చేయడానికి చర్యలు తీసుకున్నందుకు ప్రభుత్వాన్ని అభినంధిస్తున్నాను .

తరువాత, ఈరోజు వ్యవసాయం తరువాత అత్యంత ప్రాధాన్యత గలిగిన వ్యవస్థ ప్రాథమిక విద్య – ఈ ప్రభుత్వం అన్నీ విధాలుగా అక్షరాస్యతను పెంపొంధించడానికి సహాయ సహకారాలు అందించడం జరుగుతున్నది . ప్రజలు చదువుకోవాలనే కాన్సెప్టును అభివృద్ధి చేయడం జరిగింది అని మీ దృష్టికి తెస్తున్నాను . ముఖ్యంగా, గతంలో రూ.3299 కోట్లు వుంటె, దానిని రూ.3,797కు పెంచడం జరిగింది . ఇవాళ సుమారు 4,352 ప్రాథమిక పాఠశలలు , యుపిఎస్ లుగా అప్గ్రేడ్ చేయడమే కాకుండా 1130 పాఠశాలలకు గ్రాంటు ఇన్ ఏడ్ ఇవ్వడం జరిగింది . 2020 విజన్ ఏర్పాటు చేసుకున్నాము . 2005 వరకు 90 శాతం వరకు పెంచాలని, ప్లాను ఆఫ్ ఏక్షన్ తో వున్నాము . ఒకప్పుడు 44.09 శాతం అక్షరాస్యత వుండగా ఈరోజు మన రాష్ట్రంలో 61.11 శాతానికి పెంచడం జరిగింది . అందుకు ప్రభుత్వాన్ని అభినంధించవలసిన అవసరం వుంది . 17 శాతం గత సంవత్సరంలో పెంచడం జరిగింది . మహిళల అక్షరాస్యత కూడా పెరిగింది . చదువుకుంటె వస్తుందా? ఏమి అవసరం లేదని అనుకునేవారు అప్పుడు . వ్యవసాయం చేసుకుంటె, బాగుపడతాడని పిల్లవాన్ని బడికి పంపేవారు కాదు . జీతం వుంచే ఆలోచనలో వుండేవారు . ఈరోజు ప్రభుత్వం తీసుకున్న కార్యక్రమాల ద్వారా మళ్లీ బడికి కార్యక్రమం, బ్రిడ్జి స్కూలు, చదువుల పండుగ, అక్షరసంక్రాంతి కార్యక్రమాల ద్వారా , జన్మభూమి కార్యక్రమాల ద్వారా ఎప్పటికప్పుడు చర్చించడం ద్వారా , కాన్సెప్టు డెవలప్ చేయగలిగాము . గ్రామీణ ప్రాంతంలో కూలీ చేసుకునే కుటుంబం చదివించాలనే ఆలోచనకు వచ్చారు . చదువుకోవాలనే కాన్సెప్టు తీసుకురాగలిగినందుకు ఈ ప్రభుత్వాన్ని పార్టీలకు అతీతంగా అభినంధించవలసి వుంది . 1994లో కాంగ్రెసు పార్టీ అధికారంలో వున్నపుడు ఒక్క టీచరును కూడా నియామకం చేయలేరు . ఈరోజు ప్రభుత్వం 1 లక్షా 86,874 మంది టీచర్లను నియమకం చేసింది . నూతన భవనాలను నిర్మించాము . ప్రతి ఆవాస గ్రామానికి 25ం మందికి వుంటె సింగిల్ టీచరును, ఇద్దరు టీచర్లను అవసరాన్ని బట్టి ముగ్గురు టీచర్లను వేయడం జరుగుతున్నది . టీచరు గ్రామంలో, పాఠశాలలో వుండే విధంగా చర్చలు తీసుకున్నాము .విద్యా కమిటిలను ఏర్పాటు చేశాము . వాటి ద్వారా టీచర్లు సక్రమంగా వస్తున్నారా లేదా, గ్రామంలో వుంటున్నారా లేదాయని చూడడం జరుగుతున్నది.కాసై డబ్బు వున్నవారు ప్రైవేటు పాఠశాలలో చదివించడానికి పట్టణానికి పంపించేవారు . మండలాలకు పంపించే సందర్భాలున్నాయి . ఈరోజు ప్రతి ప్రైవేటు పాఠశాలలో చదివించేవారు ప్రభుత్వ పాఠశాలలో చదివించేవిధంగా ఇంటరెస్టు క్రియేట్ అయింది . ఆ విధంగా విద్యార్థుల సంఖ్య ప్రైవేటు పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలలకు తరలి రావడం జరుగుతున్నది. దీనిని బట్టి అర్థం చేసుకోవచ్చు . ప్రాథమిక విద్య కాకుండా, ఉన్నత విద్య కు ఈ ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యతను ఇచ్చింది . మైనారిటీ లకు ప్రత్యేకంగా పాఠశాలలను ఏర్పాటు చేయడమేకాకుండా ఉర్దూ యూనివర్సిటిని ఇచ్చారు . ప్రభుత్వం విద్య గురించి అన్ని విధాలుగా కృషి చేస్తున్నది . 1990 కంటె ముందు 32 ఇంజనీరింగు కళాశాలలు వుంటె, ఈరోజు 160 కి పైగా వున్నాయి . పిల్లలు చదువాలంటె ప్రక్కన న్న కర్నాటకకు, మహరాష్ట్రకు పోయేవారు . కొన్ని లక్షల రూపాయలు వెచ్చించి, ఇబ్బంధి పడుతూ, చదివేవారు . 160 కాలేజీలు ఏర్పాటు చేయడం, చదువుకునే అవకాశం కల్పించడం వల్ల ఆర్థికంగా , సామాజికంగా రిజర్వేషన్సు అమలు చేయడం జరుగుతున్నది . మహిళలకు ఈరోజు ఇంజనీరింగు కళాశాలలో రిజర్వేషన్సు కల్పించడం జరుగుతున్నది . గతంలో ఇతర

రాష్ట్రాలకు పోయి డబ్బులు వున్నవారే చదువుకునేవారు . ఇప్పుడు అలాంటిది లేదు . బడుగు బలహీన వర్గాల వారు ఈరోజు ఎక్కువ మంది చదువుకునే అవకాశం వుంది .
మ. 1.30

అదే కాకుండా ఒక సారి గతంలో కూడా 1989-94 మధ్యన కాంగ్రెస్ పార్టీ అధికారంలోఉండగా ఇంజనీరింగ్ కాలేజీలు ఇచ్చే ప్రయత్నం చేశారు. అప్పుడు ఏ విధంగా వారు అభాసుపాలయినారో అందరికీ తెలిసిందే. ఇంజనీరింగ్ కాలేజీలను అన్నిటినీ స్వంత పార్టీ వారికే పంచడం వల్ల, ముఖ్యమంత్రులు మారవలసిన పరిస్థితి వచ్చింది. ఈ రోజున 120 ఇంజనీరింగ్ కాలేజీలు, ఇంకా మెడికల్ కాలేజీలు చాలా పారదర్శకంగా వచ్చేలా ఇచ్చారు. నూతనంగా బి.ఇడి కాలేజీలకు ప్రయత్నం చేశారు. అందుకు గాను కమిటీని ఏర్పాటు చేశారు. పొలిటికల్ ఇన్ఫ్లుయెన్స్ లేకుండా, ఎటువంటి డిస్టబెన్స్ లేకుండా, ఎటువంటి అవకతవకలకు అవకాశం లేకుండా కాలేజీలు ఇచ్చిన విషయం మీ దృష్టికి తెస్తున్నాను. ప్రభుత్వ పాఠశాలలలో కూడా కంప్యూటర్ విద్య నేర్చుకోవాలని 1000 పాఠశాలలలో కంప్యూటర్ విద్యను ప్రారంభించడానికి ప్రభుత్వం కృషి చేస్తున్న విషయం సభ దృష్టికి తెస్తున్నాను.

మధ్యాహ్న భోజన పథకం ఉంది. దానిని ప్రారంభించేటప్పుడు చాలా మంది చాలా రకాలుగా మాట్లాడారు. ఇది సాధ్యమా అన్నారు. దీని వల్ల పిల్లలకు ఇబ్బంది కలుగుతోందని చెప్పడం, ఎన్నో అపోహలు సృష్టించడం జరిగింది. ప్రారంభంలో కొన్ని కొన్ని ప్రాంతాలలో కొన్ని లోటుపాట్లు, ఇబ్బందులు వస్తే, దీనిని ప్రారంభించడం కరెక్ట్ కాదు, పునరాలోచన చెయ్యాలని సూచనలు వచ్చాయి. ప్రభుత్వం చాలా ప్రతిష్టగా తీసుకుని, తప్పని సరిగా ఎట్టి పరిస్థితిలోనను దీనిని సక్రమంగా అమలు చెయ్యాలనే ఉద్దేశంతో, సుమారు 78 లక్షల మంది పిల్లలకు ఆహారం ఇవ్వాలని సంకల్పించింది. వంట చేసుకునే సౌకర్యాలు లేవని, ప్రతి పాఠశాలలో వంట స్థలాలు ఏర్పాటు చేసుకునే విధంగా రు. 130 కోట్లు ప్రత్యేకంగా కేటాయించిని విషయాన్ని సభ దృష్టికి తెస్తున్నాను.శాసన సభ్యులం గ్రామీణ ప్రాంతాలకు వెళ్లి అక్కడి స్కూల్ హెడ్‌మాస్టర్సను అటెండెన్స్ ఎట్లా ఉందని అడిగాము. వారు చాలా స్పష్టంగా చెప్పారు. అటెండెన్స్ శాతం 98 నుంచీ 100 వరకూ ఉండడమే కాకుండా 10 నుండి 15 శాతం వరకూ స్ట్రెంగ్త్ పెరిగిందని అన్నారు. దారిద్ర్య రేఖకు దిగువ గల వారికి చదువుకునే అవకాశం ప్రభుత్వం అన్ని విధాలుగా కల్పిస్తున్నది. అందుకు ప్రభుత్వాన్ని అభినందించవలసిన అవసరం ఉంది. ప్రభుత్వపరంగా చూస్తే, వెనుకబడిన ప్రాంతాలలో ప్రైవేట్ జూనియర్ కాలేజీలు లేకపోతే ప్రభుత్వపరంగా జూనియర్ కాలేజీలను ఇవ్వడం జరిగింది. ఈ విధంగా విద్యకుఅన్ని విధాలుగా ప్రాధాన్యతనిస్తూ ముందుకు పోతున్నాము. ఎస్.సి, ఎస్.టిలను విద్య విషయంలో అన్ని రకాలుగా ప్రోత్సహించడం జరుగుతోంది.

వైద్యం ఉంది. వైద్య రంగానికి ప్రభుత్వం ఎంత పెద్ద పీట వేసిందో మీకు తెలుసు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికీ నూతన భవనాలు మంజూరు చెయ్యడం, సింగిల్ డాక్టర్ ఉన్న చోట ఇద్దరు డాక్టర్లను వెయ్యడం జరిగింది.700 పి.హెచ్.సిలకు బిల్డింగ్స్‌ను ఏర్పాటు చేసుకున్నాము. గతంలో చూస్తే చాలా హాస్పటల్స్‌లోడాక్టర్లు లేని పరిస్థితి ఉండేది. ప్రభుత్వ హాస్పటల్స్‌కు ఎవరు వస్తారు? పేదలు, బడుగు వర్గాల వారు వస్తారు. గవర్నమెంట్ హాస్పటల్స్‌లో సౌకర్యాలు లేకపోతే ప్రైవేటు హాస్పటల్స్‌కు వెళ్లాలి. అక్కడ డబ్బు కట్టలేక ఇబ్బంది పెడుతున్న పరిస్థితిలో 4076 మంది డాక్టర్లను ఈ ప్రభుత్వం నియామకం చేసింది. అంతే కాకుండా 10,617 మంది పేరా మెడికల్ స్టాఫ్‌ను రిక్రూట్ చెయ్యడం అబినందించవలసిన విషయం. అదే రకంగా మెడిసిన్స్‌కు డబ్బులు పెంచారు. ఒక్కొక్క హాస్పటల్‌ను చూస్తే, నియోజక హెడ్ క్వార్టర్స్ హాస్పటల్‌లో ఎం.ఎల్.ఏను ఛైర్మన్‌గా వేశారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఎం.పి.పిలను ఛైర్మన్‌గా వేసి, హాస్పటల్స్‌ను సక్రమంగా నిర్వహించే విధంగా , మనకు కూడా భాగస్వామ్యం ఇచ్చారు. ఇప్పుడు గ్రామీణ ప్రాంతాలలో కానీ తాలూకా హెడ్‌క్వార్టర్స్‌లో కానీ, నియోజక వర్గ హెడ్ క్వార్టర్స్ ప్రభుత్వ హాస్పటల్స్ ప్రైవేటు హాస్పటల్స్ కంటే సక్రమంగా నడుస్తున్నాయి. ఒకప్పుడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్‌లో 100 మందె, 150 మంది అవుట్ పేషెంట్స్ ఉండే వారు. ఇప్పుడు 500 నుండి 600 వరకూ వస్తున్నారు. 50 బెడెడ్ హాస్పటల్స్‌కు 60,70 మంది ఇన్‌పేషెంట్స్ వస్తున్నారు. ప్రభుత్వ హాస్పటల్స్‌లో సర్వీసెస్‌ను పెంపొందించాము. అదొకటే కాకుండా కాకతీయ మెడికల్ కాలేజీ కానీ ఎం.జిఎం కానీ

తీసుకుంటే ఎం.జి.ఎంలో 500 నుండి 600 వరకూ బెడ్స్ ఉండేవి. దానిని కార్పొరేట్ స్థాయికి అభివృద్ధి చేసి రు. 12 కోట్లతో సూపర్ స్పెషాలిటీ హాస్పటల్‌గా చేయడమైంది. ఈ విధంగా వైద్యపరంగా గతంలో ఎన్నడూ లేని విధంగా అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకున్నాము. ఎయిడ్స్ వ్యాధి వల్ల చాలా కుటుంబాలు దెబ్బతింటున్నాయి. దీని మీద అవేర్‌నెస్, అవగాహన తెచ్చే విధంగా చేస్తున్నాము. ఎయిడ్స్‌కు మందులు లేవు. నివారణ ఒకటే. దానికి గాను ప్రభుత్వం పూర్తిగా శ్రద్ధ తీసుకున్నది. పల్స్‌పోలియో మెడిసిన్స్‌కు సంబంధించి గతంలో కంటే ఈ ప్రభుత్వం అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తోంది. ఫ్యామిలీ ప్లానింగ్ ద్వారా బర్త్ కంట్రోల్ చేశాము. గతంలో జనాభా వృద్ధి 24 శాతం ఉంటే దానిని 13 శాతానికి తెచ్చాము. ప్రజలలో చైతన్యం తేవడం వల్లనే ఇది సాధ్యమయింది. మరణాలు తగ్గాయి. ఇప్పుడు 1000 మందికి 8.3 మరణాలున్నాయి. మెడికల్ ఫెసిలిటీస్ ఇవ్వడం వల్ల ఇది సాధ్యమయింది. దారిద్ర్య రేఖకు దిగువన గల వారికి ఆర్థిక పరిపుష్టి కల్పించాలని స్వయం ఉపాధి పథకాలకు అవకాశం కల్పిస్తున్నాము. ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసపుకుని లఖ్‌డావాలా కమిషన్ రిపోర్టు ఇవ్వడం జరిగింది.దాని వల్ల కేంద్రం నుండి మనకు వచ్చే నిధులు తగ్గడం జరిగింది. కేంద్రం నుంచి వచ్చే నిధులను కోల్పోయినా, ముఖ్యమంత్రిగారు ప్రత్యేకమైన శ్రద్ధతో కేంద్రం నుండి వివిధ రంగాలకు సంబంధించి, అధిక నిధులు వచ్చిన విషయం మీ దృష్టికి తెస్తున్నాను.

వెలుగు కార్యక్రమం గురించి ఒకసారి ఆలోచించాలి. మౌళిక అవసరాల కల్పనే కాకుండా సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ జనరేషన్‌కు సంబంధించి సుమారు రు. 2,416కోట్లు రాబోయే సంవత్సరాలలో ఖర్చు చేస్తాము. మొదటి దశ కింద అమలు కాని 16 జిల్లాలలో రెండవ దశ కింద దారిద్ర్య నిర్మూలన పథకాన్ని చేపట్టింది. రాష్ట్రంలోని 22 జిల్లాలలో హైదరాబాదు జిల్లా కాకుండా అన్ని జిల్లాలలోను వెలుగు కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగింది. దీని ద్వారా రాబోయే 5 సంవత్సరాలలో 6,20,000 మంది పేద కుటుంబాల వారిని ఆదుకునే విధంగా ఈ వెలుగు కార్యక్రమం , వారికి ఆర్థిక పరిపుష్టి చేకూర్చే విధంగా కార్యక్రమం చేసుకుంటున్నాము. గత రెండు సంవత్సరాల కాలాన్ని పరిశీలిస్తే, కొత్త పరిస్థితులు వచ్చాయి. ఈ రోజున రైతు కూలీలకు సంబంధించి వారికి పని కల్పించే బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. దానిని దృష్టిలో పెట్టుకుని కేంద్రం నుంచి పనికి ఆహారం పథకం కింద 31 లక్షల 5 వేల మెట్రిక్ టన్నుల బియ్యం తెచ్చాము. దాని ద్వారా కొన్ని మౌళిక సదుపాయాలు అంటే చెరువుల మరమ్మత్తులు, రోడ్లు వేసుకోవడం, సి.సి రోడ్ల నిర్మాణం, పాఠశాల భవనాలు, కాంపౌండ్ వాల్స్ వంటి వివిధ కార్యక్రమాలను ఈ పనికి ఆహారం పథకం ద్వారా తీసుకోవడం జరిగింది.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్‌: పనికి ఆహారం పథకం ఉపయోగించేది వారికే.

శ్రీ ఆర్. ప్రకాష్ రెడ్డి: పనికి ఆహారం పథకం ఎవరికి ఉందో తెలుసు. చాలా మందికి తెలుసు. ఒకసారి ఆలోచిస్తే, పనికి ఆహారం పథకం పని లేని వారికి పని ఇవ్వడానికి పెట్టింది. ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రిగారు 31.5 లక్షల మెట్రిక్ టన్నులు బియ్యం తెస్తే, కాంగ్రెస్ పార్టీ వారు ఏ విధంగా రాజకీయం చేసి, దానిని రాకుండా చెయ్యాలనే ప్రయత్నం చేశారో ఒకసారి గుర్తు చేస్తున్నాను. రాష్ట్రం మీద ప్రేమ ఉందంటారు. రాష్ట్రానికి వచ్చే ఆదాయం రాకుండా చేస్తే, ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందనుకుని, నెగిటివ్ ఓట్లతో గెలవవచ్చని వారి ఆశ. ప్రజలకు ఉపయోగించే కార్యక్రమాలలో భాగస్వామ్యం వహించి, వారికి మేలు చేసి, తిరిగి అధికారంలోకి రావాలనే ఆలోచన కాంగ్రెస్ వారిలో లేదు. రెడ్యానాయక్‌గారిది వరంగల్ జిల్లా. వారి నియోజక వర్గం, మా నియోజక వర్గం చూస్తే, ఏ విధంగా జరిగిందో, ఎక్కడ ఎన్ని అవకతవకలు జరిగాయో ప్రూవ్ చెయ్యడానికి సిద్ధంగా ఉన్నాను.
మ.1.40

ఇవ్వాళ 31 లక్షల టన్నులకు ఖర్చు పెడితే ఒక్కసారి ఆలోచన చేస్తే కాంగ్రెస్ ప్రతినిధులు 14 మంది ముఖ్యమంత్రులు గుర్తింపు రాశారు. మన రాష్ట్రంలో ఫుడ్ ఫర్ వర్క్‌కు ఎక్కువ రైస్ వస్తున్నాయి మీరు నిద్రపోతున్నారా అని చెప్పి. ఇక్కడ అవకతవకలు జరుగుతున్నాయని చెప్పి కేంద్రం మీద వత్తిడి తీసుకు వచ్చి అడ్డుకోవాలని చూశారు. వారి అధ్యక్షురాలికి చెప్పి

కేంద్రంలో అడ్డుకునే విధంగా ప్రయత్నాలు చేశారు. ఇలాంటి ప్రయత్నాలు చేసుకుంటూ దీనిలో మిస్‌యూజ్ అయిందని మాట్లాడడం కరక్టు కాదు. రెడ్యానాయక్ గారూ చెప్పండి. ఈ రోజు చాలా స్పష్టంగా గ్రామాలలో ఫుడ్ ఫర్ వర్క్‌ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయా లేదా? మనం గ్రామాలకు పోయినప్పుడు తెలుస్తున్నది. వారు పొలాలకు రోడ్లు వేసుకుంటారు. స్వంత పనులు చేసుకుంటారు. వారి కార్యకర్తల పనులు చేస్తారు. తిరిగి తెలుగు దేశం పచ్చచొక్కాల వారికే ఈ డబ్బులు అని చెప్పడం బాగా అలవాటైపోయింది. అల్టిమేట్‌గా ప్రజలే ఫైనల్‌గా మీకు రిజల్ట్ చెబుతారు. ప్రజలకు చాలా స్పష్టంగా తెలుసు. ఈరోజు కరవు పరిస్థితులలో ఏ విధంగా అయినా కూడా రైతు కూలీలను ఆదుకోవాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి గారు ప్రత్యేకమైన శ్రద్ధ వహించడం వల్ల 31 లక్షల టన్నుల బియ్యం రావడం వల్ల కొన్ని మౌలికమైన సదుపాయాలను మనం కల్పించుకున్నాము. ఇది మీ దృష్టికి తీసుకు వస్తున్నాను.

ఈ రోజు మరొకసారి ఆలోచన చేస్తే ప్రతి ఒక్కరాష్ట్రం ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే విద్యుచ్ఛక్తికి ప్రాధాన్యత ఉంది. మన ఆంధ్ర రాష్ట్రమే కాదు మొత్తం భారతదేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలు, భారత దేశంలో ఉన్న అన్ని పార్టీలు కూడా గుర్తించాయి. విద్యుచ్ఛక్తికి ప్రాధాన్యత ఇవ్వడమే కాకుండా దాని యొక్క ఉత్పాదకతను పెంచాలని దానిలో సంస్కరణలు తీసుకు రావడం ద్వారా సక్రమమైన విద్యుత్ అందించే విధంగా ట్రాన్స్‌మిషన్ లాసెస్ తగ్గించాలని ఆ విధంగా సంస్కరణలు ఉపయోగపడాలనే ఉద్దేశంతో ముందుకు పోతున్నాము. మన రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలి అన్నప్పుడు విద్యుచ్ఛక్తికి ఎంతో ప్రాధాన్యత ఉంది. 1995 కంటే ముందు పరిస్థితులు ఏమిటి? సక్రమంగా కరెంటు లేక పండిన పంటలు ఎండిపోయి రోడ్ల మీద రైతులు ధర్నాలు చేసి సబ్‌స్టేషన్ల పైన దాడులు చేసిన విషయం మర్చిపోయారా? ఆ రోజు ఉత్పత్తికి అదే విధంగా డిమాండ్‌కు ఉన్న వ్యత్యాసం చూస్తే రమారమి ఆ రోజు 8 వేల మెగావాట్ల ఉత్పత్తి అవసరం ఉంటే, ఆ రోజున ప్రొడక్షన్ జరిగింది 6111 మెగావాట్లు మాత్రమే. రమారమి 2 వేల మెగావాట్లు వ్యత్యాసం ఉండడం వల్ల ఆ రోజున కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం ఉత్పత్తిని పెంపొందించలేక ఇతర రాష్ట్రాల నుంచి తీసుకు వచ్చి కాపాడలని కానీ ఏమాత్రం ఆలోచించ లేదు. గత 1995 నుంచి మీరు ఆలోచిస్తే ముఖ్యమంత్రి గారు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవడం వల్ల ఈరోజు ఉత్పత్తిని పెంపొందించుకున్నాము. రమారమి 3 వేల మెగావాట్ల ఉత్పత్తిని పెంపొందించుకున్నాము. దాని వల్ల కనీసం 9 గంటలైనా కరెంటు ఇవ్వగలుగుతున్నాము. లాసెస్ కూడా కొంత తగ్గించుకోగలిగాము. సంస్కరణలలో భాగంగా డిస్కమ్స్ ఏర్పరచుకున్నాము. ట్రాన్స్‌మిషన్ సిస్టమ్ ఏర్పరచుకున్నాము. జనరేట్ చేసి సప్లయ్ చేస్తున్నాము. వాటి ఫలితాలు ఈరోజు చూస్తున్నాము. కాని దురదృష్టం ఏమంటే గత రెండు సంవత్సరాల నుంచి హైడల్ జనరేషన్ పూర్తిగా పడిపోయింది. ఈ సంవత్సరం అయితే హైడల్ జనరేషన్ జీరో శాతానికి వచ్చింది. ధర్మల్ జనరేషన్ పరిశీలించినట్లయితే ఓవర్ హాలింగ్ చేసుకునే నెలలు. ఈ నెలల్లో జనరల్‌గా హైడల్ జనరేషన్ ఉపయోగించుకుంటూ ధర్మల్ జనరేటెడ్ మెషినరీకి ఓవర్ హాలింగ్ చేసుకుంటాము. అది చేసుకోకపోవడం వల్ల లాసెస్ వస్తున్నాయి. కొన్ని ఇబ్బందులు వస్తున్నాయి. వర్షాపాతం లేకపోవడం, భూగర్భ జలాలు పడి పోయి దాని వల్ల యుటిలిటీ కరెంటు లేక ఇబ్బంది పడుతున్నాము. ఎప్పుడు చూసినా వాస్తవ పరిస్థితి చూసుకోకుండా ఉచిత విద్యుత్తును ఇస్తామని చెబుతున్నారు. కరెంటు లేని ఇబ్బంది పరిస్థితులను అర్థం చేసుకోకుండా రాజకీయ లబ్ధి పొందాలని కాంగ్రెస్ వారు ప్రయత్నం చేస్తున్నారు. ఈ రాష్ట్రంలో మాత్రం ఉచిత విద్యుత్ గురించి మాట్లాడతారు. కాని వారి కాంగ్రెస్ పార్టీ వారు పరిపాలిస్తున్న రాష్ట్రాలలో మాత్రం దాని గురించి మాట్లాడరు. అస్సాం–గౌహతి లో మొన్న జరిగిన సమావేశాలలో వారి నాయకురాలు ఉచిత విద్యుత్తు గురించి మాట్లాడవద్దు అని చెప్పి చాలా స్పష్టంగా చెప్పారు. కానీ ఈ రాష్ట్రం గురించి మాట్లాడతారు. 1995 కన్నా ముందు తలసరి కన్జంప్షన్ యూనిట్స్ రూపంలో చూస్తే 364 యూనిట్స్ ఆ రోజున ఉంటే ఈ రోజున 505 కి పెరిగింది. ఆ విధంగా తలసరి కన్జంప్షన్ పెరిగింది. 104 మిలియన్ యూనిట్ల డిమాండ్ ఉంది. పీక్ టైమ్‌లో 104 మిలియన్ యూనిట్లు కన్జంప్షన్ ఉంటే ఎండా కాలంలో ఈ రోజు 146 మిలియన్ యూనిట్ల కన్జంప్షన్‌కి అంటే రమారమి 40–45 శాతం కన్జంప్షన్ పెరిగింది. ఈ వాస్తవాలు గ్రహించవలసిన అవసరం ఉంది. ఈ రోజున మనం రు.9800 కోట్లు ఖర్చు పెట్టి సబ్‌స్టేషన్స్ ఏర్పరచుకున్నాము. ట్రాన్స్‌మిషన్ సిస్టం ఇంప్రూవ్ చేసుకున్నాము. డిస్ట్రిబ్యూషన్ సిస్టం ఇంప్రూవ్ చేసుకున్నాము. ప్రతి జిల్లాలో రమారమి 10 నుంచి 15 సబ్‌స్టేషన్స్ వచ్చాయి. ఈ రోజు 132 కె.వి

సబ్ స్టేషన్స్ వచ్చాయి.  జనరేషన్ కూడా పెంచుకున్నాము.  ప్రైవేట్ పరంగా, ప్రభుత్వ పరంగా జనరేషన్ పెపొందించుకున్న విషయం గ్రహించవలసిన అవసరం ఉంది.

(అంతరాయం)

ఇది కాకుండా ఉచిత కరెంటు గురించి ఇక్కడ  మాట్లాడుతున్నారు. పక్కనే ఉన్న కర్నాటక, మహారాష్ట్ర కాని అటు మధ్య ప్రదేశ్ లో గాని పరిశీలిస్తే హెచ్.పి కి మనం రు.275 లు ట్యారిఫ్ ఫిక్స్ చేస్తే వారి దగ్గర రు.950 లు, 1600 లు ట్యారిఫ్ ఒక హెచ్. పి కి పెంచారు. పంజాబ్ ఎలక్షన్స్‌లో ప్రస్తుత ముఖ్యమంత్రి గారు చాలా స్పష్టంగా ఉచిత కరెంటు ఇస్తామని చెప్పారు.  ఎలక్షన్స్ అయిన తరువాత నాకు తెలియక మాట్లాడాను.  రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, విద్యుచ్ఛక్తి పరిస్థితి బాగా లేదు అని వ్యవసాయ రంగానికి అత్యధిక ట్యారిఫ్ హెచ్‌పి కి రు.2200 లు ఫిక్స్ చేయడం జరిగింది.  ఈరోజున భారత దేశంలో గతంలో చూస్తే పక్కనే ఉన్న తమిళనాడు లో ఉచిత కరెంటు ఇచ్చేవారు.  ఈ రోజున ఉచిత కరెంటు ఇవ్వలేమని గత నాలుగు సంవత్సరాలుగా తత్కాల్ స్కీమ్‌లో వెళ్లారు. తత్కాల్ స్కీమ్‌లో యూనిట్ రేటుతో ఇస్తున్నారు.  అలాగే 3 హెచ్‌పి కి రు.25 వేలు కలక్టు చేస్తున్నారు.  వాస్తవాలు మాట్లాడుతుంటే రెడ్యా నాయక్ గారికి ఆకలి వేస్తున్నది.  గోవర్థన్ రెడ్డి గారికి కూడా అన్నీ తెలుసు.  తెలియక కాదు. తమిళనాడులో ఉచతింగా కరెంటు ఇస్తే సాధ్యం కాదని తత్కాల్ స్కీమ్‌కు వెళ్లారు.  ముందు అధికారంలోకి వస్తే చాలని తరువాత ఏ నాటకమైనా ఆడవచ్చని చెప్పి ఎలక్షన్స్‌లో ఉచిత కరెంటు గురించి మాట్లాడతారు, ఇక్కడ ఉచిత కరెంటు గురించి మాట్లాడతారు.  మీరు మాట్లాడుతున్నారు కాని ప్రజలు మిమ్ములను నమ్మరు.

(బెల్)

5 నిమిషాలలో కంప్లీట్ చేస్తాను.  తమిళనాడులో 4 సంవత్సరాల క్రితం ఉచిత కరెంటు ఇచ్చేవారు. ఇప్పుడు తత్కాల్ స్కీమ్‌కు వెళ్లి 3 హెచ్‌పికి రు.25 వేలు, 5 హెచ్‌పికి రు.45 వేలు కలక్టు చేయడమే కాకుండా వారు యూనిట్‌కి వెళ్లారు.  ట్యారిఫ్ మొత్తం హండ్రెడ్ పర్సెంట్ అగ్రికల్చర్‌కు యూనిట్ సిస్టం లో వెళ్లారు.  వాస్తవాలు ఆ విధంగా ఉంటే ఇక్కడ మాత్రం ఉచిత కరెంటు ద్వారా, సెంటిమెంటు ద్వారా తిరిగి అధికారంలోకి రావాలని మీ కాంగ్రెస్ నాయకులు ప్రయత్నం చేస్తున్నారు కాని అది సాధ్యం కాదు.  ప్రజలు వాస్తవాలు తెలుసుకుంటారు.  ప్రజలకు వాస్తవాలు ఎప్పటికప్పుడు చెప్పడం జరుగుతున్నది.

మ.1.50

అదే విధంగా రెవిన్యూ పరంగా చూసినా లాసెస్ పరంగా చూసినా గతంలో ఎప్పుడూ లేని విధంగా ఇంప్రూవ్ చేయడం జరిగింది.  18 సార్లు జన్మభూమి కార్యక్రమాలు నిర్వహించుకున్నాము.  జన్మభూమి గురించి చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. ఇది సామాజిక, సాంఘిక సమస్యలపైన ప్రజలలో చైతన్యం తీసుకురావడం జరిగింది.  ప్రజలకు ప్రభుత్వాన్ని జవాబుదారీ చేయాలనే ఉద్దేశంతో అధికారులను గ్రామాలకు పంపించాలని ఈ జన్మ భూమి కార్యక్రమం చేపడితే – మీరు ఒకసారి గుర్తు చేసుకోండి.  కర్మ భూమి అని మట్లాడారు.  1999 లో అధికారంలోకి వస్తే జన్మ భూమిని రద్దు చేస్తాము అన్నారు.  జన్మభూవి కార్యక్రమం వల్ల దాని ఫలితాలు చూస్తే కుటుంబ నియంత్రణ కాని, అక్షరాస్యత కాని, సాంఘిక సమస్యల విషయాల పైన ప్రజలలో చైతన్యం తీసుకు రాగలిగాము.

ఇవ్వాళ పశు వైద్య శిబిరాలు నడుస్తున్నాయి.  ప్రతి సమస్య గ్రామాలలో చర్చిస్తున్నారు.  జన్మ భూమి ద్వారా నోడల్ ఆఫీసర్స్ వ్యవస్థను ఏర్పాటు చేస్తే ఈ వ్యవస్థ ద్వారా గ్రామాలను నిర్వీర్యం చేశారని అన్నారు.  ప్రతి గ్రామలకో జన్మభూమి కార్యక్రమాలకు సర్పంచ్ అధ్యక్షతలో జరుగుంతున్న విషయం మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

నోడల్ ఆఫీసర్ అనేవాడు అన్ని డిపార్ట్‌మెంట్స్ కోఆర్డినేట్ చేయడానికి తప్ప అతనికి ప్రత్యేకాధికారాలు లేవనే విషయం గుర్తు చేసుకోవలసిన అవసరం వుంది. జన్మభూమి కార్యక్రమానికి ప్రజల నుండరి అనూహ్య స్పందన లభిస్తోంది. గతంలో ప్రజలు తమ ఊరికి స్కూల్ బిల్డింగ్ కావాలని, రోడ్డు కావాలని అడిగేవారు. ఈనాడు ప్రజలు తమ గ్రామానికి ఏ అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయనేది గమనిస్తున్నారు. టీచర్స్ సరిగా రాకపోయినా, డాక్టర్స్ రాకపోయినా ఎందుకు రావడం లేదని అడుగుతున్నారు. ఎంఆర్‌వో సక్రమంగా పనిచేస్తున్నాడా లేదా అనేది చర్చిస్తున్నారు. ప్రతి జన్మభూమి కార్యక్రమం గురించి చర్చించడం జరుగుతోంది. అంతే కాకుండా లబ్దిదారులను జన్మభూమిలో సెలెక్ట్ చేయడం జరుగుతోంది. మనం ట్రాన్స్‌పరెంట్ సిస్టమ్‌ను డెవలప్ చేసుకున్నాము. కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థలను గురించి ఎప్పుడూ పట్టించుకోలేదు. వారు స్థానిక సంస్థల ఎన్నికలను గురించి మాట్లాడుతున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ప్రజాస్వామ్యం మీద నమ్మకం వున్న ప్రభుత్వం . స్థానిక సంస్థల ఎన్నికలు కానీయండి, జన్మభూమి కార్యక్రమాలు కానీయండి ప్రజలకు ఉపయోగపడాలనే వుద్దేశంతో నిర్వహిస్తున్నాము. స్వర్గీయ యన్. టి. రామారావుగారు వున్నప్పుడే మాండలిక వ్యవస్థ వచ్చింది. తిరిగి చంద్రబాబునాయుడు గారి ఆలోచనతో జన్మభూమి కానీయండి, గ్రామ సచివాలయ వ్యవస్థ కానీయండి ఏర్పరచుకోవడం జరిగింది. ఈ వ్యవస్థ రావడం వల్ల నిధులు దుర్వినియోగం కాకుండా ప్రతి కార్యక్రమం గ్రామాల్లో సక్రమంగా జరగడం కోసం ఒక వ్యవస్థను ఏర్పరచుకున్న వారము అయినాము. ప్రభుత్వం మంచి కార్యక్రమాలు చేస్తూ వుంటే విమర్శించడం కాంగ్రెస్‌కు, ప్రతిపక్ష నాయకులకు ఒక అలవాటుగా మారింది. మాజీ రాష్ట్రపతి శ్రీ కె. ఆర్. నారాయణన్‌గారు రాష్ట్రంలో జరుగుతున్న జన్మభూమి కార్యక్రమాన్ని అభినందించిన విషయం సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈనాడు జన్మభూమి కార్యక్రమంలో చాలా విషయాలను గురించి మాట్లాడుతున్నాము.

గతంలో ముఖ్యమంత్రిగారు చాలా హామీలు యిచ్చారు. ఏహామీ నెరవేరడం లేదని కాంగ్రెస్ నాయకులు విమర్శించడం జరిగింది. నేను ఒకటే అడుగుతున్నాను. మీరు అధికారంలో వున్నప్పుడు ఎన్నిసార్లు ప్రజల దగ్గరకు పోయారు? మీరు పోవడానికి అవకాశమే లేదు. ఒక్కరిని ఐదేళ్లపాటు ముఖ్యమంత్రిగా వుండనీయరు మీరు. ముఖ్యమంత్రులను మార్చడానికే తమ అధికారాన్ని , కాలాన్ని కేటాయించడం జరుగుతోంది. మా నాయకుడు నారా చంద్రబాబునాయుడు ప్రజల సమస్యలను తెలుసుకోవాలనే వుద్దేశంతో ప్రజలలోకి పోవడం జరుగుతోంది. ప్రపంచంలోనే ఇది ఒక చరిత్ర అనుకుంటాను. 1140 సార్లు మన ముఖ్యమంత్రిగారు ప్రజలలోకి వచ్చిన విషయం మనవి చేస్తున్నాను. ఏయే సందర్భాల్లో ఎందుకు ప్రజల మధ్యకు వచ్చారనే విషయం ఆలోచించవలసిన అవసరం వుంది. కరువు వచ్చినా, వరదలు వచ్చినా ముఖ్యమంత్రి ప్రజల మధ్య వుంటున్నారు. అతిసార వ్యాధి వస్తే ప్రజల్లో వుంటున్నారు. రైతులకు యిబ్బంది వస్తే రైతుల మధ్య వుంటున్నారు. వీళ్లకు యిదంతా మింగుడుపడడం లేదు. ముఖ్యమంత్రిగారి పనితనాన్ని వారు అడ్డుకోవాలని ప్రయిత్నిస్తున్నారు. జన్మభూమి కార్యక్రమాల్లో విద్యుత్ టారిఫ్ పెరిగిందనే వంకతో ముఖ్యమంత్రి కార్యక్రమాలను అడ్డుకునే దశకు వచ్చారు. మేము చాలా స్పష్టంగా చెబుతున్నాము. చాలా హామీలు ముఖ్యమంత్రి యిచ్చారు. ప్రజలలోకి పోయినప్పుడు ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని హామీలను యివ్వడం జరిగింది. 3972 హామీలను ముఖ్యమంత్రి యిచ్చారు. అందులో 2657 నెరవేరాయి. 639 పనులు నడుస్తున్నాయి. ఇంకా 676 హామీలను నెరవేర్చవలసిన అవసరం వుంది.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

కొన్ని కోర్టులో వున్నాయి. ప్రజల స్పందనను మీరు చూశారు. మీ గుండె క్రిందికి జారిన విషయం తెలుసు.

( శ్రీ యన్ . దివాకరరావు నుండి యింటరప్షన్స్)

ముఖ్యమంత్రిగారు మీ కాన్స్టిట్యుయెన్సీకి వచ్చినప్పుడు ప్రజల స్పందన ఎలా వుందో మీరు చూశారు.

శ్రీ యన్. దివాకరరావు(లక్సెట్టిపేట): ముఖ్యమంత్రిగారు వచ్చినప్పుడు మేము క్లియర్‌గా అడిగాము. క్లియర్‌గా జవాబు రాబట్టాము. 11వ తారీకు పేపర్ చూడండి, ఏమి జరిగిందనేది తెలుస్తుంది.

శ్రీ ఆర్. ప్రకాష్ రెడ్డి: లక్సెట్టిపేటలో మీటింగ్'' నభూతో నభవిష్యతి'' అన్నట్లుగా జరిగింది. కాంగ్రెస్ ఎంఎల్ఏ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో , ముఖ్యమంత్రికి స్పందన ఎలా లభించిందనే దానికి ఆ సమావేశమే నిదర్శనం . వారు తమను తాము సమర్థించుకోవడానికి ఏమి చెప్పినా, జరిగింది మాత్రం ఆ రకంగా వుంది. గతంలో ఎంఎల్ఏలు ఏసి రూమ్స్‌లోనో, హోటల్స్‌లోనో వుండే వారు. గతంలో సర్పంచ్‌లు కూడా గ్రామాల్లో కనబడేవారు కాదు. ఈనాడు ఎంఎల్ఏంలు ప్రజలకు కనబడుతున్నారు. చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా వుంటూ 3972 సార్లు ప్రజలమధ్యకు వెళ్లడం జరిగింది. ప్రజల మీద ప్రేమ వున్న ముఖ్యమంత్రిని అభినందించవలసిన అవసరం వుంది. మొత్తం మీద చూసినప్పుడు 17 శాతం పనులు గ్రామాల్లో పెండింగ్ వున్నాయి. వాటిని నూటికి నూరు పాళ్లు ప్రభుత్వం చేస్తుందని తెలియజేస్తున్నాను.

రాష్ట్రాలు అభివృద్ధి చెందాలంటే శాంతిభద్రతలు చాలా అవసరం . ఈనాడు ఎక్స్‌ట్రీమిజం కానివ్వండి, ఫ్యాక్షనిజం కానివ్వండి వున్నచోట ఎటువంటి యిండస్ట్రీస్ రావడం లేదు. ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు జరగడం లేదు. ఒకటి రెండు అభివృద్ధి కార్యక్రమాలు శాంక్షన్ అయినా ఫ్యాక్షనిస్టులు, సంఘ విద్రోహులు పాల్గొనడం వల్ల క్వాలిటీ దెబ్బతింటున్నది. అందువల్ల రాష్ట్రం వెనుకబడే పరిస్థితి వుంది. దాన్ని దృష్టిలో వుంచుకొని గత ఏడు సంవత్సరాల కాలంలో ప్రభుత్వం చాలా స్పష్టంగా తన విధానం చెప్పడం జరిగింది. సీనియర్ నాయకుడు, ఈ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేసిన శ్రీ ఎలిమినేటి మాధవరెడ్డి గారిని మనం ఫ్యాక్షనిజం మూలంగా కోల్పోయాము. యంపిపిలను, యంపిటిలను, ఇతర నాయకులను కోల్పోయాము. ఎక్స్‌ట్రీమిజాన్ని కంట్రోల్ చేసి ఈ రాష్ట్రంలో శాంతిభద్రతలను పరిరక్షించడం కోసం మన ముఖ్యమంత్రిగారు కృషి చేస్తున్న విషయం మీకు తెలియదా అని అడుగుతున్నాను. అంతే కాకుండా ఫ్యాక్షనిజాన్ని చాలావరకు కంట్రోల్ చేశాము. ఇంకా కొన్ని సంఘటనలు జరుగుతున్నాయని అనవచ్చు. దొంగచాటు దెబ్బగా కొన్ని సంఘటనలు జరుగుతూ వుంటాయి. శాంతిభద్ర తల విషయం గతానికి , యిప్పటికి పరిశీలించినప్పుడు చాలావరకు మెరుగయింది. శాంతిభద్రతల పరిరక్షణకు, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోవడానికి ఈ ప్రభుత్వం కట్టుబడి వుంది. ఫ్యాక్షనిజానికి సంబంధించి సభా సంఘాన్ని కూడా వేయడం జరిగింది. ఆకమిటీ ద్వారా ఏ రకంగా హత్యలు చేస్తున్నారనేది, ఫ్యాక్షనిజం ఏవిధంగా వుందనేది చూశాము. పులివెందుల కాన్స్టిట్యుయెన్సీలోని కొండారెడ్డి పల్లెలో కాంగ్రెస్ నాయకుల దురాగతాలకు యిద్దరు నాయకులను కోల్పోయాము. గౌరవ సభాపతికి, ముఖ్యమంత్రిగారికి కూడా ఈ సంఘటనను గురించి చెప్పడం జరిగింది. సియల్‌పి లీడర్ ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందులలో మా కార్యకర్తలు ఐదుగురిని ఫ్యాక్షనిజం కారణంగా పొట్టన పెట్టుకున్న విషయం గుర్తు చేస్తున్నాను. ప్రభుత్వ పరంగా యిటువంటివి జరగకుండా కంట్రోల్ చేయవలసిందిగా కోరుతున్నాను.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్)

రాజకీయ హత్యలను , ఫ్యాక్షనిజాన్ని మానివేయండి. అప్పుడే ఆయా నియోజకవర్గాలు, రాష్ట్రం అభివృద్ధి చెందుతాయి. అక్కడ నియోజకవర్గాలు అన్నీ వెనుకబడి వున్నాయి. వారు రాజకీయ హత్యలను కావాలని చేస్తున్నారు అధ్యక్షా. వారి రాజకీయ పునాదులు కదులుతున్నాయని మా కార్యకర్తలను చంపుతున్నారు. మేము మా కార్యకర్తలను కాపాడుకుంటాము. మా కార్యకర్తలను చంపే వారిని అడ్డుకుంటాము. ప్రజలు మనలను గమనిస్తున్నారని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

మ.2.00

(కాంగ్రెస్ పార్టీ నుండి అంతరాయం కొనసాగింపు )

నాకు తెలుసు అక్కడ మా పార్టీ కార్యకర్తలను ఏ విధంగా అతి ఘోరంగా చంపుతున్నారో...నేను అక్కడకు వెళ్లి వచ్చాను .....

(శ్రీ ఎన్. దివాకర్‌రావు నుండి అంతరాయం )

దివాకర్, అక్కడకు వెళ్లి చూసి వస్తే నువ్వు కూడ సిగ్గుతో తలదించుకోవలసి వస్తుంది. కూర్చో .

అధ్యక్షా, ఈవేళ రాష్ట్రం వర్షాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నది. వాతావరణంలో చాల మార్పులు వస్తున్నాయని, భవిష్యత్‌లో ఇంకా గడ్డు పరిస్థితులు ఏర్పడే ప్రమాదం ఉందని అంటూ, దానిని ఎదుర్కొనేందుకు తీసుకోవలసిన చర్యల గురించి ఈనాడు సైంటిస్టులు కూడ చాల స్పష్టంగా చెపుతున్నారు. ఈ రోజున పంజాబ్ రాష్ట్రంలో 49 శాతం, రాజస్థాన్ లో 67 శాతం, మధ్యప్రదేశ్‌లో 59 శాతం, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో 38, హర్యానాలో 69 శాతం, కర్ణాటకలో 40 శాతం తక్కువగా వర్షపాతం నమోదు అయితే, మన రాష్ట్రంలో 39 శాతం తక్కువగా కురిసింది.....

(శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ నుండి అంతరాయం )

అధ్యక్షా దానిని కూడ వాళ్లు రాజకీయం చేసి, లబ్ది పొందాలని చూస్తున్నారు. నాకు తెలిసి అధ్యక్షా, ఒకప్పుడు పొలం పనుల కోసం పొలాలకు వెళ్లి, మంచినీళ్లు తెమ్మని చెప్పితే, బావి దగ్గరకు పోయి చేత్తో బిందెను ముంచి నీళ్లు తీసుకొని వచ్చేవాళ్లు కూలీలు . కాని ఈనాడు 50,60 అడుగుల వరకు నీటి మట్టాలు వెళ్లిపోయాయి. దీనికి కారణం, గతంలో వాళ్ల యొక్క నిర్లక్ష్యం వల్లనే, దూరదృష్టి లేకపోవడం వల్లనే. ఈ రోజు నీరు–మీరు కార్యక్రమం చేపట్టి భూగర్భ జలాలను పెంపొందించాలని ప్రయత్నం చేస్తూంటే , నీరు––మీరు వృథా అంటున్నారు. క్లీన్ అండ్ గ్రీన్ క్రింద మొక్కలు పెంచుతుంటే అది కూడ వృథా అనే పరిస్థితికి వాళ్లు దిగజారి, ప్రతిదీ రాజకీయం చేయడం వాళ్లకు అలవాటు అయిపోయింది. భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని రాబోయే రోజుల్లో ప్రజల సహకారంతో నీరు–మీరు కార్యక్రమాన్ని చేపట్టి, నీటి నిలువలను సక్రమంగా కాపాడుకోవలసిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తించి ప్రజలకు తప్పకుండా మంచి నీరు ఇవ్వాలని ప్రయత్నాలు చేస్తుంటే, దానిని కూడ రాజకీయం చేసి, రాజకీయ లబ్ది పొందాలని చూడడం దురదృష్టకరం .......

(శ్రీ డి. ఎస్. రెడ్యా నాయక్ నుండి అంతరాయం )

రెడ్యానాయక్ ఎందుకు అట్లా ఎగురుతావు? మీ వాళ్లు ఎవరూ ఈ హౌజ్‌లో లేరు. నువ్వు ఎగిరినా లాభం లేదు....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : ప్రకాష్‌రెడ్డిగారు , ఛైర్‌ను అడ్రస్ చేస్తూ మాట్లాడండి. వారి దిక్కు ఎందుకు చూస్తారు ? కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ ఆర్ . ప్రకాష్ రెడ్డి : అధ్యక్షా, ఈ రోజు ఉన్న కరవు పరిస్థితుల్లో ప్రతి ఒక్క ప్రజా ప్రతినిధి రాజకీయాలకు అతతంగా వాళ్ల వాళ్ల నియోజకవర్గాల్లో ఉండి, మంచి నీటి సమస్య గాని, ఇతర సమస్యలను గాని పరిష్కరించే బాధ్యతను చేపట్టవలసిన

అవసరం ఉందని ఈ సందర్భంగా తెలియచేస్తూ, ప్రజల ఆశయాలకు అనుగుణంగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి శ్రీ యనమల రామకృష్ణుడుగారికి నేను వ్యక్తిగతంగానూ, పార్టీ తరఫున అభినందనలు తెలియచేసుకుంటూ సెలవు తీసుకొంటున్నాను. జైహింద్.

MR. DEPUTY SPEAKER : Now the House is adjourned to meet again at 8.30 a.m. on 28th February, 2003.

**(Then the House adjourned at 2.04 p.m to meet again 8-30 AM, on Friday, the 28th of February 2003.)**